ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY








బుధవారం 05 ఆగస్టు 2026 | Wednesday 05 August 2026 | హైదరాబాద్ Hyderabad | ⇨ పేజీలు: 12+12 | ⇨ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

సంపుటి: 28 సంచిక: 119 | Vol.No 28 Issue No .119 | www.visionandhra.in


## సమగ్ర అభివృద్ధికి విద్యనే కీలకం

● విసిల సమావేశంలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా



హైదరాబాద్,ఆగస్ట్4 :సమగ్ర అభివృద్ధికి విద్యనే కీలకమని రాష్ట్ర గవర్నర్, తెలంగాణ యూనివర్సిటీల చాన్సలర్ శివ్ ప్రతాప్ శుక్లా అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాజభవన్‌లో రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల వీసీలతో గవర్నర్ ' అకాడమిక్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సమావేశం, నషా ముక్తే యువ వికసిత్ భారత్, మై భారత్ పోర్టల్, రెడ్ సోసైటీ తదితర అంశాల్లో విద్యార్థుల భాగస్వామ్యం, పేర్ల నమోదుపై నిర్వహించిన సమావేశంలో ఉన్నత విద్యను సమీక్ష చేసి మాట్లాడారు. యూనివర్సిటీలు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా గ్రామీణ, వెనుకబడిన వర్గాలకు తమ సేవలను విస్తరించాలని సూచించారు. దేశంలో ఉన్న మానవ వనరుల ప్రయోజనాలను పూర్తిస్థాయిలో అందుకోవాలంటే యువతకు విజ్ఞానంతో పాటు జీవన నైపుణ్యాలు, నైతిక విలువలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. దీనిలో భాగంగా మిగతా 2లో..

## ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ద్వారా ఇంటర్నెట్

● ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశం




హైదరాబాద్,ఆగస్ట్4 : తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబర్ 1 నుంచి టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని అధికారులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో టీ-ఫైబర్ సేవల విస్తరణపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్ణీత గడువులోగా రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1 తర్వాత ఏ ప్రభుత్వ శాఖ కూడా ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తూ బిల్లులు చెల్లించవద్దని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ నిధుల ఆదాతో పాటు ఏకీకృత డిజిటల్ నెట్‌వర్క్ ఏర్పాటు లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు వినియోగిస్తున్న టీ-స్వాన్ నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీ-ఫైబర్‌కు బదిలీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. ఈ ప్రక్రియలో మిగతా 2లో..



## తిరిగిరాడు సాహిత్య విలువల ప్రతిబింబం

### తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి చేతుల మీదుగా కవితా సంపుటి ఆవిష్కరణ

విజన్ ఆంధ్ర (04) హైదరాబాద్ : ప్రముఖ కవి డా. ప్రతాప్ కౌటిళ్య రచించిన తిరిగిరాడు కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం, తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఘనంగా జరిగింది. మిగతా 2లో..

## అభ్యంతకర పోస్టులు పెడితే ఫిర్యాదు చేయడం తప్పా

● డిసిపి ఆనంద్‌బాబును ఎందుకు బదిలీ చేశారు
● రాహుల్‌పై విమర్శలు చేస్తే ఇలాగే వదిలేస్తారా
● మీడియా సమావేశంలో సిఎం రేవంత్‌పై కిషన్ రెడ్డి విమర్శలు




హైదరాబాద్,ఆగస్ట్4 : ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేయడం రాజ్యాంగ హక్కు అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మిగతా 2లో..



## సీఎంఆర్ వ్యవస్థలో పారదర్శకత ముఖ్యం

● బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు
● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్4 : తెలంగాణలో కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) వ్యవస్థపై పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. సీఎంఆర్ వ్యవస్థలో పారదర్శకత, సాంకేతిక సంస్కరణలపై చర్చించారు. గత 10-12 ఏళ్లుగా సీఎంఆర్‌లో జరిగిన వ్యవహారాలపై లోతుగా పరిశీలన చేపట్టారు. ప్రభుత్వానికి సీఎంఆర్ బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం. బకాయిల వసూళ్లపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. ఇప్పటివరకు నిర్వహించిన విజిలెన్స్ దాడులు, నమోదైన కేసులు, వాటి దర్యాప్తు పురోగతిపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. జిల్లాల వారీగా రైస్ మిల్లర్ల పనితీరు, సీఎంఆర్ బకాయిల పరిస్థితి, డిఫాల్టర్ల వివరాలపై అధికారులు నివేదికలు సమర్పించారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణకు కొత్త వ్యూహాలను రూపొందించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి పౌర సరఫరాల శాఖ, విజిలెన్స్, లీగల్ విభాగాల ఉన్నతాధికారులకు సమావేశానికి హాజరుకావాలని ఆదేశాలు జారీ అయ్యాయి. రైతుల ప్రయోజనాలను పరిరక్షించడం, ప్రభుత్వ నిధుల రక్షణెళి ఈ సమావేశం ప్రధాన లక్ష్యమని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.



## మత్స్యకారులకు ఇన్సూరెన్స్ సౌకర్యం

### సమీక్షలో మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్4 : మత్స్యకారులకు ఇన్సూరెన్స్, మోపెడ్‌లు, రిటైల్ షాపుల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించాలని మంత్రి వాకిటి శ్రీహరి నిర్ణయించారు. ప్రతి మూడు నెలలకు మత్స్యకార సంఘాల అధ్యక్షులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం, ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం కొనసాగింపుపై సమావేశంలో చర్చించారు. పెండింగ్ బకాయిల విడుదలకు ప్రత్యేకంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. మత్స్యకారుల సంక్షేమంపై మంత్రి వాకిటి శ్రీహరి కీలక సమావేశం నిర్వహించారు. మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, ప్రమోటర్లతో చర్చలు జరిపారు. 26 వేల చెరువులు, 100 రిజర్వాయర్లలో చేపల పెంపకంపై ప్రత్యేకంగా దృష్టిసారించనున్నారు. మధ్యాహ్న భోజనంలో చేపలను చేర్చే ప్రతిపాదన పరిశీలనలో ఉందన్నారు. సభ్యత్వ వివాదాల పరిష్కారానికి చర్యలు మిగతా 2లో..

## నగరంలో పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ

● 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం
● 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు
● కల్తీ మసాలాలలో క్యాన్సర్ వంటి ప్రమాదాలు
● కల్తీలపై సిట్ ద్వారా దర్యాప్తు చేపడతాం
● ఇప్పటికే ముగ్గురు నిందితుల అరెస్టు
● నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి



హైదరాబాద్,ఆగస్ట్4 : ఆహార కల్తీకి పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్న హెచ్ -ఫాస్ట్ అధికారులు భారీ ఆపరేషన్ నిర్వహించి పెద్ద ఎత్తున మసాలా దినుసులు స్వాధీనం చేసుకున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేపట్టి 25 టన్నుల కల్తీ మసాలా దినుసులు స్వాధీనం మిగతా 2లో..

## అగమ్య గోచరంగా ప్రభుత్వాసుపత్రులు

● ప్రత్యేక వైద్యసేవలు అందక ప్రజల ఇక్కట్లు
● కమిషనర్ లేక గాలిలో దీపంలా వైద్యవిధాన పరిషత్
● సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు



హైదరాబాద్,ఆగస్ట్4 : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వాస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు మిగతా 2లో..

## జల్‌జీవన్ పనుల్లో వేగం పెంచండి

### అధికారులకు పవన్ ఆదేశం



అమరావతి,ఆగస్ట్4 : ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో జల్ జీవన్ పనుల్లో మరింతగా వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తీర ప్రాంతాల తాగునీటికి జల్ జీవన్‌తో భద్రత కల్పించాలని వెల్లడించారు. లక్ష్యం దిశగా అమరజీవి మిగతా 2లో..

## తెలంగాణలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

● మాజీమంత్రి హరీష్ రావుపై పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆరోపణలు


హైదరాబాద్,ఆగస్ట్4 : బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్ రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో వర్షాలు పడకూడదని, కరువు రావాలని కోరుకుంటూ ఆయన క్షుద్ర పూజలు చేశారని మహేశ్ గౌడ్ మిగతా 2లో..



## ప్రజలకు తెలిసేలా రాష్ట్ర సమగ్ర సమాచారం

● వైసీపీ అధికారంలో ఉండగా 10.3 శాతం వృద్ధి
● ప్రస్తుతం 11.3శాతం వృద్ధి సాధించాం
● సమాజంలో మార్పు కోసమే పీ4 కార్యక్రమం
● బ్రాండ్ ఆంధ్ర పునరుద్ధరణకు చర్యలు చేపట్టాం
● కూటమి ప్రభుత్వ సమర్థతకు భోగాపురం నిదర్శనం
● మహిళా సంఘాలకు రూ.14,757 కోట్లతో వివిధ కార్యక్రమాలు
● పెట్టుబడుల ఆకర్షణకు 28 నూతన పారిశ్రామిక పాలసీలు
● 23 లక్షల కోట్ల ఎంవోయూలు కుదుర్చుకున్నాం
● ఆర్థికస్థితిపై మరో శ్వేతపత్రం విడుదల చేసిన సిఎం చంద్రబాబు

అమరావతి,ఆగస్ట్4 : రాష్ట్ర సమగ్ర సమాచారం ప్రజలకు తెలపడం ముఖ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. సంపద పెరిగితేనే ఉపాధి పెరుగుతుంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 10.3 శాతం మాత్రమే వృద్ధి సాధించినట్లు తెలిపారు. ప్రస్తుతం 11.3శాతం వృద్ధి సాధించామని ముఖ్యమంత్రి వెల్లడించారు.జీవన ప్రమాణాలు పెంచగలిగితేనే సంతృప్తి. సమాజంలో మార్పు తేవాలనే పీ4 కార్యక్రమం తీసుకొచ్చాం. మిగతా 2లో..



## అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్

● 2028లో అమరావతి ఫేజ్ -1 ప్రారంభిస్తాం
● వివిధ రంగాల్లో పెట్టుబడులకు పారిశ్రామికవేత్తల ఆసక్తి
● ఏపీ ఇరిగేషన్ ప్రాజెక్టుకు పోలవరం లైఫ్ లైన్
● ఈ రెండేళ్లలో ఏపీని తాను ఎంతో అభివృద్ధి చేశా
● కేంద్ర సహకారంతో ఎపిని ముందు నిలబెడుతున్నాం
● ఏపీ వన్ అనే యాప్‌ను కూడా సిద్ధం చేస్తున్నాం
● వైసిపి వదిలేసిన ఉత్తరాంధ్రలో అభివృద్ధి చేసి చూపుతున్నాం
● గొడ్డలి పార్టీకి నేరాలు తప్ప అభివృద్ధి గురించి పట్టదు
● మీడియాతో సిఎం చంద్రబాబు




అమరావతి,ఆగస్ట్4 : అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోమారు వ్యాఖ్యానించారు. అమరావతి ల్యాండ్స్‌ను మానిటైజ్ చేస్తామని స్పష్టం చేశారు. మంగళవారం ఏపీ ఆర్థిక పరిస్థితిపై సీఎం శ్వేతపత్రం విడుదల చేసిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. అమరావతిలో వివిధ రంగాల్లో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారని పేర్కొన్నారు. క్వాంటం వ్యాలీ గత డిసెంబర్‌లో ప్రారంభించామని వెల్లడించారు. 2028లో అమరావతి ఫేజ్ -1 ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ఏపీకి లైఫ్ లైన్ అని ఉద్ఘాటించారు. లీడర్ షిప్ అనేది ప్రతి పార్ట్‌లో అవసరమని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. లీడర్ బావుంటేనే అభివృద్ధి జరుగుతుందని.. బాగోపోతే విధ్వంసం జరుగుతుందని తెలిపారు. ఈ రెండేళ్లలో ఏపీని తాను ఎంతో అభివృద్ధి చేశానని వెల్లడించారు. ఎన్నడూ లేనంతగా తాను కష్టపడుతున్నానని చెప్పుకొచ్చారు. వెంటిలేటర్‌పై ఉండే ఆర్థిక వ్యవస్థను కేంద్రం సాయంతో బతికించుకోగలిగామని ఉద్ఘాటించారు. ప్రజలు 2024లో ఇచ్చిన విజ్ డమ్ ఆంధ్రప్రదేశ్‌కు బ్రహ్మాస్త్రంగా మారిందని తెలిపారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఏపీ అభివృద్ధికి అన్నివిధాలా సహకరించారని.. ప్రజలు మిగతా 2లో..

## జల్‌జీవన్ పనుల్లో వేగం పెంచండి

జలధార మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల పనులు వచ్చాయని తెలిపారు. రెండు ప్రాజెక్టుల కింద రూ.270 కోట్ల విలువైన పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. ఆయా నిర్మాణాల పనులను వేగవంతం చేశామని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. 400 కిలోమీటర్లకు పైగా పైప్‌లైన్ నిర్మాణం పూర్తి చేశామని వివరించారు. నాణ్యత ప్రమాణాలను స్వయంగా తాను పరిశీలిస్తానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ద్వారా ఇంటర్నెట్

ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపుదిద్దుకుంటున్న ఫ్యూచర్ సిటీకి అత్యాధునిక టీ-÷బైర్ కనెక్టివిటీ కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని శ్రీధర్ బాబు ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ఇంటింటికీ ఇంటర్నెట్' కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి గ్రామీణ ప్రాంతాల వరకు నాణ్యమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసి తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ కనెక్టివిటీ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

## సమగ్ర అభివృద్ధికి విద్యనే కీలకం

ఎంజీయూ వీసీతోపాటు పలువురు వీసీలు మొదటి తరం విద్యార్థులలో ఆరోగ్య అవగాహన, హెచ్ఐబీ నివారణ, రక్తదానం, జీవన నైపుణ్యాల పెంపొందించడంలో రెడ్ రిబ్బన్ క్లబ్ లు కీలక పాత్ర పోషిస్తున్నాయ ప్రస్తావించారు. దీనిలో భాగంగా సమాజ శ్రేయస్సు కోసం ప్రత్యేక ఏఎస్ఆర్ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని ప్రభుత్వం, పౌర సమాజంతో సంబంధాలను మరింత బలోపేతం చేస్తూ రాజ్ భవన్ తో సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో వీసీలు నిర్ణయించారు. ÷ూష్ట్రంలో అన్ని యూనివర్సిటీల వీసీలతో నిర్వహించిన సమావేశంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీలో విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఇతర అంశాలను వీసీ ప్రొ.ఖాజా అల్తాఫ్ హుస్సేన్ వివరించారు. దీనిలో భాగంగా ఉన్నత విద్యా రంగానికి విశేష సేవలు అందిస్తున్న సీనియర్ వైస్ చాన్సలర్లలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్‌కు గవర్నర్ పుష్పగుచ్చాలు అందచేసి ఘనంగా సన్మానించి అభినందించారు.

## మత్స్యకారులకు ఇన్సూరెన్స్ సౌకర్యం

తీసుకుంటున్నామని చెప్పారు. కోహెడ ఇంటిగ్రేటెడ్ ఫిష్ మార్కెట్ నిర్మాణం కొనసాగుతోందన్నారు. ఆన్‌లైన్‌లో చేపల విక్రయాలకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ దోహదం చేస్తుందని చెప్పుకొచ్చారు. రూ.1.34 కోట్ల ఇన్సూరెన్స్ ÷-లకెయిమ్‌లను ప్రభుత్వం క్లియర్ చేసిందన్నారు. మత్స్య సహకార సంఘాల అధ్యక్షుల ప్రోటోకాల్ అంశంపై ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

## తెలంగాణలో వర్షాలు పడకుండా క్షుద్రపూజలు

ఆరోపించారు. అందుకు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అరుంధతి సినిమా తరహాలో ఆయన పూజలు నిర్వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఈ ఏడాది మార్చి 2న తమిళనాడులోని తిరుచ్చికి, జూన్ 1న కర్ణాటకలోని శివమొగ్గకు వెళ్లారని.. ఆ తేదీల్లో ఆయన ఎక్కడ ఉన్నారో ప్రజలకు వివరించాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు.తిరుపతికి వెళ్లినప్పుడు మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. అఘోరీ ఆలయానికి వెళ్లిన విషయాన్ని ఎందుకు గోప్యంగా ఉంచారని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం కోసం దేవుడిని ప్రార్థించడం సహజమని.. కానీ మాజీ మంత్రి మాత్రం ప్రజలకు కీడు జరగాలని పూజలు చేశారని విమర్శించారు. తన రాజకీయ స్వార్థం కోసమే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై నిజాలు బయటపెట్టినందుకే అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌లకు లీగల్ నోటీసులు పంపించారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అయితే లీగల్ నోటీసులకు తాము భయపడబోమని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా అఘోరాలతో క్షుద్ర పూజలు చేశారనే ప్రచారం గతంలో జరిగిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ చెప్పారు. ఇప్పుడు హరీశ్ రావుపై వస్తున్న ఆరోపణలతో కేసీఆర్ పూజలు కూడా నిజమేనని అనిపిస్తోందన్నారు. యాదగిరిగుట్టకు వెళ్లి పొర్లు దండాలు పెట్టి మరీ ఏం చేశారో ప్రజలకు హరీశ్ రావు చెప్పాలని ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. గతంలో మంత్రాలు, తంత్రాల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన ఘటనలు ఉన్నాయని, దేశంలోని కొన్ని రాష్టాల్లో్ర ఇలాంటి ఆచారాలను బలంగా నమ్ముతారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

## తిరిగిరాడు సాహిత్య విలువల ప్రతిబింబం

తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకృష్ణా రెడ్డి చేతుల మీదుగా ఈ కవితా సంపుటిని ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఈ.పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ పాల్గొని డా.ప్రతాప్ కౌటిళ్యకు అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ. డా. ప్రతాప్ కౌటిళ్య సమకాలీన తెలుగు సాహిత్యంలో తనదైన ముద్ర వేస్తూ, మానవీయ విలువలు, సామాజిక బాధ్యత, సమకాలీన సమస్యలు, తాత్విక ఆలోచనలను తన రచనల్లో ప్రతిబింబిస్తున్నారని ప్రశంసించారు, ఇటీవల ఆయన గౌరవ డాక్టరేట్‌తో పాటు డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జాతీయ పురస్కారం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారం, బి.ఎస్. రాములు స్ఫూర్తి పురస్కారం, శ్రీశ్రీ కళావేదిక సాహితీ కిరీటి జాతీయ పురస్కారం వంటి పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందుకోవడం ఆయన సాహితీ ప్రతిభకు, సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు, తిరిగిరాడు కవితా సంపుటిలోని కవితలు మనిషి జీవితం, అనుబంధాలు, విలువలు, సమాజం పట్ల బాధ్యతను ఆవిష్కరిస్తూ పాఠకులను ఆలోచింప జేసేలా ఉన్నాయని ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అన్నారు, ఈ సంపుటి సాహిత్యా భిమానులను విశేషంగా ఆకట్టుకోవడంతో పాటు తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు, ప్రొఫెసర్ ఈ.పురుషోత్తం, ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ మాట్లాడుతూ, తెలుగు భాషా సాహిత్య వికాసానికి డా. ప్రతాప్ కౌటిళ్య అందిస్తున్న సేవలు అభినందనీయమని, సమాజాన్ని చైతన్యపరిచే సాహిత్యాన్ని అందించడం ద్వారా ఆయన తనదైన గుర్తింపును సాధిస్తున్నారని పేర్కొన్నారు, తిరిగిరాడు కవితా సంపుటి ఆవిష్కరణతో తెలుగు సాహితీ ప్రస్థానంలో మరో ముఖ్యమైన అడుగు పడిందని సాహితీ వర్గాలు అభిప్రాయపడ్డాయి

## అభ్యంతరకర పోస్టులు పెడితే ఫిర్యాదు చేయడం తప్పా

వ్యాఖ్యానించారు. మెటాపై కేసు నమోదు చేసిన డీసీపీ ఆనంద్ బాబుని తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసిందని పేర్కొన్నారు. మంగళవారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం పని చేసిన ఆ అధికారిని సీఎం రేవంత్‌రెడ్డి శిక్షించారని తెలిపారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి ఆ డీసీపీని ట్రాన్స్‌ఫర్ చేశారని ఆరోపించారు. చట్టప్రకారం నడిచే అధికారులపై సీఎం వేటు వేస్తున్నారని ధ్వజమెత్తారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఫోన్‌ట్యాపింగ్ చేసి అధికార దుర్వినియోగం చేసిందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం అదే తరహాలో వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై సోషల్ మీడియా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ మద్దతుతో ఉన్న టీవీకే ప్రభుత్వంలో... సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రతిపక్ష నేతను అరెస్ట్ చేశారని తెలిపారు. మరి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడ కేసులు నమోదు చేసిన అధికారులను శిక్షిస్తోందని అన్నారు. రేపు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కూడా ఇలానే వదిలేస్తారా..? అని ప్రశ్నించారు. సింగరేణికి మూడు కోల్ బ్లాక్‌లు కేటాయించామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మణుగూరు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించామని ప్రకటించారు. వేలంలో పాల్గొనేందుకు అనేకమంది ముందుకొచ్చారు కానీ.. సింగరేణి కష్టాలను దృష్టిలో ఉంచుకునే కేటాయించినట్లు వివరించారు. నైనీ, తాడిచర్ల బ్లాక్-2, మణుగూరు బ్లాక్‌లను.. సింగరేణికి కేటాయించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. కొత్త బ్లాక్‌ల కేటాయింపుతో సింగరేణికి కొత్త ఆశలు వస్తాయని తెలిపారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ సింగరేణిని దోచుకున్నాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు.

# నగరంలో పెద్ద ఎత్తున కల్తీ మసాలాల తయారీ



చేసుకున్నట్టు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో సోదాలు నిర్వహించి.. 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసులు, 89.15 టన్నుల ముడిపదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. 3 క్రిమినల్ కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు చెప్పారు. సింథటిక్ రంగులు, క్లాత్ డైలు, టాల్కమ్ పౌడర్లు, ఇండస్ట్రియల్ కలర్స్, రైస్ బ్రాన్ అయిల్ నకిలీ మసాలాల్లో వినియోగించినట్టు గుర్తించామన్నారు. కల్తీ మసాలాల వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాల కేసులపై త్వరలో ప్రత్యేక సిట్ ఏర్పాటు చేస్తామని సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ కల్తీ మసాలా తయారీముఠా కేసులో హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో సిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రకటించారు. ప్రమాదకర రసాయనాలతో టన్నుల మసాలా దినుసులను తెలుగు రాష్ట్రాలకు ఈ ముఠా సరఫరా చేస్తోందని తెలిపారు. సిట్ ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై హెచ్ -ఫాస్ట్ మెరుపు దాడులు చేసిందని సీపీ పేర్కొన్నారు. 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ప్రజల సమాచారం ఆధారంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని చెప్పుకొచ్చారు. 25 టన్నులకుపైగా కల్తీ మసాలాలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. కల్తీ మసాలాల కేసుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశామని అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో మూడు కేసులు నమోదు అయ్యాయని వెల్లడించారు. వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు సహా పలు మసాలాల్లో కల్తీ చేసినట్లు గుర్తించామని తెలిపారు. ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ కలర్స్‌తో మసాలాలు తయారీ చేస్తున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. టాల్కమ్ పౌడర్, ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్ వినియోగిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. మసాలాలకు మెరుపు కోసం హానికర రసాయనాలను వినియోగిస్తున్నారని తెలిపారు. రంగులు వేసి నాణ్యమైన మసాలాల మాదిరిగా విక్రయిస్తున్నారని చెప్పుకొచ్చారు. 89 టన్నులకుపైగా ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కల్తీ మసాలాల నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపామని వెల్లడించారు. కల్తీ ఆహారం వల్ల కాలేయం, మూత్రపిండాలకు ముప్పు పొంచి ఉందని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఈ మసాలాలతో క్యాన్సర్, అలర్జీలు, జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఊ- ఈం÷ ఏర్పడిన 140 రోజుల్లో 659 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని అన్నారు. 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 246 టన్నుల కల్తీ ఆహారాన్ని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రజలు అనుమానాస్పద ఆహారంపై వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.




## అగమ్య గోచరంగా ప్రభుత్వాసుపత్రులు

అవసరమైన గైనకాలజీ, ఆర్థోపెడిక్, యూరాలజీ, పీడియాట్రిక్ తదితర ప్రత్యేక వైద్య సేవలను అందించే తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిస్థితి కమిషనర్ లేక గాలిలో దీపంలా మారడం శోచనీయమని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హరీశ్‌రావు పోస్టుపెట్టారు. గత రెండు నెలలుగా పూర్తిస్థాయి అధికారి లేకపోవడంతో ÷ఎఖ పరిధిలోని ఎంసీహెచ్, జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, సీహెచ్సీ మొత్తంగా 184 ఆస్పత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వైద్యుల హాజరు, ల్యాబ్ పరీక్షలు, మందుల లభ్యత తదితర అంశాలను పర్యవేక్షించే అధికార యంత్రాంగమే లేకుండా పోయిందని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. దీంతో ఒకవైపు వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మరోవైపు కాంగ్రెస్ పాలనలో ప్రజలు సరైన వైద్య సేవలు అందక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది వేతనాలు, సర్వీస్ సమస్యలు సహా ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ÷ఎఖని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా మార్చి ప్రభుత్వంలో విలీనం చేయాలని తమ హయాంలో నిర్ణయించామని ప్రస్తావించారు. దాదాపు మూడేళ్లు గడుస్తున్నా సర్వీసు నిబంధనలు రూపొందించక పోవడం, లక్ష్యం కార్యరూపం దాల్చకపోవడం దురదృష్టకరమని హరీశ్‌రావు అన్నారు. దీంతో వైద్యులు, వైద్య సిబ్బంది తీవ్ర నిరాశకు గురవుతున్నారని చెప్పుకొచ్చారు. ఇదే విషయమై ఉద్యోగులు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా లాభం లేకుండా పోతుందని తెలిపారు. రో÷-లడెక్కి నిరసనలు తెలియచేస్తున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యలతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడాలని డిమాండ్ చేశారు. వెంటనే డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌కు సంబంధించి వెంటనే కమిటీ వేసి సర్వీస్ నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందించాలని, తక్షణమే పూర్తిస్థాయి అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ప్రజలకు తెలిసేలా రాష్ట్ర సమగ్ర సమాచారం

పీ4 వల్ల 2.4లక్షల కుటుంబాలకు సాయం అందుతోంది. సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించడమే ప్రథమ ప్రాధాన్యం. పేదరికం లేని సమాజం చూడాలనేది నా కల. అందుకే.. మార్గదర్శి- బంగారు కుటుంబం నినాదం తీసుకొచ్చానని చంద్రబాబు వివరించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్థికశాఖపై శ్వేతపత్రం విడుదల చేశారు. ప్రజలకు ఆర్థిక పరిస్థితిపై సమగ్ర సమాచారం చెబుతున్నా.. ఇదొక చారిత్రక అంశం. ఇప్పటి వరకు ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. ఎప్పటికప్పుడు ప్రోగ్రెస్ రిపోర్టులు ప్రజలకు తెలియజేయాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక బ్రాండ్ ఆంధ్ర పునరుద్ధరణకు చర్యలు చేపట్టాం. ఉమ్మడి ఏపీలో తలసరి ఆదాయం రూ.95,231గా ఉండేది. విభజన తర్వాత తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104, ఏపీలో తలసరి ఆదాయం రూ.93,903. ఈ పరిస్థితుల నుంచి సీఏజీఆర్ 13.5 శాతం వృద్ధి స్థాయికి చేరాం. 2019-24 మధ్య జీఎస్‌డీపీ వృద్ధిరేటు 3.18 శాతం తగ్గింది. వృద్ధిరేటు తగ్గడంతో రూ.6.94లక్షల కోట్ల నష్టం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం బాగా పనిచేస్తుందనేందుకు భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం నిదర్శనం అన్నారు. ప్రభుత్వం పనిచేస్తే ప్రజలు ఎలా స్పందిస్తారో అన్నదానికి భోగాపురం ఉదాహరణ అని అన్నారు. భవిష్యత్తు అనుసంధానానికి అంతర్జాతీయ గేట్‌వేగా తయారు చేశాం. రెండు తెలుగు రాష్ట్రాలు కూడా నేనే అభివృద్ధి చేశా. సమైక్యాంధ్రప్రదేశ్‌లో తెలుగు జాతి కోసం అభివృద్ధి చేశాం. పాలన బాగుంటే దాని ఫలితాలు ప్రజా జీవితంలో ప్రస్ఫుటం అవుతాయన్నారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. బీసీ, మైనార్టీలకు పెద్ద ఎత్తున సంక్షేమ ర్యక్రమాలు అమలు చేస్తున్నాం. కేంద్రం నుంచి వచ్చే నిధులతోనూ పథకాలు కొనసాగిస్తున్నాం. రైల్వే, రహదారుల కోసం కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోంది. మహిళా సంఘాలకు రూ.14,757 కోట్లతో వివిధ కార్యక్రమాలు చేపట్టాం. 97 శాతం మహిళా సంఘాలు బ్యాంకు రుణాలు వినియోగించుకుంటున్నాయి. పెట్టుబడుల ఆకర్షణకు 28 నూతన పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చా. 23 లక్షల కోట్ల ఎంవోయూలు చేసుకున్నాం. దేశంలోనే పీపీపీ ప్రాజెక్టుల అమలులో ఏపీదే అగ్రస్థానం. ప్రజలకు అందుతున్న సేవలపై ప్రజాభిప్రాయం తీసుకుంటున్నాం. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నాం. ఏఐని ఉపయోగించి మెరుగైన సేవలందించే పని పెద్ద ఎత్తున చేస్తున్నాం. గొడవలు పడితే సాధించేది ఏమీ ఉండదు. కష్టపడి పనిచేస్తే ఫలితం పదిరెట్లు ఉంటుందని సీఎం వివరించారు. 2024లో ఎవరూ ఊహించని విజయం సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ప్రజెంటేషన్ బాధ్యత గల ప్రభుత్వం ఇచ్చే నివేదిక అని చెప్పుకొచ్చారు. సమర్థవంతంగా ప్రభుత్వాలు పనిచేసి.. గవర్నెన్స్ బాగుంటే ప్రజలపై ప్రభావం ఉంటుందన్నారు. 2024లో ఒక సైలెంట్ రివల్యూషన్ ప్రజల్లో వచ్చిందన్నారు. 1982, 1994, తాజాగా 2024లో ఇలాంటి ఫలితాలు చూశామన్నారు. 2024లో 94శాతం స్ట్రయిక్ రేట్ సాధించామని... అది ఊహించని విప్లవమని తెలిపారు. రాష్ట్రవిభజన తరువాత ఏపీ వ్యవసాయాధారిత రాష్ట్రంగా అయిపోయిందని.. 58 శాతం ప్రజలకు 46 శాతం మాత్రమే వనరులు దక్కాయన్నారు. రెండు రాష్ట్రాలను ఉమ్మడిగా అభివృద్ధి చేశామని చెప్పారు. జగన్ హయాంలో ఏపీలో విధ్వంసం జరిగిందని.. దీనివల్ల రాష్ట్ర ఆదాయం పడిపోయిందని సీఎం విమర్శించారు. ఎక్కడ చూసినా పాలన దెబ్బతిన్నదని... అధికారులలో కూడా నైతిక స్థైర్యం దెబ్బతిన్నట్లు తెలిపారు. ఓ వ్యక్తి డామేజ్ అయితే పర్వాలేదని.. బ్రాండ్ పోతే చాలా కష్టమన్నారు. ఆనాడు ఏపీ నుంచి పరిశ్రమలు వెళ్లిపోయాయన్నారు. ఎన్డీఏ వచ్చాక రివైవల్, రీబిల్డ్ స్టార్ట్ చేశామని తెలిపారు. బ్రాండ్ ఆంధ్రా రివైవ్ అయితే మిగిలినవి అన్ని ఆటోమెటిగ్‌గా రివైవ్ చేయగలమని వివరించారు. విభజన తరువాత 5 ఏళ్లలో 13.5శాతం వృద్ధి సాధించినట్లు చెప్పుకొచ్చారు. ఇదే వృద్ధి కొనసాగి ఉండి ఉంటే ఏపీ పరిస్థితి మరోలా ఉండేదన్నారు. 2023-24లో ఏపీకి జీరో డెట్ సస్టైనబిలిటీ అని నీతి అయోగ్ చెప్పిందని.. దీనికి కారణం క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పెట్టకపోవడమే అని చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను మార్టిగేజ్ చేశారని.. లిక్కర్ భవిష్యత్తు ఆదాయాన్ని తాకట్టు పెట్టారని మండిపడ్డారు. అప్పుల రేట్ ఆఫ్ ఇంట్రస్ట్ భారీగా పెంచేశారని... దీంతో అప్పుపుట్టకపోవడంతో కేంద్ర పథకాలను డైవర్ట్ చేశారని ఆరోపించారు. రూ.48616 కోట్ల పెండింగ్ బిల్లులను రూ.29,259 కోట్లకు చెల్లించి తగ్గించగలిగామన్నారు. 86 కేందప్రాయోజిత పథకాలను రివైవ్ చేశామన్నారు. రూ.45,138 కోట్లను కేంద్ర ప్రయోజిత పథకాలు కింద ఖర్చు చేయగలిగామని తెలిపారు. స్థానిక సంస్థలకు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు వచ్చినా వాటిని మళ్లించారని.. వాటిని కూడా సరిచేసినట్లు సీఎం తెలిపారు. ఇప్పటివరకూ రూ.49,401కోట్లు సంక్షేమంపై ఖర్చు చేశామన్నారు. మెగా డీఎస్సీ విషయంలో కోడిగుడ్లపై ఈకలు పీకుతున్నారంటూ మండిపడ్డారు. లిక్కర్ షాపులు, గనుల కేటాయింపుల్లో ప్రాధాన్యం కల్పించామన్నారు. మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# అమరావతి సెఫ్ట్ ఫైనాన్స్ ప్రాజెక్ట్

కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. హెచ్ఆర్ వ్యయం నేటికి 98 శాతం అయిందని వివరించారు. వివిధ రాష్ట్రాల్లోని గణాంకాల గురించి అధికారులకు సీఎం వివరించారు. అమరావతి ఎకనామిక్ రీజియన్‌లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నామని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలను తాను అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. సూర్యలంక గోవాకంటే మంచి టూరిజం ప్రాంతంగా మారుతుందని సీఎం చంద్రబాబు వివరించారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చినట్లే.. రాయలసీమ రాయల్‌గా మారుతుందని ఆకాంక్షించారు. ఇండియా ఎమర్జింగ్ నాలెడ్జ్ , సిమెంట్, స్టీల్, స్పెస్ సిటీ, డ్రోన్‌ల వంటి వాటిపై దృష్టిపెట్టామని వెల్లడించారు. స్వర్ణగిరి అశోకాకు 4వ రాజధానిగా పనిచేసిందని తెలిపారు. ఇప్పుడు జొన్నగిరిని స్వర్ణగిరిగా మార్చామని తెలిపారు. గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. దీనికోసం ప్రభుత్వ - ప్రైవేటు సపోర్టుతో లక్ష కోట్లకోసం ప్లాన్ చేస్తున్నామని పేర్కొన్నారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ కాకుండా.. ఏపీ వన్ అనే యాప్‌ను కూడా సిద్ధం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈరోజు రాష్ట్రంలో నీటి శాతాన్ని మానిటర్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. పీపీపీ ఒక రియాలిటీ అని.. 390 ప్రాజెక్టులను పీపీపీ కింద కొనసాగిస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇక్కడ పీపీపీ వద్దంటారని... భోగాపురం విమానాశ్రయం మాత్రం తమది అని వైసీపీ నేతలు చెబుతారన్నారు. భోగాపురం పీపీపీలో నిర్మించలేదా..? అని ప్రశ్నించారు. స్వయం బ్రాండ్ ద్వారా 60 అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా దీనిని ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఎస్‌హెచ్‌జీ డిజిటలైజేషన్ పూర్తి అయిపోయిందని తెలిపారు. భారతదేశానికి అనేక సమస్యలు ఉన్నాయన్నారు. జేగురుపాడు ప్రాజెక్టు లీజు పూర్తి అవడంతో ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేశారని తెలిపారు. నెల్లూరు, తిరుపతి గో÷-డలెన్ క్వార్డ్రలేటర్ విధానంలో పీపీపీ మోడ్‌లో అభివృద్ధి చేశామని వెల్లడించారు. భోగాపురం విమానాశ్రయం నుంచి హైదరాబాద్, చిత్తూరు, చెన్నై కనెక్టింగ్ సాధ్యమవుతుందని చెప్పుకొచ్చారు. పీ3 దేశానికి సంపద తెచ్చిందని.. ఇప్పుడు తాము పీ4 అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. పీ4 కింద 2లక్షల 40వేల మందికి హ్యాండ్ హోల్డింగ్ ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇది గేమ్‌ఛేంజర్ అవుతుందని తెలిపారు. తద్వారా హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాకారమవుతుందని ఉద్ఘాటించారు. వేల్ఫేర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చి వారికి ఎంపవర్‌మెంట్‌కు ఉపయోగిస్తున్నామని వివరించారు. వారి పిల్లలను ఉన్నత చదువులతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. బీసీలకు 118లక్షల లబ్దిదారులకు న్యాయం చేశామని స్పష్టం చేశారు. లిక్కర్ షాపులు, గనుల కేటాయంపుల్లో ప్రాధాన్యం కల్పించామని చెప్పుకొచ్చారు. మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్‌లు డిఫెక్ట్ అయ్యాయని పేర్కొన్నారు. ఏపీకి 34శాతం ఆదాయం వ్యవసాయం నుంచి వస్తోందని.. లైవ్ స్టాక్, ఆక్వా నుంచి ఆదాయం వస్తోందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్యాడీ నుంచి వచ్చే ఆదాయం తక్కువ అని చెప్పుకొచ్చారు. అవసరమైన చోట ప్రకృతి సేద్యానికి వెళ్లాలని చెబుతున్నామని అన్నారు. 20 లక్షల ఎకరాలు న్యాచురల్ ఫార్మింగ్ కింద మనం చేస్తున్నామని వివరించారు. దీనికి సంబంధించి అవార్డు కూడా వచ్చిందని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య దేశాల్లో ఎక్కడా సరైన నాయకత్వం లేదని.. కేవలం ఇండియాలోనే మాత్రమే ఉందని తెలిపారు. ఎల్‌నినో లాంటివి వచ్చినా నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కాదని వైసీపీ హయాంలో వదిలేశారని.. కానీ అక్కడే అభివృద్ధి చేసి చూపిస్తున్నామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. కొందరు డేటాసెంటర్ గురించి తెలియకుండా మాట్లాడుతున్నారని అన్నారు. పీపీపీ మోడ్‌లో ఆయా ప్రాజెక్టులు నిర్మిస్తే వద్దని చెబితే ఎలా అని ప్రశ్నించారు. విదేశాల్లో సాంకేతికతకు ఆయువుపట్టు లాంటి వ్యాలీలు వస్తుంటే ఎందుకు ఇండియాలో రాకూడదని ప్రశ్నించారు. వేల్ఫేర్ ఇవ్వాలనే వారు అభివృద్ధి గురించి పట్టించుకోవాలని.. ప్రజలు కూడా ఈ విషయాన్ని ఆలోచించాలని సూచించారు. అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం ఏంటో కూడా ఆలోచించాలని అన్నారు. ప్రతిసంవత్సరం ఇలా ప్రజల ముందు ఉంచుతానని అన్నారు. దీనిపై చర్చ జరగాలని తెలిపారు. ప్రతి ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తి అవుతుందనేది టైం లైన్ పెట్టి చెబుతామని స్పష్టం చేశారు. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌లో 49 ప్రాజెక్టుల్లో రూ.10లక్షల కోట్ల పెట్టుబడి పెడితే 24 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పుకొచ్చారు. ఇండియాలో అత్యంత వేగంగా విశాఖపట్నం అభివృద్ధి చెందుతుందని వివరించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై.. సీఎం చంద్రబాబు పరోక్షంగా సెటైర్లు వేశారు. గొడ్డలి పార్టీకి నేరాలు చేయడం అలవాటైందని ఎద్దేవా చేశారు. సీసీటీవీ ఫుటేజ్ సమీపంలో నేరాలు చేసి గొడ్డలి పార్టీ నేతలు దొరికి పోతున్నారని వ్యగ్యంగా మాట్లాడారు. 2019 నుంచి 2024 వరకు చివరకు ఆర్టీజీఎస్‌ను కూడా సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. వ్యవస్థలు అన్నింటిని సర్వనాశనం చేశారని ఆగ్రహించారు. డెఫిసిట్ ÷నాన్స్‌ను కూడా 2026 వరకు వాడాల్సిన మొత్తాన్ని 2024లోనే వైసీపీ హయాంలో వాడారని మండిపడ్డారు. ఆ పార్టీ నేతలు చేస్తున్న నేరాలను తాము అడ్డుకుంటున్నామని.. వారి అరాచకాలను సాగనీవబోమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

# సంపాదకీయం

## బిజెపి ఆత్మపరిశీలనకు ఇదే సమయం !

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మేల్కోవాల్సిన సమయం వచ్చింది. ఇక్కడ బిజెపి అంటే మోడీ, అమిత్ షా మాత్రమే అని చెప్పుకోవాలి. ఎందుకంటే అధికారంలోనూ, పార్టీలోనూ ఈ ఇద్దరిదే పెత్తనం కనుక వీరిద్దరు మేల్కొంటే బిజెపి మేల్కొన్నట్లుగానే చూడాలి. ఎందుకంటే బిజెపి పాలనలో ప్రజల పట్ల మెల్లగా వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. వీటిని ఆ ఇద్దరు ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ఉప ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాల్లో బిజెపి కేవలం గుజరాత్‌లో ఒక్కసీటు మాత్రమే గెల్చుకోలిగింది. బీహార్, మధ్యప్రదేశ్‌లలో అధికారంలో ఉన్నా, అక్కడ గెలవలేదు. సాధారణంగా అధికారంలో ఉన్నచోట ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులే గెలుస్తారు. కానీ అనూహ్యంగా బిజెపి పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకత కనబర్చారు. మొన్నటికి మొన్న నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థులు గళమెత్తారు. విద్యార్థుల పార్లమెంటు ముట్టడి గర్జనకు విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే చేయక తప్పని పరిస్థితి వచ్చింది. ఇది తమ ఎత్తుగడే అని బిజెపి నేతలు సమర్థించుకున్నా అంతిమంగా విజయం విద్యార్థుల వైపే ఉంది. తాము ఎన్నుకున్న ప్రభుత్వాలే తమ భవిష్యత్తును నట్టేట ముంచుతుంటే ఓపిక, సహనం నశించి తీవ్రమైన ఆవేదన, ఆవేశం, ఆక్రోశంతో యువత రగిలి చేసిన పోరాటంగా దీనిని చూడాలి. ప్రారంభంలో విద్యార్థుల పోరాటాన్ని బేఖాతరు చేసిన ప్రధాన మీడియా చానెళ్లు కూడా తదనంతరం తప్పనిసరి పరిస్థితుల్లో మేల్కొన్నాయి. వారి పోరాటాన్ని గుర్తించక తప్పలేదు. ఈ పోరాటం వెనక ఎవరు ఉన్నారన్నది తెలుసుకుంటూనే, విద్యార్థుల్లో ముఖ్యంగా యువతలో నిద్రాణంగా ఉన్న ఆక్రోశాన్ని కూడా గుర్తించాలి. అందుకే బిజెపి నేతలు విదేశీ హస్తం ఉంటే గుర్తించి చర్యలు తీసుకోవడం ఒక ఎత్తయితే..యువతలో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఆందోళనలను కూడా గుర్తించాలి. విద్యార్థులు చేసిన ఏ ఉద్యమం కూడా విఫలమైనట్టు ప్రపంచ చరిత్రలో లేదు. అది వివిధ దేశాల స్వాతంత్య్ర ఉద్యమాల నుంచి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో పాటు ఇప్పుడు కాక్రోచ్‌ల ఉద్యమం వరకు రుజువైంది. విద్యార్థులు, యువతతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలూ, పార్టీలూ మనుగడ సాగించలేవు. ఎంతటి బలమైన నియంతృత్వ ప్రభుత్వమైనా విద్యార్థుల పోరాటానికి తారుమారైన చరిత్ర ఉంది. విద్యార్థులే కదా అని అలుసుగా తీసుకుంటే అధికారం గల్లంతవుతుంది. బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, ఇతర ఆఫ్రికా దేశాల్లో జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను చూసిన తరవాత మనం కూడా జాగ్రత్త పడాలి. అలాంటి పరిస్థితి ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో భవిష్యత్తులో రాకుండా ఉండాలంటే సమస్యలను పక్షపాత ధోరణితో సాగదీయకుండా పాలకులు, ప్రభుత్వాలు పరిష్కరించాలి. అధికారం శాశ్వతం అనుకుంటే... వారి రాజకీయ మనుగడకు ప్రమాదం వాటిల్లుతుంది. భవిష్యత్తులో ఇంతకంటే తీవ్ర స్థాయిలో విద్య, ఉద్యోగ, రాజకీయంగా అణచివేయబడ్డ అనేక సామాజిక వర్గాల నుంచి ప్రతిఘటనలు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తించాలి. ఇకపోతే ఇదొక్కటే అనుకుంటే పొరపాటు. ఎన్నికల్లో కూడా ప్రజలు మెల్లగా మోడీ పాలనపై వ్యతిరేకత వ్యక్త పరుస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని 242 సీట్లకు పరిమితం చేశారు. ఇదే మొదటి హెచ్చరిక. ఇక ఇప్పుడు తాజా ఉప ఎన్నికల ఫలితాలు మరో హెచ్చరికగా చూడాలి. చాపకింద నీరులా ప్రజల్లో నివురుగప్పిన అసంతృప్తిని గుర్తించాలి. పాలనలో మూస పద్దతి నుంచి బయటపడాలి. ధరల పెరుగుదల, నిరుద్యోగం, పన్నులు వంటివి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఆస్పత్రులు, విద్యారంగం మరీ దిగజారి పోతున్నాయి. సమాజంలో ప్రతి ఒక్క రంగం జనాలను జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నాయి. వీటిని తక్షణం సమీక్షించుకోక పోతే ఇది పెను ఉప్పెనలా విరుచుకు పడడం ఖాయం. ఎందుకంటే ఉప ఎన్నికలు, విద్యార్థుల ఆందోళనలను బిజెపి నేతలు సీరియస్‌గా తీసుకుని సమీక్షించుకోవాల్సిన అత్యవసర పరిస్థితి ఇది. బిహార్‌లోని బాంకీపూర్ శాసనసభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో జన్ సురాజ్ పార్టీ అధినేత, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ విజయం రాష్ట్ర, దేశ రాజకీయాల్లో విస్తృత చర్చకు దారితీసింది. ఉప ఎన్నికలో ఆయన నీరజ్‌కుమార్ సిన్హా అనే బీజేపీ అభ్యర్థిపై విజయం సాధించి ఉండవచ్చు. కానీ, నిజానికి ఆయన ఓడించింది బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్‌నే అని గుర్తించాలి. ఒక్క నితిన్‌నే కాదు మోడీ, అమిత్ షాలను అని కూడా గుర్తించాలి. పదిహేనేళ్ళ క్రితం వరకూ పాట్నా వెస్ట్‌గా ఉన్న ఈ అర్బన్ అసెంబ్లీ స్థానాన్ని వరుసగా ఐదుసార్లు ఘనంగా నెగ్గుకొచ్చిన నితిన్ నబీన్ రాజ్యసభకు తరలడంతో ఈ ఉపఎన్నిక అనివార్యం అయ్యింది. దీనికితోడు, బీజేపీ అధ్యక్షుడి కంటే ముందు ఆయన తండ్రి కిశోర్ ప్రసాద్‌సిన్హా సైతం ఏకబిగిన పలుమార్లు గెలుచుకున్నస్థానం కావడంతో ఈ శాసనసభ ఉపఎన్నిక ఫలితం యావత్ దేశాన్ని ఆకర్షించింది. బిహార్‌లో సామ్రాట్ చౌదరి నేతృత్వంలోని తొలి బీజేపీ ప్రభుత్వానికి ఎదురైన తొలి ఎన్నికల పరీక్ష ఇది. కాయస్థ, భూమిహార్, రాజ్‌పుట్ ఇత్యాది అగ్రకులాల సంఖ్యాబలం గణనీయంగా ఉన్న ఈ స్థానం చేజారిపోవడం కచ్చితంగా ఆ పార్టీ పెద్దలకు ఆందోళన కలిగించే అంశం. గత ఏడాది ఎన్నికల్లో ఆర్జేడీ అభ్యర్థిపై నితిన్ నబీన్ యాభైవేల మెజారిటీతో గెలిచారన్నది దృష్టిలో ఉంచుకుంటే ఇప్పటి పరాజయం తీవ్రత అర్థమవుతుంది. నీట్ పరీక్షలో అవకతవకలు, పిల్లల ఆత్మహత్యలు, ఉధృతంగా సాగిన జెన్‌జీ ఉద్యమం, ఉద్యోగ ఉపాధి అవకాశాల లేమి వంటివి ఈ ఫలితాలను ప్రభావితం చేశాయని చెప్పకతప్పదు. బీజేపీకి గుణపాఠం నేర్పాలన్న లక్ష్యంతో యువతతో పాటు, వారి మనోభావాలకు అనుగుణంగా మధ్యవయసువారు, వృద్ధులు కూడా ఓట్లేశారని, అన్ని కులాలవారు, రంగాలవారు ఏకరీతిన నడిచారని విశ్లేషణలు చెబుతున్నాయి. దేశంలో ప్రతిపక్షపార్టీలు బలహీనంగా ఉండవచ్చు, కానీ, ప్రతిపక్ష స్థానం మాత్రం బలంగానే ఉంది అంటూ పీకే చేసిన వ్యాఖ్యను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి.

## లింగారెడ్డిగూడలో ఘనంగా వనమహోత్సవం

### గ్రామస్తులకు పండ్ల మొక్కల పంపిణీ

### పాఠశాల ఆవరణలో మొక్కల నాటకం

రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 04(విజన్ ఆంధ్ర):ఫరూఖ్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ గ్రామంలో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు వివిధ రకాల పండ్ల మొక్కలను పంపిణీ చేయడంతో పాటు స్థానిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ హాజరై మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాము, వార్డు సభ్యులు గోదా లక్ష్మయ్య యాదవ్, మెహరాజ్, శశాంక్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు గోదా రమేష్ యాదవ్, దాదేమియా, మంగలి మల్లేష్,




కాల్ అప్ప, లక్ష్మారెడ్డి, బస్తాపురం అంజయ్య, శివకుమార్, సంగ్రామ్, మహేందర్ తదితరులు పాల్గొని మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు..

## ఎస్ఐఆర్‌కు ఆగస్టు 10 వరకు గడువు పొడిగింపు

### రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ పై సమీక్ష సమావేశం

### జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్

గద్వాల్ ఆగస్టు 4( విజన్ ఆంధ్ర బ్యూరో)ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విజయవంతంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలు సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ కోరారు. మంగళవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,భారత ఎన్నికల సంఘం ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ గడువును ఆగస్టు 10 వరకు పొడిగించిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 5,03,859 ఎన్యూమరేషన్ ఫారాల్లో 4,38,852 (87.10 శాతం) ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు.మరో 63,488 (12.60 శాతం) యూఈఎఫ్‌లు,1,519 (0.30 శాతం) ఎన్యూమరేషన్ ఫారాలు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.మిగిలిన డిజిటలైజేషన్‌ను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ప్రత్యేక సమగ్ర సవరణ



(ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. గైర్హాజరు,వలస వెళ్లిన, మృతి చెందిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా ధృవీకరించాలన్నారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ కూడా చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లాలో ఎస్ఐర్ కార్యక్రమం సజావుగా కొనసాగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.తమ పరిశీలనలో గుర్తించిన పలు అంశాలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి,కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో గద్వాల తహసిల్దార్ హరికృష్ణ,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వంకేశ్వరం గ్రామంలో మినీ స్టేడియం నిర్మాణానికి వేగం,

### ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఆగస్ట్ 04 గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసి, యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేలా మినీ స్టేడియం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను సూచించారు. అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండలం వంకేశ్వరం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న మినీ స్టేడియం కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ భూమిని మంగళవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు.

పదరా మండలంలోని వంకేశ్వరం గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 254లో ఉన్న 3 ఎకరాల 4 గుంటల స్థలాన్ని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. స్థల విస్తీర్ణం, భూ స్వరూపం, రాకపోకల సౌకర్యం, భవిష్యత్ విస్తరణ అవకాశాలు, మినీ స్టేడియం నిర్మాణానికి అనుకూలత వంటి అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలపై అధికారులతో చర్చించి అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ..., రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి గ్రామీణ యువకుడు తన ప్రతిభనుప్రదర్శించుకునేందుకు నాణ్యమైన క్రీడా వేదికలు అందుబాటులో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, గ్రామ స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించడం ద్వారా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులు తయారవుతారని, వంకేశ్వరం గ్రామంలో ప్రతిపాదిత మినీ స్టేడియం నిర్మాణం పూర్తయిన తర్వాత పదర మండలంతో పాటు పరిసర గ్రామాల యువతకు ఎంతో ప్రయోజనంచేకూరుతుందని కలెక్టర్ తెలిపారు.క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువతకు శిక్షణ, సాధన, పోటీల నిర్వహణకు అవసరమైన వేదికగా ఈ మినీ స్టేడియం నిలుస్తుందని చెప్పారు. గ్రామీణ యువతలో శారీరక



దృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ఇటువంటి క్రీడా మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయని, స్టేడియం నిర్మాణానికి సంబంధించిన భూ రికార్డులు, సర్వే ప్రక్రియ, సాంకేతిక అనుమతులు, పరిపాలనా ప్రతిపాదనలు తదితర అంశాలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణానికి అవసరమైన అన్ని ప్రక్రియలను వేగవంతం చేసి, ప్రభుత్వ నిబంధనలకుఅనుగుణంగా పనులను ముందుకు తీసుకెళ్లాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులో ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే విధంగా ఉండాలని, ముఖ్యంగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని క్రీడా మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం ప్రతిపాదిత స్థలాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారుల నుంచి పూర్తి వివరాలు తెలుసుకుని, అవసరమైన నివేదికలను తక్షణమే సిద్ధం చేసి సమర్పించాలని రెవిన్యూ అధికారులనుఆదేశించారు.ఈకార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి రేవంత్ చంద్ర, ఎంపీడీవో సుధాకర్, వంకేశ్వరం గ్రామ సర్పంచ్ మౌనిక, పంచాయతీ కార్యదర్శి రమ్య, సర్వేయర్ విజయనిర్మల, ఎస్ఐతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇంధనపల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ సస్పెన్షన్

జన్నారం, ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర) : ఇంధనపల్లి రేంజ్ అధికారి జి. లక్ష్మీనారాయణను సస్పెండ్ చేసినట్లు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశా రు. కవ్వాల్ పులుల అభయారణ్యం పరిధిలోని జన్నారం డివిజన్ ఇంధనపల్లి రేంజ్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న జి. లక్ష్మీనారాయణ అటవీ రక్షణకు సంబంధించిన సమాచారాన్ని ఉన్నతాధి కారులకు సకాలంలో అందించలేదనే ఆరోపణల నేపథ్యంలో మంగళవారంరోజున ఆయనను స స్పెండ్ చేస్తూ అటవీశాఖ ఉత్తర్వులు జారీ చేసిం ది. మూడురోజుల క్రితం

అడవిలో చేపల వేటకు వె ళ్లిన ఇంధనపల్లి నాయకపుగూడకు చెందిన ఆది వాసీ యువకులను రేంజ్ అధికారి లక్ష్మీనారాయ ణ కొట్టారని ఆయనను సస్పెండ్ చేయాలని ఎమ్మె ల్యే బొజ్జు పటేల్, పలు ఆదివాసీ సంఘాల నాయ కులు ధర్నాలు చేసిన విషయం

## భూ భారతి పోర్టల్ పై అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3, (విజన్ ఆంధ్ర)జూనియర్ అసిస్టెంట్లు భూ భారతి పోర్టల్‌లోని ప్రతి అంశము పై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఖ. హరిత అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ భవనము నందు సమావేశ మందిరంలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో అన్ని మండలాల జూనియర్ అసిస్టెంట్లకు భూ భారతి పోర్టల్ పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ వీ. డేవిడ్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఏజూనియర్ అసిస్టెంట్లు కేవలం తహశీల్దార్ కార్యాలయం లోని ధరణి వంటి బాధ్యతలే కాకుండా, భూ భారతి పోర్టల్‌లోని ప్రతి అంశము పై అవగాహన కలిగి ఉండాలన్నారు. కేవలం భూ భారతి ఆపరేటర్ పై ఆధారపడకుండా, కార్యాలయ పనులలో పాటు భూ భారతి పోర్టల్‌లో నిర్వహించవలసి ఉందన్నారు. భూ సేకరణ అంశాలు, దరఖాస్తులు, ఇతర అంశాలు ఏ పనిని అప్పగించినా నిర్వహించడానికి





సిద్ధంగా ఉండాలన్నారు. భూ భారతి పోర్టల్‌లోని ప్రతి అంశమును అవగాహన చేసుకుని సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఎలాంటి పొరపాట్లు చేయకూడదన్నారు.ఏఈ కార్యక్రమంలో భూ భారతి కోఆర్డినేటర్ రాము, రవికాంత్, జిలాని, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కొండపాకలో ఘనంగా పోచమ్మ బోనాల ఉత్సవం

### అమ్మవారికి బోనం సమర్పించిన తాజా మాజీ జడ్పీటీసీ అనంతుల అశ్విని ప్రశాంత్



కొండపాక, 04 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర):సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కొండపాక మండల తాజా మాజీ జడ్పీటీసీ శ్రీమతి అనంతుల అశ్విని ప్రశాంత్ పాల్గొని, అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. తమ ఆహ్వానాన్ని మన్నించి ఉత్సవానికి విచ్చేసిన తాజా మాజీ జడ్పీటీసీ అనంతుల అశ్విని ప్రశాంత్‌ను ముదిరాజ్ కుల పెద్దలు, సంఘ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించి, గౌరవించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులసంఘం నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిండుకుండలా జూరాల ప్రాజెక్టు నడిగడ్డ రైతుల కళ్ళలో ఆనందం

### జూరాల ప్రాజెక్టు తో పూర్తిస్థాయిలో ఆయకట్టుకు సాగునీరు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర బ్యూరో)జూరాల ప్రాజెక్టు పరిధిలో చేపట్టిన జిల్లాలోని వివిధ ఎత్తిపోతల పథకాలతో ప్రస్తుతం వస్తున్న వరద నీటితో అన్ని రిజర్వాయర్లను నింపుకోవడంతో పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీటిని అందించవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం ధరూర్ మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మ్యాపును, వివిధ రిజిస్టర్ లను పరిశీలించారు. కర్ణాటక ప్రాజెక్టుల నుంచి కొద్దిరోజులుగా కృష్ణా నదికి పెద్ద ఎత్తున వరద వస్తుండడంతో జూరాల ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం, గేట్ల ద్వారా దిగువకు వదులుతున్న, ఎత్తిపోతల పథకాలకు, సమాంతర కాలువలకు వినియోగిస్తున్న వరద నీటి, తదితర వివరాలను సంబంధిత ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ గేట్లను పరిశీలించిన కలెక్టర్ అక్కడి యంత్రాల పనితీరు, సిబ్బంది వివరాలను అడిగారు. పవర్ హౌస్ నుంచిఉత్పత్తి అయ్యే జలవిద్యుత్ గురించి అధికారులు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూరాల కుడి కాలువ లైనింగ్ మరమ్మత్తులు, ఇతర పనులను వేసవిలోనే పూర్తి చేయాలని చివరి ఆయకట్టుకు కూడా సాగునీరు అందాలంటే కాలువల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు ప్రాజెక్టుల నిర్వహణకు వచ్చే నిధులను ఎప్పటికప్పుడు సద్వినియోగం చేసుకుంటే ఎలాంటి సమస్య ఉండదన్నారు. జూరాల కుడికాలువ ద్వారా ఆర్డీఎస్ పరిధిలోని లింక్ కెనాల్స్ కు నీటిని మళ్లించేందుకు ప్రయత్నించాలని, ఫలితంగా అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నప్పటికీ కాలువల పరిధిలోని రైతులు ప్రస్తుతం నీటిని విడుదల చేస్తుండడంతో వరి సాగు చేసే అవకాశం ఉందన్నారు. వరి పండించే రైతుల పంటలు చేతికొచ్చే వరకు కాలువల ద్వారా వరి





సాగుకు నీటి లభ్యత గురించి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. గద్వాల నియోజకవర్గ పరిధిలోని గూడెం దొడ్డి, ర్యాలంపాడు, తదితర రిజర్వాయర్లను ప్రస్తుతం వస్తున్న వరద నీటితో పూర్తి స్థాయిలో నింపుకోవాలని సూచించారు. వేసవిలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా ప్రణాళికతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. జూరాల గేట్లు తెరవడంతో సెలవు రోజుల్లో పెద్ద ఎత్తున పర్యాటకులు వస్తున్నందున వంతెనపై ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. సందర్శకులు ఘాట్ల వద్ద నీళ్లలోకి దిగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇరిగేషన్ రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేయించేందుకు ఇటీవల జిల్లాలో పర్యటించిన రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించినందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వేగవంతం చేయాలని, ఆర్ అండ్ ఆర్ కేంద్రాల్లో నివసిస్తున్న ప్రజలకు పూర్తిస్థాయిలో సదుపాయాలను కల్పించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో నీటిపారుదల శాఖ ఎస్ఈ కేశవరావు, డిఈ నాగేశ్వరరావు, తహసిల్దార్ నందిని, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పే స్కేల్ డిమాండ్‌తో బిజినపల్లి VBG రాంజీ ఉద్యోగుల నిరసన



నాగర్ కర్నూల్ బ్యూరో (విజన్ ఆంధ్ర) ఆగస్టు 04 మంగళవారం : నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలో పే స్కేల్ అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో బిజినపల్లి ఎదీ+ రాంజీ ఉద్యోగులు మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద పెన్‌డౌన్, షట్‌డౌన్ కార్యక్రమాలు నిర్వహించారు. తమకు వెంటనే పే స్కేల్ వర్తింపజేయాలని, సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలోమండల ఘాూ మల్లికార్జున్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రామ్మోహన్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు ప్రవీణ్ కుమార్, రమేష్, ఘాజూ. నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదు

## జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన

కడప,ఆగస్టు 4(విజన్ ఆంధ్ర)దళితులకు ఎక్కడా అన్యాయం జరగకుండా చూడడమే కాకుండా జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ లక్ష్యం అని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్.భావన పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్.భావన తోపాటు డిఆర్వో మల్లికార్జునుడు, గౌరవ అతిథిగా బద్వేలు ఎమ్మెల్యే డా. సుధా హాజరయ్యారు ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. సమావేశంలో అజెండాలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని విడివిడిగా పరిశీలిస్తూ అధికారుల నుంచి పూర్తి వివరాలు సేకరించి, అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఎస్సీ, ఎస్టీ కింద నమోదయ్యే ప్రతి కేసులో బాధితులకు సత్వర న్యాయం అందించడంతో పాటు, ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సహాయ, పునరావాస, ఉపాధి అవకాశాలు నిబంధనల ప్రకారం ఎలాంటి జాప్యం లేకుండా అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. చట్టం అమలులో అలసత్వానికి తావులేకుండా ప్రతి కేసును బాధ్యతాయుతంగా పర్యవేక్షించాలని ఆమె స్పష్టం చేశారు.జిల్లాలో ఎస్సీ, ఎస్టీ (పీఓఏ) చట్టం కింద నమోదైన పెండింగ్, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతిని సబ్ కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. పులివెందుల, కడప, ప్రొద్దుటూరు,జమ్మలమడుగు, మైదుకూరు,రాజంపేట పోలీసు ఉ పవిభాగాలు, మహిళా పోలీసు స్టేషన్ల పరిధిలో నమోదైన కేసుల వివరాలను సమీక్షిస్తూ, దర్యాప్తు ఆలస్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫోరెన్సిక్ నివేదికలు, న్యాయస్థానాల్లో ఉన్న స్టేలు, ఇతర పరిపాలనా కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బాధితులకు ఆర్థిక సహాయం విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని స్పష్టం చేసిన సబ్ కలెక్టర్, 2026 జనవరి 1 నుంచి జూలై 20 వరకు ఎస్సీ, ఎస్టీ (పీఓఏ) చట్టం కింద మంజూరైన ఆర్థిక సహాయం సంబందిత అంశాలపై సమీక్షించారు. ఈ పీరియడ్ న్ 34 కేసులకు చెందిన 46 మంది బాధితులకు రూ.74,31,250 ఆర్థిక సహాయం అందించిన వివరాలను పరిశీలిస్తూ, అర్హులైన ప్రతి బాధితుడికి నిబంధనల ప్రకారం సకాలంలో పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.బద్వేలు ఎమ్మెల్యే డా.సుధా.తమ నియోజకవర్గ పరిధిలోని ఎస్సి ఎస్టి అట్రాసిటీ కేసుల ఆలస్యంపై సమీక్షించారు. డెడ్ సందర్భంగా బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, పింఛన్లు, పునరావాస చర్యలు కూడా నిబంధనల ప్రకారం పూర్తిస్థాయిలో అమలయ్యేలా సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని కమిటీ సభ్యులను కోరారు. బాధిత కుటుంబాల జీవనోపాధి మెరుగుపడేలా అవసరమైన ప్రతి చర్యను వేగవంతం చేయాలన్నారు.ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ పురోగతి, కేసుల పరిష్కారం, శిక్షల శాతం తదితర అంశాలను కూడా కమిటీ సమగ్రంగా సమీక్షించింది. ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది సమర్పించిన నివేదిక ఆధారంగా కేసుల స్థితిగతులను పరిశీలించిన సబ్ కలెక్టర్, నాణ్యమైన దర్యాప్తు, సమగ్ర ఆధారాల సేకరణ ద్వారా నిందితులకు చట్టపరంగా కఠిన శిక్షలు పడేలా పోలీసు, అభియోగ శాఖలు సమన్వయంతో పనిచేయాల నిసూచించారు.సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సంబంధిత శాఖలు నిర్దేశిత గడువులో అమలు చేయాలని, ప్రతి కేసుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన స్పష్టం చేశారు.కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు చింతామణి, ఎస్డీసి నీలమయ్య, ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్, కడప, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేలు డివిజన్ల ఆర్.డి.ఓ లు మురళి, శిరీష, చిన్నయ్య, చంద్రమోహన్, డివిజనల్ పోలీసు అధికారులు (ఎస్డీపీఓలు), ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది శైలజ, తదితర కమిటీ సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ విద్యా మందిరిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

### ఎంఈఓ రాములు కి వినతి పత్రం అందజేసిన పిడిఎస్ యు.జిల్లా అధ్యక్షులు హరీష్




అయిజ ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోని ఆదర్శ విద్య మందిర్ స్కూల్ పేరుతోకోచింగ్ సెంటర్ నడుపుతో విద్యార్థులపై అధిక ఒత్తిడి తీసుకువస్తూ,వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆదర్శ విద్యా మందిరి యాజమాన్యంపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యు.జిల్లా అధ్యక్షులు హరీష్ మంగళవారం అయిజ మండల విద్యాశాఖ అధికారి రాములుకి(ఎంఈఓ) వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూవిద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన విద్యాసంస్థలు, మార్కులు, ఫలితాల పేరుతో మానసిక ఒత్తిడికి గురిచేయడం ఆందోళనకరమని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం, భద్రత మరియు మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత విద్యాసంస్థలపై ఉందన్నారు.ఆదర్శ విద్యా మందిరిలో అమలవుతున్న కోచింగ్ విధానాలు, విద్యార్థులపై పడుతున్న ఒత్తిడి, వసతులు , నిర్వహణపై సమగ్ర విచారణ చేపట్టి, ఏవైనా లోపాలు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, విద్యాశాఖ అధికారులను కోరారు.

# వంకేశ్వరం గ్రామంలో మినీ స్టేడియం నిర్మాణానికి వేగం,

## ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఆగస్ట్ 04 గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసి, యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేలా మినీ స్టేడియం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను సూచించారు. అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండలం వంకేశ్వరం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న మినీ స్టేడియం కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ భూమిని మంగళవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు.పదరా మండలంలోని వంకేశ్వరం గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్254లో ఉన్న 3 ఎకరాల 4 గుంటల స్థలాన్ని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. స్థల విస్తీర్ణం, భూ స్వరూపం, రాకపోకల సౌకర్యం, భవిష్యత్ విస్తరణ అవకాశాలు, మినీ స్టేడియం నిర్మాణానికి అనుకూలత వంటి అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలపై అధికారులతో చర్చించి అవసరమైన సూచనలు చేశారు.ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ..., రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి గ్రామీణ యువకుడు తన ప్రతిభనుప్రదర్శించుకునేందుకు నాణ్యమైన క్రీడా వేదికలు అందుబాటులో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, గ్రామ స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించడం ద్వారా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులు తయారవుతారని, వంకేశ్వరం గ్రామంలో ప్రతిపాదిత మినీ స్టేడియం నిర్మాణం పూర్తయిన తర్వాత పదర మండలంతో పాటు పరిసర గ్రామాల యువతకు ఎంతో ప్రయోజనంచేకూరుతుందని కలెక్టర్ తెలిపారు.క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువతకు శిక్షణ, సాధన, పోటీల నిర్వహణకు అవసరమైన వేదికగా ఈ మినీ స్టేడియం నిలుస్తుందని చెప్పారు. గ్రామీణ యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ఇటువంటి క్రీడా మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయని, స్టేడియం నిర్మాణానికి సంబంధించిన భూ రికార్డులు, సర్వే ప్రక్రియ, సాంకేతిక అనుమతులు, పరిపాలనా ప్రతిపాదనలు తదితర అంశాలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణానికి అవసరమైన అన్ని ప్రక్రియలను వేగవంతం చేసి, ప్రభుత్వ నిబంధనలకుఅనుగుణంగా పనులను ముందుకు తీసుకెళ్లాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులో ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే విధంగా ఉండాలని, ముఖ్యంగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని క్రీడా మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం ప్రతిపాదిత స్థలాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారుల నుంచి పూర్తి వివరాలు తెలుసుకుని, అవసరమైన నివేదికలను తక్షణమే సిద్ధం చేసి సమర్పించాలని రెవెన్యూ అధికారులనుఆదేశించారు.ఈకార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి రేవంత్ చంద్ర, ఎంపీడీవో సుధాకర్, వంకేశ్వరం గ్రామ సర్పంచ్ మౌనిక, పంచాయతీ కార్యదర్శి రమ్య, సర్వేయర్ విజయనిర్మల, ఎస్ఐతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భారత్‌లో మిషెలిన్ ప్రైమసీ 5 ఆవిష్కరణ



హైదరాబాద్, ఆగస్ట్ 04 (విజన్ ఆంధ్ర) : ప్రపంచ ప్రముఖ టైర్ తయారీ సంస్థ మిషెలిన్ భారత్‌లో తయారైన తొలి ప్యాసింజర్ కార్ టైర్ మిషెలిన్ ప్రైమసీ 5ను విడుదల చేసినట్లు మిషెలిన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శాంతను దేశ్‌పాండే మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ భారతీయ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా దేశంలోనే తయారు చేసిన ఈ టైర్ భద్రత, సౌకర్యం, మన్నిక, శక్తి సామర్థ్యంలో మెరుగైన పనితీరును అందిస్తుందని తెలిపారు. టైర్ టెక్నాలజీ ఇంటర్నేషనల్ అవార్డ్స్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఎక్సలెన్స్ లో 'టైర్ ఆఫ్ ది ఇయర్-2025' అవార్డు గెలుచుకున్న ఈ టైర్ ఈ నెల నుంచి దేశ వ్యాప్తంగా మిషెలిన్ స్టోర్లు, సుమారు 800 అధీకృత డీలర్ల వద్ద అందుబాటులోకి ఉంటుందని పేర్కొన్నారు

## భూపాలపల్లి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత రెసిడెన్షియల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ కోచింగ్




భూపాలపల్లి జిల్లా:4 ఆగస్టు (విజన్ ఆంధ్ర) 7,112 పోలీసు ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ యువత సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖ, ఎస్‌పీఎఫ్ (స్రాఫీ), జైళ్ల శాఖ (గ్రాతీఅంశీఅం) తదితర విభాగాల్లో సుమారు 7,112 ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో, భూపాలపల్లి జిల్లా నిరుద్యోగ యువతకు పోలీసు ఉద్యోగాలు సాధించేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత రెసిడెన్షియల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ కోచింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ తెలిపారు. జిల్లాలోని పేద, గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాల యువతకు నాణ్యమైన శిక్షణ అందించి పోలీసు ఉద్యోగాలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎస్పీ గారు తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అర్హత కలిగిన ఫిజికల్ ట్రైనర్ల ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ అందించబడుతుందని, ఇందులో ఉచిత వసతి, తరగతి బోధన, శారీరక శిక్షణ కల్పించనున్నట్లు పేర్కొన్నారు. పోలీసు శాఖలో చేరాలనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు 04-08-2026 నుండి 15-08-2026 వరకు తమ సమీప పోలీస్ స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మహిళా అభ్యర్థులు కూడా ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు. కోచింగ్ ప్రారంభ తేదీ, శిక్షణా కేంద్రం మరియు ఇతర పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా మీడియా ద్వారా వెల్లడిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం లక్ష్యంగా పెట్టుకున్న ప్రతి యువకుడు, యువతి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. క్రమశిక్షణతో శ్రమించి తెలంగాణ పోలీసు శాఖలో ఉద్యోగం సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని" ఆకాంక్షించారు.

# పట్టు పురుగుల పెంపకంతో రైతులకు అదనపు ఆదాయం

### సెరికల్చర్ శాఖ ద్వారా సబ్సిడీపై మల్బరీ మొక్కలు, షెడ్లు, పరికరాలు అందుబాటులోకి: కలెక్టర్ గరిమ అగ్రవాల్

### చందుర్తి మండలం మల్యాల గ్రామంలో పట్టు పురుగుల పెంపకం కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

చందుర్తి రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర బ్యూరో):పట్టు పురుగుల పెంపకం రైతులకు అదనపు ఆదాయాన్ని అందించే లాభదాయకమైన ప్రత్యామ్నాయ వ్యవసాయ మార్గమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. మంగళవారం చందుర్తి మండలం మల్యాల గ్రామంలో రైతులు కల్లెడ శైలేష్, కల్లెడ లక్ష్మణ్ రెండు ఎకరాల్లో సాగు చేస్తున్న మల్బరీ తోటతో పాటు పట్టు పురుగుల పెంపకం కేంద్రాన్ని ఆమె పరిశీలించారు.మల్బరీ తోటలో సాగు విధానం, మొక్కల రకం, విస్తీర్ణం గురించి రైతులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, అనంతరం షెడ్లో పట్టు పురుగుల పెంపకాన్ని పరిశీలించారు. పట్టు పురుగులను ఎక్కడి నుంచి తెస్తున్నారు, ఎంత కాలంలో పట్టు దిగుబడి వస్తుంది వంటి అంశాలపై రైతులతో చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మల్బరీ



సాగు, షెడ్ల నిర్మాణం, అవసరమైన పరికరాల కొనుగోలుకు సెరికల్చర్ శాఖ సబ్సిడీ అందిస్తోందన్నారు. పట్టు పురుగుల పెంపకంలో కేవలం 25 రోజుల్లోనే ఆదాయం లభిస్తుందని తెలిపారు. సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా రైతులు పట్టు పురుగుల పెంపకాన్ని స్వీకరించి ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, పట్టు పురుగుల శాఖ అధికారి జగన్, తహసీల్దార్ భూపతి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ లో ప్రజలకు త్రాగు నీరు అందించాలి

### బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కమిషనర్ కు వినతి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 04,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రజలకు గత వారం రోజులుగా త్రాగు నీరు అందించడంలో మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం వైఫల్యం చెందిందని వెంటనే అధికారులు ప్రజలకు త్రాగునిరు అందించేవిధంగా కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. అన్వేష్ కు వినతి పత్రం అందజేశారు.సోమవారం మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ఆదేశానుసారం అధికార పార్టీకి వ్యతిరేకంగా మున్సిపల్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు గాదె సత్యం, కార్పొరేటర్లు అబ్దుల్ సత్తార్,గుమ్మడి శ్రీనివాస్, పెట్టం స్వరూప మాట్లాడుతూ గత వారం రోజులుగా మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని, మంచిర్యాల కార్పొరేషన్ ప్రజలు నీటి సరఫరా రాక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. తక్షణమే చర్యలు తీసుకొని ప్రజలందరికీ నీటి సరఫరా అందించాలన్నారు.రాళ్లవాగు సమీపంలో త్రాగునిటీ పైప్ లను కరకట్ట నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్ తప్పిదం మూలంగానే పగిలిపోవడంతో వరద ఉదృతికి పైప్ లు కొట్టుకుపోయాయని, వెంటనే సదరు కాంట్రాక్టర్ చేతనే పైప్ లైన్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోగుల రవీందర్ రెడ్డి, పడాల రవీందర్, జూపాక సుదీర్, మంతెన గట్టయ్య,ఒడ్నాల రవీందర్, మధుకర్, తోట తిరుపతి కార్యకర్తలు పాల్గొన్నారు.


# ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు సీఆర్ఆర్‌టీ వరం

## కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి నెఫ్రాలాజిస్టు వైద్యులు రాంచందర్




మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 04,(విజన్ ఆంధ్ర)అవయవాల పనితీరు దెబ్బతిని ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగులకు కంటిన్యూస్ రీనల్ రీప్లేస్‌మెంట్ ట్రీట్‌మెంట్ (సీఆర్ఆర్‌టీ) ఆధునిక ప్రాణరక్షక చికిత్సగా నిలుస్తోందని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి నెఫ్రాలజీస్టు వైద్యులు రాంచందర్ తెలిపారు. సాధారణ డయాలసిస్‌ను తట్టుకోలేని అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగులకు ఈ చికిత్స ఆశాకిరణంగా మారుతోందని వారు వెల్లడించారు. మంగళవారం మంచిర్యాలలోని ఓ హోటల్‌లో సీఆర్ఆర్‌టీ యంత్రం పనితీరు, వినియోగం, ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్ర అనారోగ్యంతో ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగుల్లో మూత్రపిండాల పనితీరు ఒక్కసారిగా దెబ్బతినడం సాధారణమేనని, అలాంటి సమయంలో సాధారణ డయాలసిస్‌ను తట్టుకునే పరిస్థితి చాలామందికి ఉండదని వైద్యులు తెలిపారు. అలాంటి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో సీఆర్ఆర్‌టీ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ అత్యాధునిక యంత్రం ద్వారా రోగికి అవసరమైన బీపీ మందులను కొనసాగిస్తూ 24 గంటలపాటు నిరంతరాయంగా డయాలసిస్ నిర్వహించవచ్చని పేర్కొన్నారు. దీంతో శరీరంలోని వ్యర్థ పదార్థాలు, విషతుల్యాలు, అదనపు ద్రవాలు క్రమంగా తొలగిపోవడంతో రోగి శరీరంపై ఒత్తిడి తగ్గుతుందన్నారు.సీఆర్ఆర్‌టీ చికిత్స వల్ల గుండె, ఊపిరితిత్తులు, కాలేయం వంటి కీలక అవయవాలపై అదనపు భారం పడకుండా కాపాడటంతో పాటు అవి తిరిగి సాధారణ స్థితికి చేరుకునేందుకు అవకాశం పెరుగుతుందని వైద్యులు వెల్లడించారు. రోగి శారీరక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని నెమ్మదిగా, నిరంతరాయంగా చికిత్స అందించడం ఈ విధానంలోని ప్రత్యేకత అని తెలిపారు. దీంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగుల్లో కోలుకునే అవకాశాలు గణనీయంగా మెరుగుపడుతున్నాయని తెలిపారు.కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో సీఆర్ఆర్‌టీ యంత్రాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ఇప్పటివరకు పలువురు క్లిష్టపరిస్థితుల్లో ఉన్న రోగులను వైద్య బృందం సమిష్టికృషితో కాపాడగలిగామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సమయానికి సరైన చికిత్స అందించడం, నిపుణుల పర్యవేక్షణలో ఆధునిక వైద్య సాంకేతికతను వినియోగించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి చికిత్సలకోసం హైదరాబాద్ లాంటి నాగరాలకు వెళ్లకుండా ఇప్పుడు కరీంనగర్ లోనే అందుబాటులో తెచ్చామ్మన్నారు.మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో క్రిటికల్ కేర్ నిపుణులు వైద్యులు ఉపేందర్ రెడ్డి, ఎమర్జెన్సీ మెడిసిన్ వైద్యులు సత్యనారాయణ, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, హరీష్, పబ్బ సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## బోనాలు పండుగ కోసం సమన్వయ సమావేశం




మల్కాజిగిరి, ఆగస్ట్ 4, (విజన్ ఆంధ్ర): బోనాలు పండుగ, పండుగను శాంతి యుతంగా సజావుగా నిర్వహించేందుకు మల్కాజిగిరి పోలీసులు ఆధ్వర్యంలో మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు ఊరేగింపు నిర్వాహకులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి సర్కిల్ డీసీ జాకియా సుల్తానా, వి.యాదగిరిరెడ్డి ఏసీపీ మల్కాజిగిరి, ఎస్‌హెచ్‌వో విజయ కుమార్, మల్కాజిగిరి సీహెచ్ శ్రీను డీఐ, నర్సింహ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. పండుగ ఏర్పాట్లను అధికారులు సమీక్షించి శాంతిభద్రతలు, ట్రాఫిక్ నిర్వహణ, పారిశు ధ్యం, ప్రజా భద్రత, అన్ని శాఖల మధ్య సమన్వయం తో పండుగను శాంతియు తంగా జరుపుకోవాలని సూచించారు.

## పీచర గ్రామంలో విఓఏ సంఘ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే

నిర్మల్, ఆగస్ట్ 4. (విజన్ ఆంధ్ర) : నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని పీచర గ్రామంలో వివోఏ సంఘ భవనాన్ని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్వావలంబన మహిళా పొదుపు సంఘాలతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేశ్వర్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగామణి, మాజీ ఎంపిపి అడ్వాల రమేష్, ఎపిఓ, సిసిలు, గ్రామ వివోఏలు సత్యకళ, శైలజ గ్రామస్తులు పాల్గొన్నారు

# రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి

### నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం

### ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



గద్వాల ఆగస్ట 4 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నీటిపారుదల శాఖ అధికారులతో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూరైతులు నీటిని సరైన క్రమంలో వాడుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులతో సమన్వయం చేసుకోని వర్షాబావ స్థితిని, ఎల్నినో ప్రభావాన్నీ రైతులకు వివరించి సాగునీటి వినియోగం తెలపాలని, ఆరు తడి పంటలను వేసుకొనేలా చూడాలని తెలిపారు.ప్రతి చెరువును వీలైనంత త్వరగా నీటితో నింపాలని అన్నారు.ఆల్మట్టి , నారాయణపురం( కర్ణాటక) నుండి వచ్చిన నీటిని వృధా చేయకుండా రెండు పంటలకు సరిపడ దశలవారీగా నీటిని వినియోగించుకోవాలని సూచించారు.రైతులు అధికారులతో సమన్వయంతో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
కార్యనిర్వాహక ఇంజనీర్ (ఆర్ & బి),దక్షిణ భవనాల విభాగం,
ఖైరతాబాద్, హైదరాబాద్ - 500004.


ఎన్ఐటీ నెం. 14/డీఈఈ(టి)/ఈఈ/ఎస్‌బీడీ/నిర్వహణ పనులు/2026, తేదీ: 04.08.2026

పని పేరు: 1.హైదరాబాద్, బేగంపేట, కుందన్‌బాగ్‌లోని ప్రత్యేక మంత్రుల బ్లాక్‌లో గల ప్రభుత్వ క్వార్టర్ నెం. 2 (గౌరవనీయ శ్రీ జస్టిస్ పి. సామ్ కోషి గారి అధికారిక నివాసం)లో కొన్ని సివిల్ పనులు.అంచనా కాంట్రాక్ట్ విలువ (ECV): రూ. 2,53,021/- 2.హైదరాబాద్‌లోని రోడ్లు & భవనాల (ఆర్ & బి) ప్రధాన కార్యాలయ వలయం, సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం ఆవరణలో ఉన్న వాచ్‌మెన్ గృహంలోని దెబ్బతిన్న ఆస్బెస్టాస్ షీట్ల స్థానంలో జీఐ రూఫింగ్ షీట్లను అమర్చుట. అంచనా కాంట్రాక్ట్ విలువ (ECV): రూ. 1,59,383/- ముఖ్యమైన తేదీలు టెండర్ల జారీకి చివరి తేదీ & సమయం: 14-08-2026 మధ్యాహ్నం 03:00 గంటల వరకు టెండర్ల స్వీకరణకు చివరి తేదీ & సమయం: 14-08-2026 మధ్యాహ్నం 03:30 గంటల వరకు బిడ్ల (టెండర్ల) ప్రారంభ తేదీ & సమయం:14-08-2026 సాయంత్రం 04:00 గంటల నుండి
టెండర్లకు సంబంధించిన పూర్తి వివరాలు 05-08-2026 మధ్యాహ్నం 03:00 గంటల నుండి ఈ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్‌లో అందుబాటులో ఉంటాయి.https://tender.telangana.gov.in

కార్యనిర్వాహక ఇంజనీర్ (ఆర్ & బి),
దక్షిణ భవనాల విభాగం, హైదరాబాద్.
DIPR.RO.No.: 7340-PP/CL/ADVT/2026-27 తేదీ. 04-08-2026.

# తిరిగిరాడు సాహిత్య విలువల ప్రతిబింబం

## తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి చేతుల మీదుగా కవితా సంపుటి ఆవిష్కరణ



విజన్ ఆంధ్ర (04) హైదరాబాద్:ప్రముఖ కవి డా. ప్రతాప్ కౌటిళ్య రచించిన తిరిగిరాడు కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం, తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఘనంగా జరిగింది, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి చేతుల మీదుగా ఈ కవితా సంపుటిని ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఈ.పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ పాల్గొని డా.ప్రతాప్ కౌటిళ్యకు అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ. డా. ప్రతాప్ కౌటిళ్య సమకాలీన తెలుగు సాహిత్యంలో తనదైన ముద్ర వేస్తూ, మానవీయ విలువలు, సామాజిక బాధ్యత, సమకాలీన సమస్యలు, తాత్విక ఆలోచనలను తన రచనల్లో ప్రతిబింబిస్తున్నారని ప్రశంసించారు, ఇటీవల ఆయన గౌరవ డాక్టరేట్‌తో పాటు డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జాతీయ పురస్కారం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారం, బి.ఎస్. రాములు స్ఫూర్తి పురస్కారం, శ్రీశ్రీ కళావేదిక సాహితీ కిరీటి జాతీయ పురస్కారం వంటి పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందుకోవడం ఆయన సాహితీ ప్రతిభకు, సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు, తిరిగిరాడు కవితా సంపుటిలోని కవితలు మనిషి జీవితం, అనుబంధాలు, విలువలు, సమాజం పట్ల బాధ్యతను ఆవిష్కరిస్తూ పాఠకులను ఆలోచింప జేసేలా ఉన్నాయని ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అన్నారు, ఈ సంపుటి సాహిత్యా భిమానులను విశేషంగా ఆకట్టుకోవడంతో పాటు తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు, ప్రొఫెసర్ ఈ.పురుషోత్తం, ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ మాట్లాడుతూ, తెలుగు భాషా సాహిత్య వికాసానికి డా. ప్రతాప్ కౌటిళ్య అందిస్తున్న సేవలు అభినందనీయమని, సమాజాన్ని చైతన్యపరిచే సాహిత్యాన్ని అందించడం ద్వారా ఆయన తనదైన గుర్తింపును సాధిస్తున్నారని పేర్కొన్నారు, తిరిగిరాడు కవితా సంపుటి ఆవిష్కరణతో తెలుగు సాహితీ ప్రస్థానంలో మరో ముఖ్యమైన అడుగు పడిందని సాహితీ వర్గాలు అభిప్రాయపడ్డాయి

# ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



గద్వాల ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు, వైద్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు,సదరం,మౌలిక వసతులు తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్య పరికరాలు, మందులు, వైద్యుల సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న లోటుపాట్లను సమగ్రంగా గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలన్నారు. జిల్లా ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న సదరం భవనాన్ని ఆగస్టు 15 నాటికి ప్రారంభించేందుకు అవసరమైన అన్ని సివిల్ పనులను పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి నాణ్యతా ప్రమాణాలతో అందుబాటులోకి తీసుకురావాలన్నారు.సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియలో పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి కొత్త సామాజిక భద్రతా పెన్షన్ల మంజూరు దృష్ట్యా, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సకాలంలో సదరం ధ్రువపత్రాలు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ నకిలీ సర్టిఫికెట్లు జారీ కాకుండా పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలన్నారు. సదరం కేంద్రంలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని,పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. సదరం కేంద్రం నిర్వహణ కోసం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్‌తో పాటు ఒక సీనీని నియమించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని డీఆర్డీఓ అధికారులను ఆదేశించారు. ప్రోగ్రాం అధికారులు సందర్శించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన తనిఖీ నివేదికలను సమర్పించాలని డీఎంహెచ్ఓ ను ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి సేవల ప్రమాణాలను మరింత మెరుగుపర్చాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి,రాజ్ కుమార్, డిఆర్డిఓ ముసాయిదా బేగం, డి.ఏం.హెచ్.ఓ సంధ్య కిరణ్మయి, ఆసుపత్రి సూపరింటెండెంట్ రూప్సీ,పంచాయతీరాజ్ శాఖ ఈఈ ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువును ఆగస్టు 25, 2026 వరకు పొడిగించిన హైకోర్టు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర) తెలంగాణ హైకోర్టు 03 ఆగస్టు 2026న జరిగిన విచారణలో ప్రస్తుతం అమల్లో ఉన్న జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 ఆగస్టు 25 వరకు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఖఔజీఖీ) దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులనుకొనసాగించింది. పిటిషనర్తరఫున్యాయవాది బర్కత్ అలీఖాన్ వాదనలు వినిపించారు .విచారణ సందర్భంగా ప్రతివాదులు ఇప్పటికేపిటిషనర్లలోఎక్కువమందికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసినట్లు కోర్టుకు తెలిపారు. అయితే ఈ వాదనపై పిటిషనర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో,ఇప్పటివరకు జారీ చేసిన అన్ని అక్రిడిటేషన్ కార్డుల పూర్తి వివరాలు మరియు జాబితాను కోర్టుకు సమర్పించాలని న్యాయస్థానం ప్రతివాదులను ఆదేశించింది.తదుపరి విచారణ తేదీ నుంచి కేసులో తుది విచారణ మరియు తుది వాదనలుప్రారంభమవుతాయని కోర్టు స్పష్టం చేసింది. అందుకు ముందు ఇరు పక్షాలు తమ వద్ద ఉన్న అన్ని సంబంధిత పత్రాలు, ఆధారాలను కోర్టు రికార్డులో సమర్పించాలని ఆదేశించింది.ప్రతివాదులు కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో జరిగిన లోపాలను ప్రస్తావిస్తూ, సంఘటనల వారీగా తేదీలతో కూడిన నివేదికను పిటిషనర్ కోర్టులో సమర్పించగా, దానిని న్యాయస్థానం రికార్డులో భాగంగా చేర్చింది.హైకోర్టు ఇచ్చిన ఈ ఉత్తర్వులతో కేసు తుది నిర్ణయం వచ్చే వరకు రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులు తమ వృత్తిపరమైన హక్కులు, ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రవేశం మరియు ప్రభుత్వ గుర్తింపుతో లభించేఇతరసౌకర్యాలనునిరంతరంగావినియోగించుకునేఅవకాశంకల్పించబడిందిఈ కేసు తదుపరి విచారణతో పాటు తుది వాదనల ప్రారంభం కోసం 2026 ఆగస్టు 25కు వాయిదా వేయబడింది.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 4,(విజన్ ఆంధ్ర)పభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం తుంపెల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులు, మూత్రశాలలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాల, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను విద్య అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనంలో రుచికరమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు 100 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతిరోజు విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. పాఠశాలకు గైర్హాజరయ్యే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకొని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో అనేక మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, సుశిక్షితులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించడం జరుగుతుందని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్య బోధన చేయాలని తెలిపారు. విద్యార్థులకు ఈ నెల 15వ తేదీలోగా 2 జతల ఏకరూప దుస్తులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంచిర్యాల లో అంబులెన్స్ సిబ్బంది ఇష్టారాజ్యం

## మృతదేహాన్ని అడ్డుకుని వాగ్వాదానికి దిగిన అంబులెన్సు సిబ్బంది

## అంబులెన్సు లపై అధికారుల చర్యలేవి?

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 04,(విజన్ ఆంధ్ర) మృతదేహం తరలింపుపై అంబులెన్స్ సిబ్బంది వ్యవహరించిన తీరు తీవ్ర వివాదానికి దారితీసింది. ఇంటికి తీసుకెళ్తున్న మృతదేహాన్ని మార్గమధ్యలో అడ్డగించి, తిరిగి ఆస్పత్రికి తీసుకువచ్చి, తమ అంబులెన్స్‌లోనే వెళ్లాలని పట్టుబట్టడం చర్చనీయాంశమైంది.కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న వేళ... మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన ఈ ఘటన బాధితుల ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది.బాధితుల కథనం ప్రకారం.. పట్టణంలోని పి.ఆర్. శంకరయ్య అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న వెలగపూడి నాగభూషణం (65) సోమవారం రాత్రి సుమారు 10.30 గంటలకు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో స్థానికంగా వారికి తెలిసిన అంబులెన్స్‌లో ఆయనను పట్టణంలోని వసుధ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లుగా నిర్ధారించారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శవపరీక్షల అనంతరం మృతదేహాన్ని అప్పగించడంతో కుటుంబసభ్యులు అంబులెన్స్‌లో తీసుకెళ్తుండగా.. ఆస్పత్రి వద్ద ఉండే అంబులెన్స్ సిబ్బంది ఆ వాహనాన్ని అడ్డుకున్నారు.మేం లైన్‌లో ఉన్నాం.. మా అంబులెన్స్‌లోనే డెడ్ బాడీని తీసుకెళ్లాలని తమతో వాగ్వాదానికి దిగారని మృతుని కుటుంబసభ్యులు తెలిపారు. అప్పటికే బయటకు వెళ్లిన తమ వాహనాన్ని బలవంతంగా తిరిగి ఆస్పత్రికి రప్పించారని.. అక్కడి నుంచి తమ అంబులెన్స్‌లో మృతదేహాన్ని తరలించారని పేర్కొన్నారు. ఆ సమయంలో "ఇక్కడ అంబులెన్స్ పాయింట్ మాది.. ఇక్కడ మేమే సీనియర్లం.. మేం చెప్పిందే నడవాలి. మా తర్వాతే మీరు " అంటూ బెదిరింపులకు పాల్పడ్డారని బాధిత కుటుంబసభ్యులు ఆరోపించారు. ఇటువంటి సున్నితమైన సమయంలో ఇలా జరగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.ఓవైపు కుటుంబ పెద్ద మృతి చెందారనే దుఃఖంలో కుటుంబ సభ్యులుంటే మరోవైపు అంబులెన్సు సిబ్బంది వాగ్వాదానికి దిగిన తీరు అందరిని కలవరపెట్టింది..

# విద్యుత్ షాక్ తో మేక మృతి, మరొక మేకకు గాయాలు



కామారెడ్డి బ్యూరో ఆగస్ట్ 4(విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన బైకారి మల్లయ్య కు చెందిన ఆరేపల్లి శివారులో మేకలను మేతకు తీసుక వెళ్ళాడు. ట్రాన్సఫార్మర్ దగ్గర కంచె లేకపోవడంతో పైన వైరు తెగిపడి మేకలపై పడడంతో 15వేల రూపాయలు మేక అక్కడికక్కడే మృతి చెందగా,మరొక మేకకు గాయాలు కాగా వెటర్నరీ డాక్టర్ సిబ్బంది చికిత్స అందిస్తున్నారు. ఆరేపల్లి గ్రామానికి చెందిన బైకారి మల్లయ్య మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ దగ్గర విద్యుత్ వైర్లు తెగిపడి తన మేక పైన విద్యుత్ వైర్లు పడడంతో ఒక మెక మృతి చెందిందని, మరొక మేకకు గాయాలు అయ్యాయని తనకు ప్రాణాప్రాయం చెప్పిందని అన్నారు, జరిగిన నష్టాన్ని విద్యుత్ శాఖ అధికారులు బాధ్యత వహించి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి బ్యూరో ఆగస్ట్ 4(విజన్ఆంధ్ర) జిల్లాలో కొనసాగుతున్న భారీ వర్షాల పరిస్థితుల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని వర్షాల పరిస్థితి, చెరువులు, వాగులు, రహదారులు, వంతెనలు, పాత భవనాలు, లోతట్టు ప్రాంతాల పరిస్థితిని సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చెరువులు, వాగులు, కాలువలు, నీటి ప్రవాహాల వద్దకు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లరాదని సూచించారు. ముఖ్యంగా యువత, పిల్లలు సెల్ఫీలు తీసుకోవడం, ఈత కొట్టడం లేదా ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిని దాటేందుకు ప్రయత్నించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అప్రమత్తంగా ఉంచి, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా పర్యవేక్షించాలని కోరారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న లింగంపేట మండలం లింగంపల్లి గ్రామ సమీపంలోని కేకేవై రహదారిపై కిలోమీటర్ 121/2-4 వద్ద చేపట్టిన పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడంతో ఆ మార్గంలో రాకపోకలు పునరుద్ధరించబడినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని చెరువుల కట్టలు, వంతెనలు, కల్వర్టులు, రహదారులు, పాత భవనాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితులు తలెత్తిన వెంటనే రక్షణ చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండి పొంగిపొర్లుతున్నందున, చెరువు పరివాహక ప్రాంతాలతో పాటు జీఆర్ కాలనీ ప్రజలు మరియు సమీప వార్డుల నివాసితులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అవసరం లేకుండా చెరువు పరిసర ప్రాంతాలకు వెళ్లవద్దని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. జిల్లాలో వర్షాల కారణంగా జరిగిన నష్టాలను కూడా సమీక్షించారు. ఇప్పటివరకు మొత్తం 171 గృహాలు దెబ్బతినగా, వాటిలో 167 గృహాలు పాక్షికంగా, 4 గృహాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అదేవిధంగా 4 చెరువులు దెబ్బతినగా, 32 రహదారులు వివిధ ప్రాంతాల్లో దెబ్బతిన్నట్లు అధికారులు నివేదించారు. నష్టపరిహార అంచనా, పునరుద్ధరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవితేజ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సదాశివపేట, సంగారెడ్డి పట్టణాల్లో వైభవంగా గౌండ్ల కులస్థుల బోనాలు

## -పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు :04(విజన్ ఆంధ్ర )సదాశివపేట, సంగారెడ్డి పట్టణాల్లో గౌండ్ల కులస్థుల బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సదాశివపేట పట్టణంలోని దుర్గమ్మ గుడిని సందర్శించిన నిర్మలా జగ్గారెడ్డి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గౌండ్ల కులస్థులు నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు, కౌన్సిలర్ నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం సంగారెడ్డి పట్టణంలో జరిగిన గౌండ్ల కులస్థుల బోనాల వేడుకలకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించిన ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు, గొర్రె పొట్టేళ్లతో అలంకరించిన ఫలహారం బండి ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ జోగిని అవికా బోనం ఎత్తుకుని ఈ ఉత్సవంలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో గౌండ్ల సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్, నరేందర్ చక్రవర్తి గౌడ్ , సురేందర్ గౌడ్, నక్క నాగరాజు గౌడ్, ఆర్. సుధాకర్ గౌడ్, దుర్గా గౌడ్, భరత్ గౌడ్, ఫని, కిరణ్, శ్రీకాంత్ , మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 04 ( విజన్ ఆంధ్ర ) : జిల్లా అభివృధి కోసము పార్టీల కతీతంగా నా వంతు సహాయసహకారాలు అందిస్తానని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారము మోమిన్ పెట్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశము హాలు నందు జరిగిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ మండల స్థాయి సమావేశాలకు అన్ని శాఖల అధికారులు సరైన, పూర్తి స్థాయి సమాచారం అందించాలని, శాఖల వారిగా సమస్యలు, అవసరమైన పనుల వివరాలను అందిస్తే సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి , ప్రజలు ఫోన్ చేస్తే తప్పని సరిగా స్పందించాలని , ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఎల్లప్పుడూ బాధ్యతగా వ్యవహరించి వాటిని పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ రంగాలకు భారీగా నిధులను మంజూరు చేస్తున్నదని, విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చేందుకు ప్రతి నియోజకవర్గంలో రెండు వందల కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేస్తుందని, ప్రతి మండలంలో ఒక పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, లంచ్ ఏర్పాటుతో పాటుగా గ్రామాల నుండి బస్సుల ద్వారా రవాణా సౌకర్యం కల్పిచాలని, తద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పోరేట్ విద్యను అందించాలనే ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు పనిచేస్తున్నారన్నారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసే విదంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని వర్షాలు కురిసినప్పుడు నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోనికి ఇంకిస్తే భూగర్బ జలాలు పెరుగుతాయన్నారు. దేశంలో కరువు పరిస్థితులు నెలకొంటున్నాయి. అయితే అతివృష్టి లేకపోతే అనావృష్టి. నీటిని పొదుపుగా వాడుకోవడంతో పాటుగా, భూగర్భజలాలు పెంపొందించాలన్నారు. స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా, సోనియా గాంధీ యుపిఏ చైర్మన్ గా ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పనులు లేని కాలంలో కూలీలు వలసలు పోకుండా స్థానికంగానే ఉపాధి కల్పించడానికి పనికి ఆహార పథకాన్ని ప్రారంభించి, దానిని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంగా మార్చారు. ఈ పథకంలో వంద శాతం నిధులను కేంద్ర ప్రభుత్వమే ఇచ్చేది. దీనితో గ్రామాలలో ప్రజలకు ఉపాధి దొరికింది. తదనంతరం గ్రామాలలో మిగిలిన అభివృద్ధి పనులకు విస్తరించారన్నారు. ప్రతి గ్రామం నుండి మండలం వరకు రోడ్లు ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేశారని , ఒక్కో గ్రామానికి ప్రత్యేకంగా కోటి రూపాయలు నిధులు మంజూరు చేసి, 200 యూనిట్లు కరెంటు ఇచ్చి, మహిళలకు ఉచిత బస్సులు ఏర్పాటు చేసి ,డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి, మహిళలను లక్షాదికారులనుచేయాలన్నదే మా లక్ష్యమన్నారు. వికారాబాద్ జిల్లాకు సాగు, తాగునీరు అందించడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రాణహిత చేవెళ్ల, పాలమూరు రంగారెడ్డి పథకాల ద్వారా ప్రయత్నాలు చేశాను. అయితే గత ప్రభుత్వం పదేళ్ళు ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది, పనులు జరుగలేదు. అయితే ప్రస్తుతం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నీళ్ళు దగ్గరి ప్రాంతం వరకు వస్తున్నాయి, మాకు కూడా ఇప్పించాలని కోరగా ముఖ్యమంత్రి సరే అన్నారని , వికారాబాద్ ప్రాంతానికి సాగు, తాగు నీరు ఇచ్చే బాధ్యత నాదేనని ఈ సందర్భంగా అన్నారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిన్తున్న ప్రభుత్వ పథకాలపై సర్పంచులు, వార్డు మెంబర్ లు పూర్తి అవగాహనా కలిగి ఉండాలన్నారు.మండల, గ్రామా పంచాయతి స్థాయి సమావేశాలు నిర్వహించి, ప్రజల సమస్యలపై ద్రుష్టి సారించాలన్నారు. ప్రతి గ్రామ ,మండల స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటింస్తేనే గ్రౌండ్ లెవల్లో సమస్యలు తెలుసు కోవచ్చాన్నారు. ఎలినినో వల్ల రైతులు పంట నష్ట పోకుండా కూరగాయలు, ఆయిల్ ఫార్మ్ పంటల పై ద్రుష్టి సారించేలా రైతులకు అవగాహనా కలిపించాలన్నారు. గ్రామం లో మంచినీటి సమస్య, విద్యుత్, పాత బిల్డింగ్ లు, ఆరోగ్యము పై ఉన్న సమస్యలు తెలుసుకొని , అధికారులు అందుబాటులో ఉండి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశములో మార్కెట్ కమిటి చైర్మెన్ మహేందర్ రెడ్డి, జాడ్ పి సి ఇ ఓ సుధీర్, తహసిల్దార్ మున్నేర్ అహమ్మద్,సర్పంచులు, వార్డ్ మెంబర్లు, పంచాయతి సెక్రటరీ లు గ్రామ, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు.తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా తాత్కాలిక వంతెన పునరుద్ధరణ పనులను వేగంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం లింగంపల్లి కుర్దు గ్రామం వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న తాత్కాలిక వంతెన పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వంతెన పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. పనుల నిర్వహణలో నాణ్యతకు ఎలాంటి రాజీ పడకూడదని, భవిష్యత్తులో కూడా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బలమైన నిర్మాణ ప్రమాణాలను పాటించాలని సూచించారు. వంతెన మరమ్మతు పనులు పూర్తయ్యే వరకు గ్రామస్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు, అవసరమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని రెవెన్యూ, పోలీసు మరియు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్, రాజేశ్ చంద్ర ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆగు ఆలోచించు నిజం నిర్ధారించు

### సురక్ష కా తిరంగా“ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం బ్యూరో ఆగస్టు 05(విజన్ ఆంధ్ర)తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో స్వాతంత్ర్య మాసం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న “సురక్ష కా తిరంగా సైబర్ స్వతంత్ర తెలంగాణ“ సైబర్ అవగాహన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఆగస్టు నెల మొత్తం జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా స్టాక్ ఇన్వెస్ట్మెంట్, బిజినెస్ ఇన్వెస్ట్మెంట్ పేరుతో జరుగుతున్న ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. “ఆగు ఆలోచించు నిజం నిర్ధారించు, సైబర్ భద్రత పెంచు“ అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. జాతీయ సైబర్ జాగృక్తా దివస్ సందర్భంగా ఆగస్టు 5 నుంచి పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు తదితర వేదికలపై నెలపాటు సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ అవగాహన కలిగిన, సైబర్ సురక్షితమైన, సైబర్ స్వతంత్ర తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, సైబర్ సెల్ సీఐ జితేందర్, ఎస్‌బీ–2 ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, సైబర్ సెల్ ఎస్ఐ జుబేదా బేగం, సైబర్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### .జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3,( విజన్ ఆంధ్ర)ఈ నెల 9వ తేదీన జరగనున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టి ఆదివాసి గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, అధికారులతో కలిసి ఈ నెల 9వ తేదీన నిర్వహించే ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, 9 తెగల ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, రాయి సెంటర్ మెడీలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలలో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. వేడుకలలో ఆదివాసీ 9 తెగల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. వేడుకలలో పాల్గొనే వారికి త్రాగునీరు, భోజన వసతి ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను గిరిజన ఆదివాసీ సంఘాల నాయకులు ఐకమత్యంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. వేడుకల నిర్వహణకు తన వంతు సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ, ఆదివాసి సంఘాల ప్రతినిధులు సిడాం అర్జు, బుర్స పోచయ్య, కుర్సింగ మోతిరామ్, మడావి నర్సింగ్ రావు, చాహకటి దస్రు, కొడప విశ్వేశ్వర్, 9 తెగల ఆదివాసి సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆగస్టు 7న ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

### చేనేత వస్త్రాల వినియోగంతో చేనేత కార్మికులకు అండగా నిలుద్దాం

### సహాయ సంచాలకులు,చేనేత జౌళి శాఖ అధికారి ఇందిర

గద్వాల ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర బ్యూరో)జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా 2026 ఆగస్టు 7వ తేదీ శుక్రవారం ఉదయం 10.00 గంటలకు గద్వాల పట్టణంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు సహాయ సంచాలకులు,చేనేత, జౌళి శాఖ అధికారి ఇందిర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఆవిష్కరించి చేనేత నడకను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూచేనేత వస్త్రాల వినియోగం,చేనేత కళల పరిరక్షణ,చేనేత వారసత్వ సంపదను భావితరాలకు అందించాల్సిన అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. చేనేత వస్త్రాల కొనుగోలు , వినియోగం ద్వారా చేనేత కార్మికులకు ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుందని, సహజ నారతో తయారయ్యే చేనేత వస్త్రాలు చర్మానికి మేలు చేయడమే కాకుండా ఆరోగ్య రక్షణతో పాటు హుందాతనాన్ని ప్రతిబింబిస్తాయని ప్రజలు విస్తృతంగా చేనేత వస్త్రాలను వినియోగించాలని పిలుపునిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగం ˙ భవిష్యత్ అవకాశాలు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం తదితర పోటీలలో విజేతలైన విద్యార్థులకు ఈ కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయనున్నారు. కావున,జోగులాంబ గద్వాల జిల్లాలోని అన్ని చేనేత,ఉన్ని, సిల్క్ సహకార సంఘాల అధ్యక్షులు, చేనేత కార్మికులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సహాయ సంచాలకులు ఇందిర కోరారు.

## సైబర్ నేరాలపై ప్రజల్లో చైతన్యం నింపిన ఏఎస్ఐ పాండయ్య



చారకొండ,ఆగస్టు 04(విజన్ ఆంధ్ర) మండలంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ పాండయ్య మాట్లాడుతూ, ఆన్‌లైన్ మోసాలు,నకిలీ లింకులు,ఓటీపీలు,బ్యాంకు ఖాతాలకు సంబంధించిన వ్యక్తిగత వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని ప్రజలకు సూచించారు. సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని,సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తిరుమలరావు,పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చిన్నారుల భద్రతసంక్షేమమే లక్ష్యం

### చిన్నారుల సంక్షేమం, రక్షణకు సంబంధించిన పథకాలపై అవగాహన

### జిల్లా జాతీయ న్యాయ సేవా సంస్థ

కేటి దొడ్డి ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర)జాతీయ న్యాయ సేవా సంస్థ (ఎన్ఏఎల్ఎస్ఏ) అమలు చేస్తున్న చిన్నారుల సంక్షేమం , రక్షణకు సంబంధించిన పథకాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవా సంస్థ, ఆధ్వర్యంలో మంగళవారం కేటీదొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ బి. శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ అధికారి సునంద ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు. వారు చిన్నారులకు చట్టం కల్పించిన హక్కులు, నల్సా ద్వారా అందించే ఉచిత న్యాయ సహాయం, పోక్సో చట్టం ˙2012 (ఫోక్సో యాక్ట్ ), బాల్య వివాహాల నిషేధ చట్టం ˙2006, బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం, విద్యా హక్కు చట్టం ˙2009 , జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం ˙2015, సైబర్ భద్రతతో పాటు చిన్నారుల రక్షణకు సంబంధించిన ఇతర చట్టాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్నారులు ఎలాంటి వేధింపులు, దుర్వినియోగం లేదా హింసకు గురైన వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించాలని, అలాగే ఉచిత న్యాయ సహాయం అవసరమైన ప్రతి ఒక్కరూ జాతీయ న్యాయ సేవా సంస్థ టోల్ ఫ్రీ నంబర్ ˙ 15100కు కాల్ చేసి న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. ప్రతి చిన్నారికి సురక్షితమైన వాతావరణంలో జీవించే హక్కు, విద్యను అభ్యసించే హక్కు, హింస, దుర్వినియోగం నుండి రక్షణ పొందే హక్కును భారత రాజ్యాంగం, వివిధ బాలల సంక్షేమ చట్టాలు కల్పించాయని వివరించారు. విద్యార్థులు సోషల్ మీడియా, ఇంటర్నెట్‌ను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డిసిపిఓ) నరసింహ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ జి. రఘు రామి రెడ్డి, సీడబ్ల్యూసీ (సిడబ్యాసి) కౌన్సిలర్ సురేష్, చైల్డ్‌లైన్ విభాగం ప్రతినిధి నవీన్, ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధి హనిమిరెడ్డి, భరోసా కేంద్రం ప్రతినిధి శ్వేత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డలకు శ్రేయస్కరం

### మహేశ్వరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జిజిహెచ్) ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్




ఎల్బీనగర్, ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర): తల్లిపాలే బిడ్డలకు శ్రేయస్కరం రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, మహేశ్వరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జిజిహెచ్) ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని మహేశ్వరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వివిధ అవగాహన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రికి వచ్చే బాలింతల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన ‘తల్లిపాల గది‘ని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. నాగేందర్ ఆవిష్కరించారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు వైద్యులు, సిబ్బందితో కలిసి ఆసుపత్రి ఆవరణ నుంచి భారీ అవగాహన ర్యాలీని నిర్వహించారు. సూపరింటెండెంట్ డాక్టర్ బి. నాగేందర్, శిశువైద్య విభాగాధిపతి డాక్టర్ అనితల సమర్థ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ బి. నాగేందర్ మాట్లాడుతూ.. “శిశువు పుట్టిన మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలి. ఇది బిడ్డలో రోగనిరోధక శక్తిని గణనీయంగా పెంచి, వివిధ వ్యాధుల నుంచి కాపాడుతుంది“ అని స్పష్టం చేశారు. శిశువైద్య విభాగాధిపతి డాక్టర్ అనిత మాట్లాడుతూ.. “తల్లిపాలు బిడ్డ ఎదుగుదలకు కావలసిన సంపూర్ణ పోషకాలను అందిస్తాయి. రెండు సంవత్సరాల వయస్సు వరకు తల్లిపాలతో పాటు తగిన పూరక ఆహారం అందించడం ఎంతో అవసరం“ అని సూచించారు. సమాజంలో స్తన్యపానంపై ఉన్న పలు అపోహలను తొలగించి, ప్రతి తల్లిని ప్రోత్సహించడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. అవగాహన ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది “తల్లిపాలు – బిడ్డలకు అమృతం“ అనే నినాదాలు చేస్తూ ప్లకార్డులతో ప్రదర్శన మానసిక చేపట్టారు. స్తన్యపానం వల్ల తల్లి, బిడ్డలకు కలిగే శారీరక, ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జీఎమ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమాశంకర్, సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ దామోదర్, పీడియాట్రిక్ విభాగం వైద్యులు, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, స్టాఫ్ నర్సులు, నర్సింగ్ విద్యార్థులు, ఏఎన్ఎమ్లు, ఆశా వర్కర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని సూపరింటెండెంట్ అభినందించారు.

## ఈవీఎం గోడౌన్ భద్రతపై కలెక్టర్ అంకిత్ ప్రత్యేక తనిఖీ



కొత్తగూడెం బ్యూరో, ఆగస్టు 05(విజన్ ఆంధ్ర)ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన ఈవీఎంల భద్రతపై ఎలాంటి రాజీ ఉండరాదని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. మంగళవారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్‌ను ఆమె క్షుణ్ణంగా తనిఖీ చేసి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలో ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి నెలా క్రమం తప్పకుండా గోడౌన్లను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంలు, వీవీ ప్యాట్ల భద్రత అత్యంత కీలకమని, అన్ని భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తనిఖీలో భాగంగా ఈవీఎంలు, వీవీ ప్యాట్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, అనంతరం సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించి కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థ, విద్యుత్ బ్యాకప్, భద్రతా పర్యవేక్షణ ఏర్పాట్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గోడౌన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భద్రతా ప్రమాణాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ గోడౌన్‌లోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ ఏవైనా లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఈవీఎం గోడౌన్ తనిఖీ రిజిస్టర్లను పరిశీలించి కలెక్టర్ సంతకం చేశారు. ఈ తనిఖీలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి

### రాష్ట్ర బిజెపి కోకన్వీనర్ కట్టా సుధాకర్ రెడ్డి



గద్వాల ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర బ్యూరో)భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న హర్ ఘర్ తిరంగా ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం గద్వాల పట్టణ కేంద్రంలో జిల్లా బిజెపి కార్యాలయంలో (డికె.బంగ్లా) సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హర్ ఘర్ తీరంగా రాష్ట్ర కోకన్వీనర్ కట్టా సుధాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూభారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ పిలుపు మేరకు ఆగస్టు 11 నుండి 13వ తేదీ వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడేలా ప్రతి బూత్ స్థాయి కార్యకర్త నుంచి జాతీయ స్థాయి నాయకుల వరకు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం దేశభక్తిని, జాతీయ ఐక్యతను ప్రతి ఇంటికి చేర్చే మహత్తర ఉద్యమమని, ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా ఈనెల 6 ,7 తేదీలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం మండలానికి ఒక ఇన్చార్జ్ నియమించి 8,9తేదీలలో సమావేశం ఏర్పాటు చేయాలని అన్నారు. 12,13 తేదీలలో ప్రతి ఇంటిపై రాష్ట్రంలోని ప్రతి కార్యకర్త ఇంటిపై ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సంస్థలు జాతీయ జెండా ఎగరవేలని అన్నారు. అనంతరం జాతీయ జెండా ఎగరవేసిన ఫొటోలను సరళ యాప్ లో, నమో యాప్ లో, అప్లోడ్ చేసి సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా 14వ తేదీన పాఠశాలలు, కళాశాలలు, బార్ అసోసియేషన్ లో జాతీయ పతాకాల పంపిణీ అనంతరం జిల్లా కేంద్రంలోని భారీ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ బాపురెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లు రవి కుమార్ ఎక్బోటే, శ్యామ్ రావ్, కేకే. రెడ్డి, జిల్లా హర్ ఘర్ తీరంగ కన్వీనర్ మీర్జాపురం వెంకటేశ్వర రెడ్డి ,కో కన్వీనర్ సమత మధు గౌడ్, ఉపాధ్యక్షులు బలిగేరా నల్లా రెడ్డి,సంజీవ రెడ్డి,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాసు, అల్లంపూర్ పోటీ చేసిన అభ్యర్థి రాజగోపాల్, జిల్లా కార్యదర్శి స్వప్న, మాంజుల తదితరులు హాజరయ్యారు.

## అనమలిస్ జాబితాలోని వివరాలు సరి చేయాలి

### జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 4, (విజన్ ఆంధ్ర)ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో అనమలిస్ జాబితాలో గల పేర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను సరి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వర్ రావు, చెన్నూరి కిష్టయ్య లతో కలిసి మండలాల తహసిల్దార్లు, సూపర్ వైజర్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఓటరు నింపిన ఎన్యుమరేషన్ ఫారాలలోని వివరాలను బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు సరి చూసుకోవాలని తెలిపారు. పుట్టిన తేదీ లేకపోవడం, వ్యత్యాసాలు, లింగ వివరాలలో పొరపాట్లు, సంతకాలలో లోపాలు వంటి అనమలిస్ లోపాలను సరి చేయాలని, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లతో నిర్వహించిన సమావేశపు మినిట్స్ ను బూత్ స్థాయి ఏజెంట్ల సంతకాలతో సిద్ధం చేసి వెబ్ సైట్ లో నమోదు చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, 85 సంవత్సరాలు ఆపై వయసు గల ఓటర్లకు సంబంధించిన వ్యత్యాసాలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని తెలిపారు. కుటుంబ సభ్యుల ధ్రువపత్రం జారీలో వేగం పెంచాలని, సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయి పరిశీలన చేసి నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, సూపర్ వైజర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### .జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 4,( విజన్ ఆంధ్ర)ఈ నెల 9వ తేదీన జరగనున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టి ఆదివాసి గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, అధికారులతో కలిసి ఈ నెల 9వ తేదీన నిర్వహించే ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, 9 తెగల ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, రాయి సెంటర్ మెడీలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలలో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. వేడుకలలో ఆదివాసీ 9 తెగల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. వేడుకలలో పాల్గొనే వారికి త్రాగునీరు, భోజన వసతి ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను గిరిజన ఆదివాసీ సంఘాల నాయకులు ఐకమత్యంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. వేడుకల నిర్వహణకు తన వంతు సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ, ఆదివాసి సంఘాల ప్రతినిధులు సిడాం అర్జు, బుర్స పోచయ్య, కుర్సింగ మోతిరామ్, మడావి నర్సింగ్ రావు, చాహకటి దస్రు, కొడప విశ్వేశ్వర్, 9 తెగల ఆదివాసి సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి బిడ్డకు తల్లిపాలు అమృతం

### పెబ్బేరు మండల సిడిపిఓ షేక్ సానేహా



పెబ్బేరు ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర ): పెబ్బేరు మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను టీచర్స్ ఘనంగా నిర్వహించారు. తల్లిపాల వారోత్సవ కార్యక్రమానికి మండల సిడిపిఓ షేక్ సానేహా పాల్గొని ప్రసంగించారు. పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు అమృతం లాంటివని స్పష్టం చేశారు. ఆరు మాసాల వరకు క్రమం తప్పకుండా బిడ్డకు పాలు ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు బిడ్డకు స్వచ్ఛమైన మని అందుకోసమే పుట్టిన ప్రతి పాపకు పాలు పట్టించాలని అన్నారు. ఆరు మాసాల అనంతరం ఆనంద్ అదన పాలు తల్లిపాలతో పాటు పట్టించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ నిర్మల, స్వర్ణలత స్వరూపారని, ఉమామహేశ్వరి, రాధమ్మ, వెంకటమ్మ, ప్రవలిక, గ్రామ ప్రజలు మాధవి, పావని, ఫరీదా ఫారిడా, సుజాత, సావిత్రి, విజయలక్ష్మి, పుష్పలత, తులసి తదితరులు

## శ్రీ దివ్య బ్యూటీ పార్లర్ & ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు 'తెలంగాణ గ్లోబల్ ఎలైట్ బిజినెస్ అవార్డు'

మల్కాజిగిరి, ఆగస్ట్ 4, (విజన్ ఆంధ్ర):మల్కాజిగిరిలో గత 25 సంవత్సరాలుగా బ్యూటీ సర్వీసెస్‌తో పాటు శిక్షణ రంగంలో విశేష సేవలం దిస్తున్న శ్రీ దివ్య బ్యూటీ పార్లర్ & ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ యజమాని సంతోషి ఇనాని ప్రతిష్ఠాత్మక తెలంగాణ గ్లోబల్ ఎలైట్ బిజినెస్ అవార్డు 2026"ను అందుకున్నారు. ప్రైమ్ టైకూన్ మీడియా & టెక్ ఎల్ ఎల్ పీ ఆధ్వర్యంలో అందజేసిన ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని సంతోషి ఇనాని అందుకున్నారు. బ్యూటీ సర్వీసెస్ & శిక్షణ రంగంలో ఆమె అందిస్తున్న దీర్ఘకాలిక సేవలకు, నాణ్య తకు, వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడంలో చేస్తున్న కృషికి గుర్తింపుగా ఆమెక ఈ అవార్డు లభించిందిమల్కాజిగిరిలో గత 25 సంవత్సరాలుగా బ్యూటీ కేర్, గ్రూమింగ్, మేకప్, ఇతర సౌందర్య సేవలను అందించడంతో పాటు, ఈ రంగంలో ఆసక్తి ఉన్న వారికి వృత్తిపరమైన శిక్షణ అందిస్తూ శ్రీ దివ్య బ్యూటీ పార్లర్ & ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రత్యేక గుర్తింపు పొందింది. ఇప్పటి వరకు 1,000 మందికి పైగా విద్యార్థులకు శిక్షణ అందించామని సంతోషి ఇనాని తెలిపారు. వారికి కేవలం శిక్షణ ఇవ్వడమే కాకుండా, బ్యూటీ, వెల్‌నెస్ రంగంలో తమ కెరీర్‌ను నిర్మించు కునేందుకు అవసరమైన నైపుణ్యాలు, ఆత్మ విశ్వాసం,



వృత్తిపరమైన అవగాహనను కల్పిస్తు న్నారు. ఆమె వద్ద శిక్షణ పొందిన పలువురు విద్యార్థులు ప్రస్తుతం దేశంలోని ప్రముఖ స్పాలు, బ్యూటీ పార్లర్లు, వెల్‌నెస్ సెంటర్లు తదితర సంస్థల్లో పని చేస్తున్నారు. అంతే కాకుండా, ఈమె వద్ద శిక్షణ పొందిన కొందరు విద్యార్థులు స్వయంగా బ్యూటీ పార్లర్లు, బ్యూటీ/వెల్‌నెస్ వ్యాపారాలను స్థాపించి, దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాల్లో కూడా విజయ వంతంగా తమ కెరీర్‌ను కొనసాగిస్తున్నారు. ఈ విధంగా, అనేక మందికి ఉపాధి అవకాశాలను అందించడంతో పాటు, స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడానికి సంతోషి ఇనాని ఎనలేని ప్రోత్సాహం అందిస్తున్నారు. బ్యూటీ రంగాన్ని కేవలం సౌందర్య సేవలకే పరిమితం చేయకుండా, నైపుణ్యాభి వృద్ధి, ఉపాధి, స్వయం ఉపాధి, మహిళా సాధికారతకు ఒక వేదికగా తీర్చిదిద్దడంలో ఆమె చేస్తున్న కృషి ప్రశంసనీ యమని ఈ సందర్భంగా పలువురు అభినందిం చారు. ప్రస్తుత కాలంలో బ్యూటీ, వెల్‌నెస్ పరిశ్రమ లో నైపుణ్యం కలిగిన నిపుణులకు పెరుగుతున్న అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, నాణ్యమైన శిక్షణ అందించడం ద్వారా మరి కొంత మంది యువత తమ భవిష్యత్తును ఈ రంగంలో నిర్మించుకునేలా చేయడమే తన లక్ష్యమని సంతోషి ఇనాని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీదివ్య బ్యూటీ పార్లర్ & ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ కుటుంబ సభ్యులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు, స్థానికులు సంతోషి ఇనానికి హృదయపూర్వక అభినందనలు తెలియ జేస్తూ, ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తను చేసిన సేవలకు లభించిన ఈ అవార్డు, ఆమె వృత్తిపర మైన ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందనడంలో అతిశయోక్తి ఏమీ లేదు.

## సెప్టెంబర్ 1న 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయ వంతం చేయండి

### కే.రవిచంద్రన్

అల్వాల్, ఆగస్ట్ 4, (విజన్ ఆంధ్ర):సెప్టెంబర్ 1వ తేదీన తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిఏఐటీయూసీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కే.రవిచంద్రన్ పిలుపునిచ్చారు. సిపిఐ అల్వాల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ మంగళవారం అల్వాల్ కార్యాలయంలో గోడ పత్రికను ఆయనను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జంతర్ మంతర్ లో జరిగే నిరసన కార్యక్రమానికి లక్షలాది మంది పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. అలాగే ఆగస్టు 6 నుండి 14 వరకు జరిగే పాదయాత్రను విజయవంతం చేయాల న్నారు. ప్రజలు అనునిత్యం ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరించాలని కోరారు. నిరుపేదలకు ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, నిత్యవసర వస్తువులను ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలన్నారు. ప్రతి యువకుడికి ఉ ద్యోగం కల్పించాలని, మహిళా రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలని, పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని కోరారు. కార్మికుల హక్కులను పరి రక్షించాలని, దళిత ఆదివాసులపై ఆకృత్యా లను దాడులను నిలిపి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ పట్టణ



కార్యదర్శి అమరా వతి బాబు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు సల్మాన్ భాయ్, అల్వాల్ మండల అధ్యక్షులు బి.నరేందర్, బి కే ఎమ్ యు జిల్లా అధ్యక్షుడు జంగయ్య, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి తులసి, యాప్రాల్ శాఖ కార్యదర్శి వై వెంకటేష్, సహాయ కార్య దర్శి గణేష్, అస్మంపేట్ కార్యదర్శి ఎండి అక్రమ్, భరత్ నగర్ శాఖ కార్యదర్శి ఈ.సదానంద, బర్షాపేట్ శాఖ కార్యదర్శి ఆర్. కోమల,లోతుకుంట శాఖ కార్యదర్శి ఏ.స్వామి, నాయకులు ఆర్.నర్సింగ్, ఏ.లక్ష్మి, పి.నరసమ్మ, పి. మహేష్ తదితరులు పాల్గొన్నారు

## మైనార్టీ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

### ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి జబ్బార్

కొత్తకోట ఆగస్టు 04(విజన్ ఆంధ్ర):కొత్తకోట. అమడబాకుల దగ్గర కొనసాగుతున్న మైనార్టీ జూనియర్ కళాశాల విద్యార్థులకు కొత్తకోటలోని ఉర్దూ మీడియం హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలని ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి జబ్బార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం నాడు ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో అమ్ముడబాకుల దగ్గర కొనసాగుతున్న మైనార్టీ జూనియర్ కళాశాల దగ్గరికి వెళ్లి సర్వేనిర్వహించడం జరిగింది. కళాశాలలో ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు మొత్తం 104 మంది విద్యను అభ్యసిస్తున్నారు కళాశాలలో మూత్రశాలలో కాంపౌండ్ వాల్ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు అదేవిధంగా విద్యార్థులు నిద్రిస్తున్న హాల్లో కిటికీలకు డోర్ లేకపోవడంతో వర్షం నీరు హాల్లోకి రావడం ద్వారా రాత్రిపూట భయాందోళనకు గురై నిద్రకు నోచుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని వారు చెప్పారు కరెంటు ఉన్న ఫ్యాన్లు తిరిగావు కరెంటు వేస్తే హాల్ మొత్తం గోడలకు కరెంటు షాక్ రావడం జరుగుతుంది విద్యార్థులు ప్రమాదంలో పడతారని వెంటనే అధికారులు ప్రైవేటు భవనం ఇక్కడి నుండి తరలించి అన్ని సౌకర్యాలు కలిగిన భవనాన్ని తీసుకొని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు కొత్తకోటలోని ఉర్దూ మీడియం



హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులు 116 మంది విద్యను అభ్యసిస్తుండగా ఇక్కడ ప్లే గ్రౌండ్ లేక ఇరుకు గదుల్లోనే చదువుకుంటున్నారని వర్షం వస్తే పాఠశాల ఆవరణలో నిలిచిపోతున్నాయని మంచినీటి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పాల్ అవుతున్నారని వారు చెప్పారు వెంటనే ప్రభుత్వం మైనార్టీ కళాశాలకు ప్రభుత్వ భవనాలను నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అవాజ్ జిల్లా కార్యదర్శి ఎం డి ఖజా ఎస్సీ ఎస్టి రాష్ట్ర మాజీ విజిలెన్స్ కమిటీ మెంబర్ సామాజిక కార్యకర్త గంధం నాగరాజు అవాజ్ పెబ్బేరు మండల అధ్యక్షులు అబ్దుల్ హుస్సేన్ సిఐటియు జిల్లా కోశాధికారి బొబ్బిలి నిక్సన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నైట్ వాచ్‌మెన్ కుటుంబానికి ఆర్థిక సాయం

ంపెబ్బేరు ఆగస్టు 4 ( విజన్ ఆంధ్ర ):పెబ్బేరు మున్సిపల్ పట్టణంలోని 11వ వార్డులో నివసిస్తున్న ముజీబ్ (నైట్ వాచ్‌మెన్) మృతి చెందడం పట్ల స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ముజీబ్ గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో నైట్ వాచ్‌మెన్‌గా తన సేవలను అందిస్తున్నారు.ంవిధి నిర్వహణలో భాగంగా సోమవారం రాత్రి , మంగళవారం ఉదయం ప్రభుత్వ హాస్పిటల్ లోనే ఆయనకు గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న మండల వైద్యాధికారి డాక్టర్ రాకేష్ రెడ్డి, వైద్య సిబ్బంది, అలాగే గతంలో ఇక్కడ పనిచేసిన వైద్యులు ముజీబ్ నివాసానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ంఈ సందర్భంగా వైద్య సిబ్బంది, పూర్వవైద్యులు స్వచ్ఛందంగా సేకరించిన రూ. 36,000/- రూపాయలు (నగదు) ఆర్థిక సాయాన్ని ముజీబ్ కుటుంబానికి అందజేశారు.ంఈ సందర్భంగా డాక్టర్ రాకేష్ రెడ్డి మాట్లాడుతూ... "ముజీబ్ ఆసుపత్రికి అందించిన సేవలు మరువలేనివి. ఆయనది చాలా పేద



కుటుంబం. నిరుపేద కుటుంబంలో సంపాదించే వ్యక్తి చనిపోవడం తీరని లోటు. ప్రభుత్వం కూడా స్పందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలి" అని కోరారు.ంఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాకేష్ రెడ్డితో పాటు ఆసుపత్రి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

## శిశు పోషణ సమతుల్యత ఆహారంపై అవగాహన సదస్సు



అచ్చంపేట ఆగస్టు 4 ( విజన్ ఆంధ్ర) ప్రాథమిక ఆరోగ్య కేంద్రము బల్మూరులో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ తార సింగ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆశా డే సమీక్షా సమావేశం ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాడాక్టర్ తార సింగ్ మాట్లాడుతూ ఆగస్టు ఒకటి నుండి 8 వరకు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల ప్రాధాన్యత ,శిశు పోషణ ,సమతుల్య ఆహారంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి ఆశ కూడా గర్భవతులను పరీక్షల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు. వర్షాకాల పరిస్థితుల దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ విష్ణు ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాసులు సూపర్వైజర్ వెంకటమ్మ, ఎమ్ఎల్ హెచ్ పి ఎస్, ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్, ఆశా లు సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు ప్రకృతి ప్రసాదించిన తొలి ఆహారం,

### - సిడిపిఓ.రాజేశ్వరి

గద్వాల ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర బ్యూరో)గద్వాల పట్టణంలోని చింతల్‌పేట సెక్టార్ పరిధిలోని దాదర్‌పలి5,3 అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నప్రాశన కార్యక్రమం, ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రాజేశ్వరి మాట్లాడుతూ, తల్లిపాలే శిశువుకు ప్రకృతి ప్రసాదించిన తొలి ఆహారం, తొలి టీకా అని అన్నారు. పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించడం, మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువులకు రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సూపర్వైజర్ వాహిని మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న సేవలను ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం తల్లిపాల ప్రాధాన్యంపై ప్రతి తల్లి అవగాహన కలిగి ఉ ండాలని అన్నారు. 2వ వార్డు కౌన్సిలర్ లక్ష్మి నరసమ్మ మాట్లాడుతూ, తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు



ప్రతి అర్హత కుటుంబానికి చేరేలా కృషి చేయాలని అన్నారు. తల్లిపాల వారోత్సవాల ద్వారా సమాజంలో అవగాహన పెంపొందడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. 3వ వార్డ్ కౌన్సిలర్ నాగులు యాదవ్ మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతి కుటుంబం గుర్తించాలని, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నవీన, అంగన్‌వాడీ టీచర్లు రాధిక, నాగశేషమ్మ, హెల్పర్ పావని, ఆశ వర్కర్లు హేమలత, సుజాత, చిట్టెమ్మ, శ్యామల, నర్సమ్మ, సౌజన్య, సురేఖ, గర్భిణీలు, బాలింతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు సంపూర్ణ పోషణ... జూపల్లిలో అవగాహన కార్యక్రమం

చారకొండ,ఆగస్టు04(విజన్ ఆంధ్ర)మండలంలోని జూపల్లి అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బాలింతలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత,నవజాత శిశువులకు తల్లిపాలు అందించడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు,తొలి ఆరు నెలల పాటు తల్లిపాలే ఉత్తమ ఆహారమని వివరించారు. అలాగే తల్లిపాల ద్వారా శిశువులలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని,తల్లి ఆరోగ్యానికీ తల్లిపాలు ఇవ్వడం ఎంతో మేలు చేస్తుందని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనూష జగపతి మాట్లాడుతూ, ప్రతి తల్లి తన బిడ్డకు పుట్టిన వెంటనే తల్లిపాలు అందించాలని,ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో తల్లిపాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. అనంతరం బాలింతలకు పోషకాహారం,పరిశుభ్రత,శిశు సంరక్షణపై కూడా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నారాయణమ్మ, కృష్ణమ్మ,సుధామణి,ఆశా కార్యకర్తలు,గ్రామ



మహిళలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో బాలింతలకు తల్లిపాలపై ఉన్న అపోహలను నివృత్తి చేస్తూ పలు సూచనలు అందించారు

## మండల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం

### పలు గ్రామాలలో కరెంట్ పోల్స్ సమస్యలు
### విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని సర్పంచుల ఆవేదన
### వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారు లకు ఎమ్మెల్యే సూచన

జన్నారం, ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర) : జన్నారం మండలంలోని గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలపైమంగళవారం రోజున మండలకేంద్రంలోని ఎంపీడీ ఓ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్ష స మావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖానా పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బోజు పటేల్ పాల్గొని గ్రామాలలో వున్న సమస్యలను ఆయా గ్రా మాల సర్పంచులను అడిగి తెలుసుకొని ఆయా శాఖల అధికారులతో మాట్లాడారు. సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని అధికారులను ఆదేశిం చారు. ఈ సందర్భంగా జన్నారం అజ్మీరా కళావతి నందు నాయక్ గ్రామంలో కరెంట్ సమస్య వుందని కరెంట్ పోల్స్ కావాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం కామన్ పల్లి సర్పంచి పేరం శ్రీనివాస్ కామన్ పల్లి గ్రామంలో ఇరిగేషన్ శాఖకు సంబందించిన 30 ఎకరాల భూమిని కొందరు ఆక్ర మించుకొని అనుభవిస్తున్నారని అధికారులు ప ట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే ద్రుష్టికి తీసుకువ చ్చారు. రేండ్లగూడ సర్పంచ్ అల్లం మాదవి మా ట్లాడుతూ రేండ్లగూడ గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద ఉన్నటువంటి ట్రాన్స్ పార్మర్ ప్రమాదకరంగా ఉందని దానిని తొలగించాలని కోరారు. అదేవిధం గా కిష్టాపూర్ గ్రామంలో ఉన్నటువంటి నర్సరిని ప ట్టా చేసుకుని అనుభవిస్తున్న వారిపై చర్యలు తీసు కోవాలని ఎస్సి కాలనిలో నీటి సమస్య వుందని అక్కడ మంజూరు అయిన బోర్ వెల్ ను కావాలని కొందరు వేయకుండా చేశారని కాలని వసూలు నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ వాసాల నరేష్ ఎమ్మెల్యేకు తెలిపారు. రోటిగూడ గ్రామంలో ఉన్నటువంటి బండొర్రెపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలని చిన్న వర్షానికే రోడ్డుపై వరద ప్రవహి స్తుందని




గ్రామంలో భూకబ్జాలు జరుగుతన్నాయని గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో స్థానికులు పనిచేసేలా చూడాలని గీతానగర్ లో ఉన్నటువం టి స్కూల్ బిల్డింగ్ పూర్తి కాకా విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని బిల్డింగ్ పూర్తయ్యేల చూడాలని ఆ గ్రామ సర్పంఛ్ గోపాల్ ఎమ్మెల్యే ద్రుష్టికి తీసుకువచ్చారు. కొత్తపేట, కవ్వాల, ఇంద నపల్లి, చింతగూడ , వెంకటాపూర్ సర్పంచులు, దినేష్, సక్రునాయక్, శంకర్, సుమలత, రాజకుమా ర్ మాట్లాడుతూ గ్రామాలలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని విద్యుత్ అధికారులు పట్టిం చుకోవడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చా రు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ అధికారులు వెంటనే కరెంట్ పోల్స్ సమస్యలను పరిష్కరించాలని ఏ గ్రామములో నైనా ఇనుప కరెంట్ పోల్స్ ను తొలగించాలని ఏదైనాఅవసరం వుంటే తన దృష్టికి తీసుకవస్తే పై అధికారులతో మాట్లాడుతా అని తెలిపారు. ఆటవీశాఖ ఉద్యో గులు ఇసుక విషయంలో ఆత్యుత్సాహం ప్రదర్శి స్టున్నారని చూసి చూడనట్లుగా వ్యవరించాలని అనడంతో జన్నారం ఫారెస్ట్ రేంజి అధికారి బాబా ఖాదర్ వలీ సమాధానం ఇస్తూ, టైగర్ జోన్ లో ఏకో సెన్సిటీవ్ జోన్ పరిధిని 10 నుంచి ఒక కిలోమీటర్ కు తగ్గించాలని ఆదేశాలు వస్తే ఎ లాంటి ఇబ్బంది ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, తహసిల్దార్ బక్కయ్య, వ్యవసాయ మార్కెట్ కమి టీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పిఎసిఎస్ చైర్మన్ అల్లం రవి, పలు గ్రామాల సర్పంచులు, కార్యదర్శు లు ,వివిధ శాఖాల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములకూ నష్టపరిహారం పొందారంటూ భూనిర్వాసితుడి ఆరోపణలు

### సర్వే చేసి నిజాలు నిగ్గుతేల్చాలని భూనిర్వాసితుడి డిమాండ్



గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణలో ప్రభుత్వ భూములను వ్యక్తిగత భూములుగా చూపించి నష్టపరిహారం పొందిన వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని గుడాటిపల్లి గ్రామానికి చెందిన సుంకరి సంపత్ కుమార్ అనే భూనిర్వాసితుడు విలేకర్ల సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో, ఆర్డీవో, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణంలో తన రెండెకరాల ఐదు గుంటల భూమి కోల్పోయానని, మరో 1-00 ఎకరం ప్రభుత్వ భూమిని 15 నుండి 20 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నానని, అయితే ప్రాజెక్టు పనులతో సంబంధం ఉన్న సుంకరి ప్రదీప్ అలియాస్ చిరంజీవి, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వ భూములను పేర్లపై నమోదు చేయించి పరిహారం పొందారని ఆరోపించారు. సర్వే నంబర్ 480లో 22 గుంటలకు రూ.3,82,250, సుంకరి రవి పేరిట 6 గుంటలకు రూ.1,04,250, సుంకరి సమ్మయ్య పేరిట 6 గుంటలకు రూ.1,04,250 నష్టపరిహారం చెల్లించినట్లు పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ భూమిగా పేర్కొంటున్న సర్వే నంబర్ 491లో సుంకరి రాధ పేరిట 22 గుంటలకు రూ.3,82,250, సుంకరి బాలమ్మ పేరిట 21 గుంటలకు రూ.3,64,875, సుంకరి విజయ పేరిట 20 గుంటలకు రూ.3,47,500తో పాటు మరో 5 గుంటలకు రూ.86,875, బాలమ్మ పేరిట మరో 5 గుంటలకు రూ.86,875 నష్టపరిహారం చెల్లించినట్లు ఆరోపించారు.

ఈ భూములను జేసీబీలతో చదును చేసి పామాయిల్ తోటలు ఏర్పాటు చేయడంతో పాటు డ్రిప్ సేద్యం, విద్యుత్ కనెక్షన్లు పొందారని తెలిపారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. అక్రమాలపై ప్రశ్నించినందుకు తనపై తప్పుడు కేసులు నమోదు చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత సర్వే నంబర్లపై వెంటనే రీ-సర్వే నిర్వహించి వాస్తవాలను వెలికితీయాలని, అక్రమంగా పొందిన నష్టపరిహారాన్ని రికవరీ చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన భూమిలేని పేద కుటుంబాలకు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# వీధి వ్యాపారుల హక్కులపై సర్కార్ నిర్లక్ష్యం.!

## చేవెళ్ల బస్‌స్టేషన్‌లో కుక్కల గుంపు

### - భయాందోళనలో ప్రయాణికులు, విద్యార్థులు



చేవెళ్ళ, ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర):చేవెళ్ల బస్‌స్టేషన్‌తో పాటు పలు మున్సిపల్ వార్డుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా ఉదయం వేళ విద్యార్థులు, ప్రయాణికులు రాకపోకలు సాగించే సమయంలో బస్‌స్టేషన్‌లో కుక్కల గుంపులు ఉండటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని, ప్రమాదం జరగకముందే మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు స్పందించి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని, స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

## ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారానే ఎరువుల విక్రయాలు

### ఇంచార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు అరుణ



పరిగి, ఆగస్టు 04(విజన్ ఆంధ్ర ): భారత ప్రభుత్వ రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎరువుల విక్రయాల్లో పారదర్శకత, సమర్థత, జవాబుదారీతనాన్ని పెంపొందించే లక్ష్యంతో రూపొందించిన ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్స్ (ఎఫ్ ఎఫ్ ఎస్ ) యాప్‌ను వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈనెల 6 నుంచి అమలు చేయనున్నట్లు పరిగి డివిజన్ ఇంచార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు అరుణ తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఈ-పాస్ మరియు ఎఫ్‌బీఏ విధానాల ద్వారా ఎరువుల విక్రయాలు ఇనెల 5 సాయంత్రం 5 గంటల నుంచి నిలిపివేయబడుతుంది అనంతరం వ్యవస్థ స్వయంచాలకంగా అప్‌గ్రేడ్ చేయబడుతుంది. ఆగస్టు 6 నుంచి అన్ని ఎరువుల విక్రయాలు ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారానే నిర్వహించబడతాయి. ఈ యాప్ ద్వారా రైతులు ఆధార్ ఆధారిత ధ్రువీకరణతో సులభంగా ఎరువులు పొందగలరని అధికారులు తెలిపారు. ఈ నూతన వ్యవస్థ ద్వారా ఎరువుల లభ్యత, నిల్వలు, విక్రయాలు, పంపిణీపై మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రైతులకు ఎఫ్ ఎఫ్ ఎస్ విధానంపై అవగాహన కల్పించి, ఎరువుల బుకింగ్‌లో సహకరించేందుకు జిల్లాలోని మీసేవ కేంద్రాల నిర్వాహకులకు ప్రత్యేక సూచనలు జారీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఎరువుల బుకింగ్‌తో పాటు సంబంధిత సేవలను సులభంగా పొందేందుకు అవసరమైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఎరువుల విక్రేత తమ దుకాణం వద్ద రైతులకు ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ వినియోగంపై సహాయం అందించేందుకు స్వచ్ఛంద సేవకులను గుర్తించి అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ స్వచ్ఛంద సేవకులు రైతులకు బుకింగ్ ప్రక్రియ, ఆధార్ ధ్రువీకరణ, ఎరువుల కొనుగోలు ప్రక్రియలో అవసరమైన సహాయాన్ని అందిస్తారు. జిల్లాలోని అన్ని ఎరువుల విక్రేతలు, వ్యవసాయ అధికారులు, మీసేవ కేంద్రాల నిర్వాహకులు మరియు రైతులు నూతన ఎఫ్ ఎఫ్ ఎస్ విధానం విజయవంతంగా అమలయ్యేలా పూర్తి సహకారం అందించాలని పరిగి సహాయ వ్యవసాయ సంచాలకులు విజ్ఞప్తి చేశారు.

### చట్టం-2014ను కాలరాస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

### కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ ధ్వజం



షాద్ నగర్, విజన్ ఆంధ్ర ఆగస్టు 4:ప్రజలకు నిత్యావసర వస్తువులను అందుబాటులో ఉంచడంలో కీలక పాత్ర పోషించే వీధి వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీస్తూ, వారి హక్కులను అధికారులు, ప్రజాప్రతినిధులు కాలరాస్తున్నారని కార్మిక సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారుల జీవనోపాధి రక్షణ మరియు వీధి వ్యాపార నియంత్రణ చట్టం ▪ 2014ను తీసుకొచ్చినప్పటికీ, దాన్ని అమలు చేయాల్సిన బాధ్యత కలిగిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వ్యాపారులను వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన విమర్శించారు.

**విస్తరణ పేరుతో చిన్న వ్యాపారులపైనే ప్రతాపం**

షాద్‌నగర్‌లో ఇటీవల రోడ్డు విస్తరణ పేరుతో చేపట్టిన చర్యల్లో ప్రధానంగా పేద వీధి వ్యాపారుల డబ్బాలు, బండ్లనే లక్ష్యంగా చేసుకుని తొలగించారని ప్రభాకర్ ఆరోపించారు. భారీ పెట్టుబడులతో నిర్మించిన పెద్ద భవనాలపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**ప్రత్యామ్నాయ స్థలాలు ఏవి?**

నిబంధనల ప్రకారం వీధి వ్యాపారులు ఇబ్బందికర ప్రాంతాల్లో ఉంటే టౌన్ వెండింగ్ కమిటీ (ఒఎజ) సమావేశమై వారికి ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలి. కానీ షాద్‌నగర్‌లో ఈ విధానాన్ని పూర్తిగా పక్కన పెట్టారని ఆరోపించారు. చౌరస్తా సమీపంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్, పాల కేంద్రం గోడ పక్కన =&దీ శాఖ నిర్మించిన డ్రైనేజీ అవతల ఉన్న వ్యాపారుల డబ్బాలను ధ్వంసం చేశారు. కానీ అదే ప్రాంతంలో ఎదురుగా ఉన్న ఒక బార్ అండ్ రెస్టారెంట్ గోడను ముట్టుకోవడానికి కూడా అధికారులు ధైర్యం చేయలేకపోవడం వారి పక్షపాత వైఖరికి నిదర్శనం.

త్వరలో జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేస్తాం.

పేద వ్యాపారుల పట్ల వివక్ష చూపుతూ వారి పొట్టకొట్టడం సమంజసం కాదని ప్రభాకర్ స్పష్టం చేశారు. వెంటనే వీధి వ్యాపారుల చట్టం ▪ 2014ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, నిబంధనలను ఉల్లంఘించి వ్యాపారులను ఇబ్బందులకు గురిచేసిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై త్వరలోనే జిల్లా కలెక్టర్‌ను కలసి వినతిపత్రం అందజేస్తామని, వీధి వ్యాపారుల హక్కుల పరిరక్షణ కోసం చట్టబద్ధమైన పోరాటం కొనసాగిస్తామని పినపాక ప్రభాకర్ వెల్లడించారు.

## పెండింగ్ పనులపై వేగం పెంచండి

### అధికారులకు అదనపు కలెక్టర్ వి. రాములు ఆదేశం



బెల్లంపల్లి, ఆగస్టు 4 విజన్ ఆంధ్ర జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్, సాదాబైనామా, భూభారతి దరఖాస్తులు, రీ-సర్వే పనులను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు.మంగళవారం తాండూర్ మండలంలోని కార్తికేయ ఇండస్ట్రీస్ రైస్‌మిల్లును పరిశీలించి సీఎంఆర్ బకాయిల పురోగతిని సమీక్షించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో సాదాబైనామా, భూభారతి దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి, రికార్డులు, క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాంపూర్‌లో రీ-సర్వే పనులను త్వరగా పూర్తి చేసి మరో ఐదు గ్రామాల్లో వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే పెండింగ్ ధ్రువపత్రాల దరఖాస్తులను నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## అల్లాపూర్ డివిజన్‌లో అధ్వానంగా మారిన రోడ్లు: అధికారులను నిలదీసిన బండి రమేష్,

### ఈ బ్లాక్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి సంబంధిత అధికారులకు ఆదేశం,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, అల్లాపూర్ డివిజన్‌లోని సఫ్దర్ నగర్ ప్రాంతంలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా నాలుగు నెలల క్రితం ఇదే ప్రాంతంలో పాదయాత్ర చేసినప్పుడు గుర్తించిన సమస్యలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ బ్లాక్ రోడ్డు నిర్మాణంలో జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు.వెంటనే కూకట్‌పల్లి జోన్ జిహెచ్ఎంసి, అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన బండి రమేష్ , రోడ్డు పనులను ఆలస్యం చేయకుండా తక్షణమే ప్రారంభించాలని కోరారు. రోడ్డు పనులకు ఇప్పటికే నిధులు మంజూరైనా పనులు ప్రారంభం కాకపోవడంతో వర్షాకాలంలో ఈ బ్లాక్ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.మంజీరా పైప్‌లైన్ పనులను సాకుగా చూపుతూ రోడ్డు పనులు నిలిపివేయడం సరికాదని, అవసరమైతే వాటర్ వర్క్స్ అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యను పరిష్కరించి వెంటనే పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు.బండి రమేష్ గారి పర్యటన సందర్భంగా స్థానిక కాలనీవాసులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల అవసరాలను బట్టి అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో అల్లాపూర్ వాజీద్ పాషా, అబ్దుల్లా, లక్ష్మణ్ గౌడ్, సాయి తులసి, రేష్మ, లక్ష్మి, రాము, రాంబాబు, శంకర్, నరసింహ, నరసింహ యాదవ్, వేణు, సతీష్‌తో పాటు స్థానిక కట్టమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



## లేఔట్ సైన్‌బోర్డులను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

### వాటర్ ప్రెషర్ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని దిల్‌కుష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లేఔట్ సైన్‌బోర్డులను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్న దిల్‌కుష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాలనీల అభివృద్ధిలో స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకారం తోడైతేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు దిల్‌కుష్ నగర్‌లో తాగునీటి సరఫరాలో వాటర్ ప్రెషర్ తక్కువగా ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులను ఫోన్‌లో సంప్రదించి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా, దిల్‌కుష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అబ్దుల్ ముజీబ్, ప్రధాన కార్యదర్శి ఖాదర్ హుస్సేన్, సభ్యులు మొహమ్మద్ జమీల్, మొహమ్మద్ కరీముల్లా, మొహమ్మద్ ఫారూఖ్, ఆంజనేయులు గౌడ్, మొహమ్మద్ తౌఫిఖ్, మొహమ్మద్ అజీమ్, ముఖ్తార్, రాజ్ కుమార్, మొహమ్మద్ ఫయాజ్, అజమాత్, హది, మొహమ్మద్ జాబేర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## బిరైతుల తీర్పుకు కాంగ్రెస్ భయపడుతోందా..?

### సింగిల్ విండోలకు ఎన్నికలకు బదులు నామినేటెడ్ నియామకాలు ఎందుకు?

### రైతుల ప్రజాస్వామ్య హక్కులను కాలరాయొద్దు!

### బిజెపి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం!




అక్కన్నపేట ఆగస్టు 4 విజన్ ఆంధ్రలిబిరైతుల సమస్యలను పరిష్కరించేందుకు రైతులే తమ ఓట్లతో ఎన్నుకునే సింగిల్ విండో సహకార సంఘాల పాలకవర్గాలను ఎన్నికల ద్వారా ఏర్పాటు చేయకుండా, నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా మారిందని సిద్దిపేట జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఖమ్మం వేంకటేశం తీవ్రంగా విమర్శించారులిరైతుల తీర్పుపై విశ్వాసం ఉంటే ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని, నామినేటెడ్ విధానం ద్వారా రాజకీయ అనుకూలులకు పదవులు కట్టబెట్టే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన అన్నారు. రైతుల ఓటు హక్కును, స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే నిర్ణయాలను బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారుబిబిసింగిల్ విండో సహకార సంఘాలు రైతుల అభివృద్ధి కోసం పనిచేసే సంస్థలని, వాటిని రాజకీయ ప్రయోజనాలకు వేదికగా మార్చే ప్రయత్నాలు రైతు సమాజం క్షమించదని హెచ్చరించారుప్రభుత్వం వెంటనే నామినేటెడ్ విధానాన్ని విరమించి, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించి రైతులే తమ ప్రతినిధులను ఎన్నుకునే అవకాశం కల్పించాలని ఖమ్మం వేంకటేశం డిమాండ్ చేశారు

## "నాగర్‌కర్నూల్‌లో జీఎస్టీ ఆకస్మిక తనిఖీలు - పన్ను చెల్లింపులపై దృష్టి

### వాణిజ్య పన్నుల అధికారి కృష్ణ వర్ధన్ రెడ్డి"బిల్లులు, లెక్కల క్షుణ్ణ పరిశీలన భయంతో కొన్ని దుకాణాలు మూత...




ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, నాగర్‌కర్నూల్ జిల్లా స్టాఫర్, ఆగస్ట్ 04,విజన్ ఆంధ్ర:నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో వస్తు సేవల పన్ను అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టడంతో వ్యాపార వర్గాల్లో కలకలం చెలరేగింది.మంగళవారం ఉదయం నుంచే వస్తు సేవల పన్ను అధికారుల బృందాలు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రధాన మార్కెట్, వ్యాపార సముదాయాల్లోకి వెళ్లాయి. పలు వ్యాపార, వాణిజ్య దుకాణాల్లో లెక్కలు, బిల్లులు, పన్ను వివరాలను సునిశితంగా పరిశీలించారు.

**పన్ను చెల్లింపులపైనే తనిఖీలు - వాణిజ్య పన్నుల అధికారి కృష్ణ వర్ధన్ రెడ్డి**

ఈ తనిఖీలపై స్పందించిన వాణిజ్య పన్నుల అధికారి కృష్ణ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "వస్తు సేవల పన్ను చెల్లింపుల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడటానికి, పన్ను ఎగవేతను అరికట్టడానికి ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాము" అని తెలిపారు. వస్తు సేవల పన్ను నిబంధనల అమలు తీరు, పన్ను చెల్లింపులు, లావాదేవీలకు సంబంధించిన పత్రాలను అధికారులు వివరంగా తనిఖీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బిల్లులు సరిగ్గా ఇస్తున్నారా, పన్ను సక్రమంగా చెల్లిస్తున్నారా అనే అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టామని అధికారి వెల్లడించారు.

**వ్యాపారుల్లో ఆందోళన**

అధికారుల ఆకస్మిక తనిఖీలతో జిల్లా కేంద్రంలోని వ్యాపారులు అప్రమత్తమయ్యారు. కొందరు వ్యాపారులు భయంతో తమ దుకాణాలను తాత్కాలికంగా మూసివేశారు. మరికొందరు లెక్కలను సరిచూసుకునే పనిలో పడ్డారు. ఈ తనిఖీల నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని వ్యాపార వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. "ఇది సాధారణ తనిఖీనా లేక పన్ను ఎగవేతపై ప్రత్యేక దాడినా" అంటూ వ్యాపారుల మధ్య చర్చ సాగుతోంది.పన్ను వసూళ్లు పెంచేందుకు, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకే ఈ ప్రత్యేక తనిఖీలు అని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## ఇ20 పెట్రోల్ వినియోగంపై ముందుకే రాజ్యసభలో కేంద్రమంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ,ఆగస్ట్4: దేశంలో పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ మిశ్రమాన్ని ఉపయోగించే ఇ20 పెట్రోల్ పాలసీ అమలుపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వేదికగా కీలక స్పష్టత ఇచ్చింది. ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ఎంపీ సంజయ్ సింగ్ అడిగిన ప్రశ్నకు పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఇ20 ఇంధన వినియోగం, పాత వాహనాల భద్రత, దీని వల్ల చేకూరే ప్రయోజనాలను కేంద్రం సమగ్రంగా వివరించింది. దేశవ్యాప్తంగా ఇ20 పెట్రోల్ వినియోగాన్ని దశలవారీగా వేగవంతం చేస్తున్నామని, ఈ పాలసీ ద్వారా

ప్రధానంగా మూడు ప్రయోజనాలు ఉన్నాయని ప్రభుత్వం వెల్లడించింది. ముడి చమురు దిగుమతులపై భారత్ ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు, పెద్ద ఎత్తున విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడం దీని ప్రధాన లక్ష్యమని చెప్పింది.

## గోల్ మాల్ డబుల్ బెడ్ రూమ్

### పుల్కల్లో ఇస్తా రాజ్యంగా లబ్ధిదారుల ఎంపిక

### - కాంగ్రెస్ నాయకులు ఎవరికి చెప్తే వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు

### - అర్హులైన నిరుపేదలకు అన్యాయం

### -2022 లో అధికారులు ఎంపిక చేసిన వారికి ఇవ్వాలి

### - మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



చౌటకూర్ ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర):- పుల్కల్ మండలం కేంద్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2022 నిర్మించిన 50 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సోమవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు రెవిన్యూ అధికారులు 48 మంది అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేశారన్నారు. ఇండ్లను బ్లాకులుగా చేసి ఇంటి నంబర్లను వేసి లబ్దిదారులకు ఇబ్బంది లేకుండా లక్కి డ్రా ద్వార ఇండ్లను కెటాయించారూ అని గుర్తు చేశారు. ఇండ్లకు సీసీ రోడ్డు, విద్యుత్, త్రాగు నీరు ఏర్పటు చేసి పంపిణి చేసెందుకు కొంత అలస్యం జరిగింది. పంపిణి చేసేందుకు ఇండ్లు పూర్తిగా సిద్దమయ్యాయి. అంతలోనే శాసనసభ ఎన్నికల కోడ్ రావడంతో ఇండ్ల పంపిణీ నిలిపివేశారు. దీంతో లబ్ధిదారులకు సొంత ఇంటి కల సహకారం కలగానే మిగిలిపోయింది. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తమకు ఇండ్ల పంపిణీ జరుగుతుందని మూడు సంవత్సరాలు ఎదురు చూశా రు. ప్రస్తుతం ఇండ్లకు మరమత్తులు చేసి పంపిణి చేసెందుకు ఇండ్లను సిద్దం చేశారు. లబ్దిదారులు తమ ఆశాలు నెరవేరుతున్నయానే అనందంలో ఉండగా తమను తప్పించి తమ స్తానంలో మరోక్కరికి ఇండ్లను పంపిణి చేస్తారని అర్హులైన వారు తెలిసి గుండేలు బాదుకుంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక, మండల కాంగ్రెస్ నాయకులు కలిసి గతంలో ప్రభుత్వాధికారులు ఎంపిక చేసిన అర్హులైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల లీస్టును పక్కనపెట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవలం ఓటు బ్యాంకు కోసం ఇష్టారాజ్యంగా కాంగ్రెస్ పార్టీ కి అనుకూల వ్యక్తులకు ఇండ్లను పంపిణీ చేయడానికి మరో లీస్టును తయారు చేశారు. దీంతో గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారులు పరిస్థితి అయోమయానికి గురవుతున్నారు. మేము కూడా నిరుపేదలమని తమకు ఇండ్ల పంపిణీ చేయాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిరుపేదలకు కాకుండా అస్థులు, ఇండ్లు ఉన్న వారికి ఇవ్వడం ఎంటని ప్రశ్నించారు. నిజమైన అర్హులకు లబ్దిదారులకు ఇండ్లను ఇవ్వలని గ్రామ ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్నందుకు బెదిరింపులు

**- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితుడు**



వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగష్టు04(విజన్ ఆంధ్ర); వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని దూపతండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఆకేరు వాగులో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై జిల్లా కలెక్టర్‌కు ఒక బాధితుడు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు.అదే తండాకు చెందిన బానోత్ నవీన్ అనే యువకుడు ఈ మేరకు పర్వతగిరి డిప్యూటీ తహశీల్దార్ హరిత కు, వరంగల్ జిల్లా కలెక్టర్‌ను కలిసి తన గోడును వెళ్లబోసుకున్నాడు.బాధితుడు నవీన్ తెలిపిన వివరాల ప్రకారం...దూపతండా సర్పంచ్ ధరంసోత్ తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ భూక్యా రాములు తో కలిసి ఆకేరు వాగులో ఇసుకను నిబంధనలకు విరుద్ధంగా పగలు రాత్రి తేడా లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నారని వందల ట్రాక్టర్ ల ఇసుకను పల్లే పకృతి వనం వద్ద నిల్వ చేశారని ఈ అక్రమ రవాణాను ప్రశ్నించినందుకు, అడ్డుకున్నందుకు అధికారులకు పోలీస్ లకు సమాచారం ఇచ్చారనే నెపంతో సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్ అనుచరులు తనపై కక్ష పెంచుకున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. అంతేకాకుండా, పోలీసు యంత్రాంగం మరియు రెవెన్యూ అధికారులకు కూడా పెద్ద ఎత్తున లంచాలు ఇస్తూ ఈ అక్రమ వ్యాపారాన్ని సాగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నాడు.తాను ఇసుక రవాణాను అడ్డుకుంటే దారి పొడవునా గొడవలు చేస్తున్నారని,తన ప్రాణాలకు ముప్పు తలపెట్టేలా ప్రవర్తిస్తున్నారని నవీన్ తెలిపాడు. అన్నారం గ్రామ సర్పంచ్ ఇంటి వద్దకు పంచాయతీకీ పిలిపించి దాడి చేసి మొబైల్ ఫోన్ పగులగొట్టి తనను తీవ్రంగా బెదిరించినట్లు ఈ విషయం ఎక్కడ చెపోద్దు అని గుడిలోకి తీసుకువెళ్లి దేవునిపై ప్రమాణం చేయించారని బాధితుడు ఆరోపించాడు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న జేసీబీ, ట్రాక్టర్లను వెంటనే సీజ్ చేయాలని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు ప్రాణ రక్షణ కల్పించాలని బాధితుడు కలెక్టర్‌ను వేడుకున్నాడు.ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి, విచారణ జరిపి తగిన న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## మూడు నెలలు గడిచినా పూర్తికాని విద్యుత్ పనులు

**- పంచరాయి తండాలో కనెక్షన్ కోసం ఎదురుచూపులు**



వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగష్టు04(విజన్ ఆంధ్ర): వరంగల్ జిల్లా కేంద్రంలోని మండలంలోని మాల్యా తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పంచరాయి తండాలో విద్యుత్ పనులను త్వరగా పూర్తి చేసి, కనెక్షన్ ఇవ్వాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు. తండాకు చెందిన భానోత్ వెంకటి, వెంకన్నఏమిట్టు ల ఇంటి వద్ద విద్యుత్ సరఫరా కోసం అధికారులు మూడు నెలల క్రితమే స్తంభాలను ఏర్పాటు చేశారు.అయితే స్తంభాలు నాటి మూడు నెలలు గడుస్తున్నా, వాటికి ఇంకా కరెంట్ వైర్లు వేయలేదు. దీనితో పాటు, మిట్టు ఇంటి పక్కనే ప్రమాదకరంగా ఉన్న మెయిన్ విద్యుత్ తీగలను (సప్లై వైర్లను) సరిచేయడానికి అధికారులు మరో రెండు అదనపు స్తంభాలను కూడా అక్కడే ఉంచారు. కానీ ఆ పనులను కూడా ప్రారంభించకుండా అలాగే వదిలేశారు. మూడు నెలలుగా స్తంభాలు వేసి ఉన్నప్పటికీ, తదుపరి పనులు ముందుకు సాగకపోవడం లేదు ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. పంచరాయి తండాలోని భానోత్ వెంకటి ఇంటి వద్ద నాటిన స్తంభాలకు వెంటనే వైర్లు వేయడంతో పాటు, మెయిన్ తీగలను సరిచేయడానికి తెచ్చిన మిగతా రెండు స్తంభాలను కూడా అమర్చి, త్వరగా విద్యుత్ సరఫరాను ప్రారంభించాలని తండా ప్రజలు కోరుతున్నారు.

# మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్న నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



అచ్చంపేట ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర) : నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండలం మద్దిమడుగు గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న జిల్లా కలెక్టర్‌కు ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య పూర్ణకుంభంతో, వేదమంత్రోచ్ఛారణల మధ్య సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, యువత విద్య, ఉపాధి రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జిల్లా సమగ్రాభివృద్ధి దిశగా మరింత పురోగతి సాధించాలని స్వామివారిని జిల్లా కలెక్టర్ ప్రార్థించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య, శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయ చరిత్ర, ఆధ్యాత్మిక విశిష్టత, ఆలయ పురాతన వైభవం, భక్తుల విశ్వాసం, నిత్య పూజా కార్యక్రమాలు, వార్షిక ఉత్సవాల ప్రాముఖ్యత గురించి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ దేవాలయం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులను ఆకర్షిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమని, స్వామివారి దర్శనంతో భక్తులు తమ కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారని తెలిపారు. వేద పండితులు వేదాశీర్వచనాలతో జిల్లా కలెక్టర్‌ను ఆశీర్వదించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని ఆలయ విశిష్టతను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, పరిశుభ్రత, మౌలిక వసతులపై సంబంధిత అధికారులతో ఆరా తీశారు. ఆలయాన్ని సందర్శించే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆలయ ప్రాంగణంలో కలెక్టర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, ఎంపీడీవో సుధాకర్, స్థానిక ఎస్సై, వివిధ శాఖల అధికారులు, ఆలయ అర్చకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సమన్వయంతో ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర), ఆగస్ట్ 04 : ఈ నెల 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ భావం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్,అదనపు కలెక్టర్లు చెన్నయ్య,దేవసహాయం,అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లుతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఆగస్టు 15న జరిగేవేడుకలకుఅవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖల తరఫున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, పుర ప్రముఖులు, అతిథులకు ఆహ్వాన పత్రాలు అందజేయాలని, జిల్లా ప్రగతిపై రూపొందించే సందేశం సీపీఓ, రూపొందించాలని ఆదేశించారు.సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలని, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే అగ్నిమాపక యంత్రాలను సిద్ధంగా ఉంచడం, తాగునీరు, స్నాక్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం, వేదిక అలంకరణ, పూలమొక్కల ఏర్పాటు, తివాచీలు, బ్యారికేడ్లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తు, గౌరవ వందనం, పోలీసు బ్యాండ్ తదితర ఏర్పాట్లను ఎలాంటి లోపాలకు తావులేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, పౌర సరఫరాల,పంచాయతీరాజ్, తదితర శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజముద్రతో రైతులకు పట్టాదారు పాసు బుక్కులు పంపిణీ

**- రైతు బాంధవుడు నారా చంద్రబాబు నాయుడు**

**- మంచూరి సూర్య నారాయణ రెడ్డి**



బద్వేలు, ఆగస్టు 4: (విజన్ ఆంధ్ర)రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు బాంధవుడై భూ సమస్యలతో రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో రాజముద్రలతో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి మరియు ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంకు అధ్యక్షులు మంజూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం బద్వేలు నియోజకవర్గం గోపవరం మండలం, ఎస్. రామాపురం గ్రామంలో నిర్వహించిన రీ-సర్వే కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జి శ్రీ మంచూరు సూర్య నారాయణ రెడ్డి పాల్గొని రైతులకు పాసుపుస్తకాలను అందజేశారు. అనంతరం సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, గత వైకాపా ప్రభుత్వం పేదల భూములను ఆక్రమించి రైతులను ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. రైతుల పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ రెడ్డి చిత్రాన్ని ముద్రించడం ద్వారా ప్రభుత్వ వ్యవస్థను రాజకీయంగా వక్రీకరించారని ఆయన రోడ్డు వేసే పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం "మీ భూమి మీ హక్కు" అనే నినాదంతో రీ-సర్వే చేపట్టి, భూ వివాదాలు లేకుండా సమస్యలను పరిష్కరించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తోందని తెలిపారు. రీ-సర్వే ప్రక్రియ ద్వారా భూమి యాజమాన్యంపై స్పష్టత పెరిగి, భూ వివాదాలు తగ్గడంతో పాటు బ్యాంకు రుణాలు, పంట బీమా, ఇతర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు రైతులకు సులభంగా అందుతున్నాయని వివరించారు. రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొంటూ, ప్రతి రైతు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపవరం మండల రెవెన్యూ అధికారులు, బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు,కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో.........

## "సేవ్ ఎర్త్ ఫౌండేషన్ కు మదర్ ఇండియా అవార్డ్"

**- సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ కు అయోధ్య నుండి ఆహ్వానం**






రంగారెడ్డి జిల్లా బ్యూరో ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర): పర్యావరణ పరిరక్షణలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సేవలను గుర్తించిన "స్వదేశ్ సంస్థాన్ ఇండియా" అవార్డును ప్రకటించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ టీ. సురేందర్ వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియా విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.... పర్యావరణ పరిరక్షణలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ చేసినటువంటి విశిష్ట సేవలు గాను అవార్డు దక్కడం తమకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఉత్తర ప్రదేశ్ అయోధ్యలో ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సాగర్ కళా భవన్ లో జరిగే అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రముఖుల కారకమలచే అంద చేయనున్నట్లు తెలియజేస్తూ అంతర్జాలం ద్వారా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పర్యావరణ మిత్ర, స్వదేశీ భూషణ్ అవార్డ్ గ్రహీత డాక్టర్ టి సురేందర్ కు ఆహ్వానం పంపించడం జరిగిందన్నారు. జల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, సహజ వనరుల సంరక్షణ కోసం సంస్థ చేస్తున్న కృషిని గుర్తించి మదర్ ఇండియా 2026 అవార్డుకు తమ (సంస్థ)ను ఎంపిక చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. స్వదేశ్ సంస్థాన్ ఇండియా జ్యూరీ కమిటీకి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. తమ సంస్థ నిస్వార్థ సేవలకు నిదర్శనం ఈ అవార్డు తమపై మరింత బాధ్యతను పెంచిందని, ఈ సందర్భంగా తమను ప్రోత్సహిస్తూ కార్యక్రమంలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. సమయాభావం, రవాణా ఆర్థిక భారం వల్ల అంత దూరం వెళ్ళి అవార్డును అందుకునే అవకాశం లేదన్నారు.

# రోడ్డు విస్తరణ పనులపై రోడ్డెక్కిన బీఆర్ఎస్ నేతలు

**- పోలీసుల జోక్యంతో ముగిసిన ధర్నా**

**- పలువురు నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు**



పెబ్బేరు ఆగస్టు 4 ( విజన్ ఆంధ్ర) : వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని వనపర్తిపెబ్బేరు ప్రధాన రహదారి విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని, రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రోడ్డు విస్తరణ, బాధితులకు పునరావాసం వంటి అంశాలపై ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు వినతిపత్రాలు అందజేసినా, కమిషనర్లు మారుతున్నా సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ధర్నా ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే పోలీసులు అక్కడికి చేరుకుని, ఎలాంటి అనుమతి లేకుండా రోడ్డుపై నిరసన చేపట్టడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించే ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం చట్టవిరుద్ధమని, ఇటువంటి నిరసనలకు ముందుగా అనుమతి తీసుకోవాలని ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్ సూచించారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణ శ్రీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి, మాజీ కౌన్సిలర్ ఎల్లారెడ్డి, 9వ వార్డు కౌన్సిలర్ మన్యంతో పాటు మరికొందరు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరసనలో పాల్గొన్న నాయకులు మున్సిపల్ కమిషనర్ సంఘటనా స్థలానికి వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేసినప్పటికీ, అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదని పేర్కొన్నారు. పెబ్బేరువనపర్తి ప్రధాన రహదారి అధ్వాన్నంగా మారిందని, చిన్నపాటి వర్షం కురిసినా గుంతల్లో నీరు నిలిచి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేసి, ఇళ్లు కోల్పోయిన బాధితులకు తగిన పునరావాసం కల్పించాలని వారు కోరారు. ధర్నా ప్రారంభంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు కనిపించినప్పటికీ, పోలీసులు రావడంతో చాలామంది అక్కడి నుంచి వెళ్లిపోవడం స్థానికుల మధ్య చర్చనీయాంశమైంది. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నప్పుడు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. మొత్తంగా, పెబ్బేరు ప్రధాన రహదారి విస్తరణ పనులు త్వరగా పూర్తిచేయాలని, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఈ నిరసన కార్యక్రమం పోలీసుల జోక్యంతో ముగిసింది.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత.

**- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.**



వెల్దండ ఆగష్టు 04 (విజన్ ఆంధ్ర) : వెల్దండ మండల కేంద్రానికి చెందిన మారేపల్లి నిరంజన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం పరామర్శించి 5000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి, జిల్లా నాయకులు నాగులు నాయక్,మాజీ సర్పంచ్ ముక్తాల శేఖర్, మాజీ ఎంపిటిసి లింగం, మాజీ ఎంపిటిసి నిరంజన్,మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య, పార్టీ సీనియర్ నాయకులు జంగిలి యాదగిరి,జంగిలి ఆనంద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మండల అధ్యక్షులు కొమ్ము నాగయ్య,సీనియర్ నాయకులు మంగళగిరి సత్యం,అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ని కలిసిన జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి



గద్వాల ఆగస్టు 4( విజన్ ఆంధ్ర కరస్పాండెంట్) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారులు యాదమ్మ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలి

**- ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి**



గద్వాల ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర కరస్పాండెంట్) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో గ్రామాల అభివృద్ధి పనుల పురోగతి పై సమావేశంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో గ్రామాలలో కొనసాగుతున్న అభివృద్ధి గ్రామాలలో విబి-జి రామ్ జీ పథకం ద్వారా గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు, మహిళా సంఘాల భవనము ఏ గ్రామాలలో నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి విషయాల పై అధికారుల తో ఆరా తీశారు.అన్ని గ్రామాలలో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించాలని,గ్రామాలలో ఎంత మేరకు నిర్మాణ పనులు పూర్తి కావడం జరిగింది. ఎక్కడ ఇబ్బందిగా ఉన్నది వాటిని వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలి సూచించారు. ప్రజాప్రతినిధులతో గ్రామ సర్పంచ్లతో సమన్వయంతో అధికారులు గ్రామాలలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. గతంలో గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి చేయడం జరిగిందో అదే విధంగా నూతన సర్పంచులు కూడా గ్రామ అభివృద్ధికి సహకరించాలని అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెంది ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.. గ్రామాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ ఆధ్వర్యంలో మైనారిటీస్ గురుకులాల ఆహార సరఫరా టెండర్ల ప్రక్రియ పూర్తి



గద్వాల ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర బ్యూరో) : మైనారిటీస్ గురుకులాల ఆహార సరఫరా టెండర్ల ప్రక్రియ పూర్తి అయినట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి సయ్యద్ అక్బర్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైనారిటీస్ గురుకుల పాఠశాలలు, కళాశాలలకు అవసరమైన కూరగాయలు, పండ్లు,చికెన్,మటన్ సరఫరా కోసం దాఖలైన టెండర్లను మంగళవారం 04వ తేదీన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధు మోహన్ సమక్షంలో తెరిచి పరిశీలించడం జరిగిందని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి సయ్యద్ అక్బర్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ టెండర్ల ప్రక్రియలో సంబంధిత టెండర్ దారులు పాల్గొనడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థుల ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తారా

**- సిఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎంపి అర్వింద్ ఆగ్రహం**

న్యూఢిల్లీ,ఆగస్ట్4 : ఇంజనీరింగ్ విద్యార్థులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఖండించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసేలా సీఎం వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య పట్ల చిత్తశుద్ధి లేని వ్యక్తి విద్యాశాఖ మంత్రిగా ఉండటం సరైనది కాదని అరవింద్ అన్నారు. విద్యాశాఖ బాధ్యతలను మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగిస్తే బాగుంటుందని సూచించారు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ సవాల్ విసిరారు. ఎవరి సహకారం లేకుండా రేవంత్ రెడ్డి నామినేషన్ పత్రాలు నింపగలరా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కూడా లేవని అరవింద్ ఆరోపించారు. కొన్ని పాఠశాలల్లో బ్లాక్ బోర్డులు, చాక్ పీసులు, విద్యార్థులకు సరైన మరుగుదొడ్లు లేని పరిస్థితి ఉందన్నారు. విద్యాశాఖ మంత్రిగా సీఎం ఒక్క ప్రభుత్వ పాఠశాలను అయినా సందర్శించారా అని ప్రశ్నించారు. ఉన్న పాఠశాలలను అభివృద్ధి చేయకుండా కొత్త పాఠశాలల నిర్మాణం పేరుతో ప్రభుత్వం కమిషన్ల కోసం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీ అరవింద్ డిమాండ్ చేశారు.

# అనారోగ్యంతో ఉన్న మాజీ ఎంపీపీ సుభాష్ రెడ్డిని పరామర్శించిన రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ



చౌటకూర్ ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర) :- అనారోగ్యంతో బాధపడుతున్న చౌటకూర్ మండలానికి చెందిన మాజీ ఎంపీపీ సుభాష్ రెడ్డిని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి నివాసానికి చేరుకున్న మంత్రి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను, కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు, వైద్యులకు సూచించారు. సుభాష్ రెడ్డి త్వరగా కోలుకుని పరిపూర్ణ ఆరోగ్యంతో ప్రజా జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. బాధితునికి, వారి కుటుంబానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ పూర్తి కొండంత అభయాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు పార్కుల రాం రెడ్డి, నందికంటి రామచంద్ర రెడ్డి, గణేష్, చంటి గీతా రమేష్, మల్లారెడ్డి, ఆత్మ కమిటీ సభ్యుడు మల్లారెడ్డి, వెంకటకృష్ణపురం రాములు, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి పెద్దిరెడ్డి అంజయ్య, లింగం ప్రభు రెడ్డి, రాములు మరియు సర్వేపల్లి ఉప సర్పంచ్ నర్సింలు తదితరులు ఉన్నారు.

# ఆదివాసులపై దాడి చేసిన ఫారెస్ట్ అధికారులను సస్పెండ్ చేయాలి- దర్శనాల మల్లేష్



ఆదిలాబాద్, ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర): వాగులో చేపలు పడుతున్న అమాయక ఆదివాసి యువకులపై దాడి చేసిన ఫారెస్ట్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఎం ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇంధన్ పల్లి నాయకపు గూడకు చెందిన ఐదుగురు యువకులపై అటవీ శాఖ రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ, ఆయన సిబ్బంది కర్రలతో విచక్షణారహితంగా దాడి చేశారని, ఈ ఘటనలో ఒక యువకుడి చేయి విరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్లు, ఇండ్ల నిర్మాణాలు, ఇసుక సరఫరాను అడ్డుకుంటూ ఫారెస్ట్ అధికారులు గ్రామాభివృద్ధికి ఆటంకంగా మారారని విమర్శించారు. గతంలోనూ మహిళలను రేంజ్ ఆఫీస్‌లో బంధించిన ఉదంతాలు ఉన్నాయని, రోజురోజుకూ ఆదివాసులపై వేధింపులు ఎక్కువవుతున్నాయని మండిపడ్డారు. దాడికి పాల్పడిన రేంజ్ అధికారి లక్ష్మీనారాయణతో పాటు సిబ్బందిని సస్పెండ్ చేసి, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.


# నాగర్ కర్నూల్ టౌన్ SI వెంకట్ రెడ్డినీ సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



నాగర్ కర్నూల్ బ్యూరో (విజన్ ఆంధ్ర) ఆగస్టు 04 మంగళవారం : నాగర్ కర్నూల్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా వెంకట్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా స్థానిక నాయకులు ఈ రోజు ఎస్సైని కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్ తినిపించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... SI వెంకట్ రెడ్డి నిజాయితీ, క్రమశిక్షణతో విధులు నిర్వహించి టౌన్‌లో శాంతి భద్రతలకు కృషి చేయాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖకు ప్రజాప్రతినిధులుగా తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. నూతన SI వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజల సమస్యలకు తక్షణ స్పందన, శాంతి భద్రతల పరిరక్షణ తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి నజీర్, ఐజజ ఉపాధ్యక్షులు మరియు మాజీ వీణ.ముక్తార్, కాంగ్రెస్ నాయకులు బోయపురం. సైదులు తదితరులు టౌన్ గా కి చేరుకుని SI వెంకట్ రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేశారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆగస్టు 06 న ఘనంగా జయశంకర్ సార్ జయంతి

**- తెలంగాణ రాష్ట్ర వికాస సమితి అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య.**




నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఆగస్టు 04 : తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో గురువారం 06.08.2026 సాయంత్రం 5గంటలకు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్, హైదరాబాద్ నందు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సభ ఆచార్య జయశంకర్ సార్ స్మారక ఉపన్యాసం ఉంటుందని తెలంగాణ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య తెలిపారు. ఈ సభకు అధ్యక్షులుగా వనపట్ల సుబ్బయ్య, విశిష్ట అతిధిగా ,ప్రొఫెసర్ జి. హరగోపాల్ హాజరవుతారు. "జెన్ జీ (+వల్గ) ఉద్యమం -ప్రభావాలు, పరిణామాలు"అంశంపై ప్రధాన వక్తగా ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ ప్రసంగిస్తారు. జెన్ జీ ఉద్యమకారులు రుచిత్, విజయ్ మల్లంగి ప్రతిస్పందిస్తారు.సభకు ఆత్మీయ అతిధులుగా దేశపతి శ్రీనివాస్ శాసన మండలి సభ్యులు , దేవీప్రసాద్ ఉద్యోగ సంఘం నాయకులు, అయాచితం శ్రీధర్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మాజీ అధ్యక్షులు, కె. విరాహత్ అలీ రాష్ట్ర అధ్యక్షులు వర్కింగ్ జర్నలిస్ట్ హాజరవుతారు. ప్రదాన కార్యదర్శి మల్లోజుల విజయానంద్ సభను పరిచయంచేస్తారని ,విద్యార్థులు రచయితలు కవులు కళాకారులు అందరు హాజరై విజయవంతం చేయగలరని కోరుతున్నాం.

# అర్హులైన పేదలకు ఇండ్లు, స్థలాలు కేటాయించాలి

**- అగ్గిమల్ల గణేష్ మహారాజ్**



ఆదిలాబాద్, ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్‌లోని అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని దళిత్ శక్తి ప్రోగ్రామ్ రాష్ట్ర కన్వీనర్ అగ్గిమల్ల గణేష్ మహారాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షి షాకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అద్దె ఇళ్లల్లో ఉంటూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలకు వెంటనే ఇండ్లు కేటాయించాలని కోరారు. పలుమార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదని, కొందరు నాయకులు దళారులుగా వ్యవహరించడం శోచనీయమని పేర్కొన్నారు. పేదలకు న్యాయం జరగకపోతే దశలవారీగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్యాల శ్రీనివాస్, బబ్లూ, నర్సమ్మ, పింకీ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు అప్రమత్తంగ ఉండాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.సంధ్య కిరణ్మై**



గద్వాల ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా కార్యాలయంలో ప్రోగ్రామ్ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజరీ సిబ్బందితో డిఎంఎచ్ఓ.డాక్టర్.సంధ్య కిరణ్మై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ డిఎంఎచ్ఓ మాట్లాడుతూ, జిల్లాలో అమలవుతున్న జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సూచికల వారీగ సమీక్షించి, అన్ని కార్యక్రమాల లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి మెరుగైన ప్రగతి సాధించాలని అధికారులను ఆదేశించారు. సూపర్వైజరీ సిబ్బంది అన్ని ఆరోగ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఫీల్డ్ సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందించి కార్యక్రమాలను సమర్థవంతంగ అమలు చేయాలని తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మలేరియ, డెంగీ, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధుల నియంత్రణకు అన్ని రకాల నివారణ చర్యలు చేపట్టాలని, ప్రజల్లో విస్తృతంగ అవగాహన కల్పించి వ్యాధులు వ్యాపించకుండ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫీల్డ్ సిబ్బంది అప్రమత్తంగ ఉండి నిరంతర ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు. నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్సీడి) సర్వేను క్రమం తప్పకుండ నిర్వహిస్తూ, అర్హులందరికీ స్క్రీనింగ్ చేపట్టి, అనుమానిత కేసులను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, స్క్రీనింగ్ శాతం పెంచడంతో పాటు ఫాలోఅప్‌ను కూడ తప్పనిసరిగ నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, నిరంతర ఆరోగ్య సేవలు అందించాలని, గర్భిణిగ గుర్తించిన వెంటనే ప్రతి గర్భిణీని నమోదు చేసి అవసరమైన అన్ని పరీక్షలు, సేవలు, వ్యాధి నిరోధక టీకాలు సమయానికి అందేల చూడాలని సూచించారు. ప్రతి చిన్నారికి పూర్తి స్థాయి వ్యాధి నిరోధక టీకాలు అందేల చర్యలు తీసుకోవాలని, అన్ని రకాల అవసరమైన మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాల్లో అందుబాటులో ఉండేల పర్యవేక్షించాలని తెలిపారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఓపీ సేవలను ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు నిరంతరంగ నిర్వహించాలని, సూపర్వైజరీ సిబ్బంది సమయపాలన పాటించి సేవలందించాలన్నారు. హేచ్ఎంఐఎస్,ఎంసిఎచ్. పోర్టల్‌లలో ప్రతిరోజూ సమాచారాన్ని నమోదు చేయాలని, ప్రతి ఆరోగ్య కార్యక్రమం లక్ష్యాల సాధనపై పిఎచ్ సి.వారీగ సమీక్ష నిర్వహించి నిర్దేశించిన గడువులోనే ప్రగతి సాధించేల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి ప్రోగ్రామ్ అధికారులు, సూపర్వైజరీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేలా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

**- కలెక్టర్ ఖుష్బూ గుప్తా**




మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 4(విజన్ ఆంధ్ర) : భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లోని పి.ఎం. శ్రీ కేంద్రీయ విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, నూతనంగా ఏర్పాటు చేసిన స్కిల్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలో నెలకొల్పిన క్రమశిక్షణ, పరిశుభ్రత, విద్యా సంస్కృతి, విద్యార్థుల్లో కనిపిస్తున్న ఆత్మవిశ్వాసం తనను ఎంతో ఆకట్టుకున్నాయని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరుస్తూ ఆత్మవిశ్వాసంతో పాల్గొనడం వెనుక ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని ప్రశంసించారు. పి.ఎం. శ్రీ పథకం ద్వారా పాఠశాలల్లో ఆధునిక మౌలిక వసతులు, క్రీడా సదుపాయాలు, అత్యాధునిక ప్రయోగశాలలు, స్మార్ట్ తరగతి గదులు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రస్తుతం ప్రపంచం వేగంగా మారుతోందని, కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న ఆవిష్కరణలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టింకరింగ్ ల్యాబ్‌లు, వృత్తి విద్యా ప్రయోగశాలలు, ఇన్నోవేషన్ సెంటర్లు విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడంలో కీలకంగా ఉంటాయని చెప్పారు. విద్యార్థులు భవిష్యత్తులో ఇంజనీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు, అధికారులు, కళాకారులుగా రాణించాలని ఆకాంక్షించిన కలెక్టర్, పాఠ్యాంశాలతో పాటు ప్రపంచంలో జరుగుతున్న పరిణామాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఏ రంగాన్ని ఎంచుకున్నా ప్రాథమిక పరిజ్ఞానం, నైపుణ్యాలు విజయానికి బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. స్కిల్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్, వృత్తి విద్యా ప్రయోగశాలలను సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అంతకుముందు కలెక్టర్‌కు కేంద్రీయ విద్యాలయ స్కౌట్స్ బృందం గౌరవ వందనంతో స్వాగతం పలికారు. అనంతరం బాలవాటిక విద్యార్థిని పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానించారు. స్కిల్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం కలెక్టర్ 12వ తరగతి విద్యార్థుల తరగతి గదిని సందర్శించి వారితో మాట్లాడారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి చదువుపై పూర్తి దృష్టి సారించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో పి.ఎం. శ్రీ కేంద్రీయ విద్యాలయ ప్రధానోపాధ్యాయులు వై. సురేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ కి కోత

**- పోతిరెడ్డి నాగార్జున రెడ్డి**



బద్వేలు,ఆగస్టు 4: (విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండు సంవత్సరాల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ కోత విధించి కనుమరుగయ్యే పరిస్థితి కనబడుతున్నది అని, మాజీ ప్రభుత్వ సలహాదారుడు పోతు రెడ్డి నాగార్జున రెడ్డి అన్నారు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ సృష్టికర్త అని. దేశంలో ఎక్కడా లేని విధంగా సామాన్య ప్రజలకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని విధంగా చేసిన మహానుభావుడని అందుకే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని అన్నారు. ఇప్పుడు ప్రజలకు అత్యధికంగా ఉపయోగపడే 5 ప్రొసీజర్స్ ఎత్తివేసే దిశగా సర్కారు అడుగులు వేస్తున్నది. సాధారణ సిజరిన్. ప్రసవాలు. ఆస్తమాలజీ ప్రొసీజర్స్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకునే దానికి ఇక వీలుండదుఅని ఆరోగ్య ఆసరా ఎత్తివేసి నా రెండు సంవత్సరాల్లో 300 కోట్ల పైగా లబ్ధిదారులకు నష్టం వాటిలినది. కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీని చాలాచోట్ల నిలిపివేయడం జరిగింది రాష్ట్రంలో పలు జిల్లాల్లో కోవిడ్. డెంగీ. మలేరియా. టైఫాయిడ్ జ్వరాలు విజృంభించి ఇప్పటికే చాలామంది చనిపోవడం జరిగింది ప్రభుత్వ ఆసుపత్రుల్లో గత జగనన్న ప్రభుత్వంలో కావాల్సినంత మంది. స్పెషలిస్ట్ డాక్టర్లను సిబ్బందిని నియమించి. మందులను కొరత లేకుండా సరఫరా చేయడం జరిగింది. ఈ ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లు సరిగా లేక మందులు సరిగా సప్లై చేయక పోవడంతో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు పోవడం. అప్పుల పాలు కావడం జరుగుచున్నది .నేడు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ అప్పుల ఊబిలో కూరుకుపోయింది. స్పెషల్ ప్లేట్లు. హెలికాప్టర్లకు. ముఖ్యమంత్రి .ఉప ముఖ్యమంత్రి. మంత్రులకు .తిరిగే దానికి కొదవలేదు కానీ సాధారణ ప్రజలకు విషయంలో కోత పెడుతున్నారు. 2014 నుండి 2019 వరకు అప్పటి ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కి ఖర్చుపెట్టినది 5177 వేల కోట్లు. 2019 నుండి 2024 మధ్యకాలంలో వైఎస్ జగన్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కి ఖర్చుపెట్టినది 13 వేల కోట్లు . కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో అన్ని రంగాల్లోనూ విఫలమైందని ఇది ప్రజలందరూ గమనిస్తున్నారని. వచ్చేస్తానికి సంస్థలు ఎన్నికల్లో ప్రజలే గట్టి గుణపాఠం చెబుతారని. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి ఎప్పుడు అవుతారని ప్రజలు ఎదురు చూస్తున్నారని నాగార్జున్ రెడ్డి అన్నారు.

# నవాబుపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ. జానకి

- రికార్డులు, సీసీటీఎన్ఎస్ వివరాలు పరిశీలన
- పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశం
- ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని సూచన
- శాంతిభద్రతలు, సైబర్ అవగాహనపై దృష్టి పెట్టాలి
- రాత్రి గస్తీ, గ్రామస్థాయి సమాచారం బలోపేతం చేయాలి




నవాబుపేట, ఆగస్టు 01, (విజన్ ఆంధ్ర): మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ మంగళవారం నవాబుపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్‌లు, కేసు రికార్డులు, సీసీటీఎన్ఎస్ నమోదు, పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించారు. సిబ్బందితో సమీక్ష నిర్వహించిన ఎస్పీ, పెండింగ్ కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని, చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా ఉండి సమస్యలు వెంటనే పరిష్కరించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, సైబర్ నేరాలపై అవగాహన, రాత్రి గస్తీని పటిష్ఠం చేయడం, గ్రామస్థాయి సమాచార వ్యవస్థను మెరుగుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వాకిటి నరేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దుబ్బాకలో మాస్టర్ మైండ్ స్కూల్లో ఘనంగా బోనాలు ఉత్సవాలు

దుబ్బాక విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని మాస్టర్ మైండ్స్ స్కూల్‌లో ఆషాఢ మాసం సందర్భంగా అమ్మవారి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు బోనాలు, పోతరాజు వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మరిన్ని వివరాలు మా ప్రతినిధి అందిస్తున్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని మాస్టర్ మైండ్స్ స్కూల్‌లో ఆషాఢ మాసం సందర్భంగా పోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలు ఎత్తుకుని భక్తిశ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు. పోతరాజు వేషధారణలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించగా, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, ఆచార వ్యవహారాలను చిన్నారులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్రోళ్ల హరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వై.వి. రావు, బిట్ల యాదగిరి, దువ్వాల శ్రీకాంత్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ జన్మదిన వేడుకలు..

**- మెగా రక్తదాన శిబిరానికి భారీగా తరలివచ్చిన అభిమానులు..**



ఆదిలాబాద్, ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర) : బిజెపిఎల్పి ఉపనేత, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో పార్టీ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఇప్పటివరకు దాదాపు 1800 మంది పేర్లు నమోదు చేసుకోగా, రక్తదాన శిబిరం కొనసాగింది. వివిధ గ్రామాల నుంచి సర్పంచులు డప్పుచప్పుళ్లతో క్యాంప్ కార్యాలయానికి చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. పలువురు అభిమానులు ఆయనపై ఉన్న ప్రేమతో టాటూలు వేయించుకుని అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. ఆదిలాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన ప్రథమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



ఆదిలాబాద్, ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర): గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ విపిఓ (విలేజ్ పోలీస్ ఆఫీసర్) విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, సమాచార వ్యవస్థను పటిష్టంగా నిర్మించుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఆయన ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ముందుగా సిబ్బంది గౌరవ వందనం స్వీకరించి, పరేడ్‌ను తనిఖీ చేశారు. అనంతరం రికార్డులు, కేసు ఫైళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సీసీటీఎన్ఎస్‌లో పెండెన్సీ లేకుండా చూడాలని, దర్యాప్తు వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ముందస్తు సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిఘా ఉంచాలని తెలిపారు. డయల్-100 సిబ్బంది రౌడీషీటర్ల కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, సీఐ ఎం. ప్రసాద్, ఇంద్రవెల్లి ఎస్ఐ ఈ. సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# వ్యసన రహిత సమాజంతోనే తెలంగాణ రైజింగ్ సాధ్యం - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్, ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర): ఆరోగ్యకరమైన యువతే తెలంగాణ రైజింగ్, వికసిత్ భారత్‌కు అసలైన బలమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని బ్రహ్మకుమారీస్ నిలయంలో బ్రహ్మకుమారీస్ ఈశ్వరయ్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన 'నశా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులతో వ్యసనముక్తి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మద్యం, పొగాకుతో పాటు డిజిటల్ వ్యసనాలు కూడా యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు యోగా, ధ్యానం అలవర్చుకోవాలని, పాఠశాలల్లో అవగాహన కోసం 'ఆరోగ్య పాఠశాల' నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఈ ప్రతిజ్ఞా కార్యక్రమం 15 రోజుల పాటు కొనసాగుతుందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ.. వ్యసనాలకు దూరంగా ఉండటమే ఆరోగ్యవంతమైన జీవితానికి పునాది అని, యువత సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టర్ 'నశా ముక్త్ భారత్' పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో మాధవి, డిఐఈఓ గణేష్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, బ్రహ్మకుమారి నిర్వాహకులు రేవతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులకు తక్షణమే గుర్తింపు కార్డులు ఇవ్వాలి

**- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు**



మల్కాజిగిరి, ఆగస్ట్ 4, (విజన్ ఆంధ్ర): తెలంగాణ ఉద్యమకారులకు తక్షణమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు కోరారు. ఆదివారం స్థానిక ఉద్యకారుల ఆధ్వర్యంలోమల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని వినాయక నగర్ డివిజన్ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన సమావే శానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లా డుతూ...తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన నిజమైన ఉద్యమకారులను వెంటనే గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు.కేకే కమిటీ పేరుతో కాలయాపన చేయవద్దని, రూ 25,000 పెన్షన్, ఇంటి స్థలం, హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. కమిటీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల వారీగా సర్వే చేసి ఉద్యమంలో పాల్గొన్న నిజమైన ఉద్యమకారులు అందరికీ గుర్తింపు కార్డులు అందజేయాలని కోరారు. ప్రతి ఉద్యమకారుడికి 250 చదరపు గజాల ఇంటి స్థలం, ఉచిత ఆరోగ్య సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని వివిధ కేసులు ఎదుర్కొనే వారందరినీ గుర్తించి తగిన న్యాయం చేయాలన్నారు. తెలంగాణ అమరవీరుల కుటుం బాలను ప్రత్యేకంగా ఆదుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ టి.యు.ఎఫ్ జిల్లా అధ్యక్షులు జిట్టా బాల కృష్ణ, గంగాధరి కృష్ణ, అశోక్, గణేష్,కృష్ణ మూర్తి గౌడ్,భాగ్యనందన్ రావు, గోపాల్ ముదిరాజ్,మల్లేష్ చారి, దొమ్మటి కిరణ్ కుమార్ రావు, శేఖర్ గౌడ్, కరీం,అంజయ్య,పి. ఎస్. ధర్మారెడ్డి, జాంబావ్,జోగు శ్రీనివాస్, వెంకటేష్, రెడ్డి, జగన్ యాదవ్, దయా నంద్,ఆడెపు శివ కుమార్, మంజుల, నారాయణ రాజు, విజయ్ రెడ్డి,జలగం ఉపేందర్ మాదిగ,కీర్తి శ్రీనివాస్,రాజ్ చారీ, జి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 'భూభారతి' రిజిస్ట్రేషన్లపై అవగాహన ఉండాలి

**- అదనపు కలెక్టర్ వినోద్ కుమార్**



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర) : భూభారతి విధానం ద్వారా భూముల రిజిస్ట్రేషన్లను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జూనియర్ అసిస్టెంట్లు ప్రక్రియపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన జూనియర్ అసిస్టెంట్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులు, ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని.. ఈ ప్రక్రియలో జూనియర్ అసిస్టెంట్ల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. భూముల రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, డిజిటల్ సంతకాలు, పత్రాల పరిశీలనను నిశితంగా చేపట్టి సాంకేతిక లోపాలు తలెత్తకుండా చూడాలి. లాగిన్ నుంచి దరఖాస్తుల ఆమోదం వరకు అప్రమత్తంగా ఉండాలి. క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు, సందేహాలను మాస్టర్ ట్రైనర్ల ద్వారా నివృత్తి చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో భాను ప్రకాష్, మాస్టర్ ట్రైనర్లు, వివిధ మండలాల జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఆగస్టు 10లోగా పాఠశాల విద్యార్థుల యూనిఫాంల కుట్టు పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాంల కుట్టు పనులను అత్యంత నాణ్యతతో వేగవంతంగా పూర్తిచేసి, ఆగస్టు 10వ తేదీలోగా ఆయా పాఠశాలలకు అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. మంగళవారం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 'మెప్మా' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూనిఫాం స్టిచ్చింగ్ సెంటర్‌తో పాటు వనపర్తి మండలం రాజపేట గ్రామంలోని 'సెర్ప్' కుట్టు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా దుస్తుల కుట్టు పురోగతి, నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి యూనిఫామ్‌ను నిర్దేశిత కొలతలు, ప్రమాణాలకు అనుగుణంగా కుట్టాలని, ఎలాంటి లోపాలకు తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. పనులను వేగవంతం చేసి, ఆగస్టు 10కల్లా పూర్తిచేసి సంబంధిత పాఠశాలలకు పంపిణీ చేసేలా సిద్ధం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ కమిషనర్ నిరంజన్, డీపీఎం, మెప్మా, సెర్ప్ అధికారులు మరియు స్టిచ్చింగ్ సెంటర్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షల్లో విజయం సాధించాలి

**- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**



మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 4(విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత కోచింగ్ అవకాశాలను విద్యార్థులు పూర్తిగా సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ప్రభుత్వ ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీనివాస్ కాలనీలో ఉన్న ఎస్‌సి స్టడీ సర్కిల్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న భోజన, బోధన, మరియు శిక్షణ నిర్వహణను పరిశీలించారు. తనిఖీ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. స్టడీ సర్కిల్‌లో డిజిటల్ బోర్డు, స్టడీ చేర్స్, కంప్యూటర్స్ అవసరమని విద్యార్థులు కోరారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి కొద్దిసేపు తరగతి గదిలో కూర్చొని బోధన విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎస్.ఎస్.సి, ఆర్.ఆర్.బి, బ్యాంకింగ్, గ్రూప్స్, తదితర ఉద్యోగ పోటీ పరీక్షలకు అందిస్తున్న శిక్షణ, కోచింగ్ వ్యవధి , విద్యార్థుల హాజరు తదితర అంశాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం 93 మంది విద్యార్థులకు 5 నెలల ఉచిత ఫౌండేషన్ కోర్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. తనిఖీలో భాగంగా స్టడీ సర్కిల్‌కు సంబంధించిన రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యసాధన దిశగా కృషి చేయాలని, క్రమశిక్షణతో చదివితే తప్పకుండా ప్రభుత్వ ఉద్యోగాలను సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్.సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించాలి

**- పుస్తకాలను చదివించడం ద్వారా పిల్లల్లో ఆసక్తి పెరుగుతుంది**

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



నిర్మల్ జిల్లా,ఆగస్ట్ 04,(విజన్ ఆంధ్ర);చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.కలెక్టర్ మంగళవారం సోన్ మండల కేంద్రంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా ఎంపిపిఎస్ పాఠశాలను తనిఖీ చేసి పాఠశాలకు సంబంధించిన వివరాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్య, మధ్యాహ్న భోజనం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులంతా క్రమం తప్పకుండా బడికి వచ్చే విధంగా చూడాలన్నారు. విద్యార్థులతో ఇంగ్లీషు కథలు చదివిపించి, ప్రశ్నలు అడిగి వారి నుంచి జవాబులు రాబట్టారు. సమాధానాలు చెప్పిన విద్యార్థులను అభినందించి, వారికి పెన్నులు బహుమతులుగా ఇచ్చారు. పిల్లలకు అర్థం కాని పదాలను బోర్డు మీద రాసి వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ, పుస్తకాలను చదివించడం ద్వారా భాషా జ్ఞానం, సబ్జెక్టుపై నైపుణ్యం పెరుగుతుందన్నారు. ప్రతి పాఠశాలలో రోజూ కొంత సమయం విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీషు కథలు చదివిపించాలన్నారు. సరికొత్త పద్ధతుల ద్వారా విద్యార్థులకు చదువు నేర్పిస్తే, వారికి నేర్చుకోవాలన్న ఆసక్తి కలుగుతుందన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలకు సంబంధించిన వివరాలన్నీ అధికారుల ద్వారా తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు, ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని చెప్పారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ఇప్పటివరకు పూర్తయిన సిలబస్ అడిగారు. భౌతిక శాస్త్ర సబ్జెక్టులో దర్పణాల పాఠంలో నుంచి విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. జవాబులు చెప్పిన విద్యార్థులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. వారికి పెన్నులను బహుమతులుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సబ్జెక్టులోని అన్ని విషయాలు నిత్య జీవితానికి ముడిపడి ఉంటాయని, ఆ విషయాలను అన్వయించుకొని చదవడం వల్ల సారాంశం సులభంగా అర్థమయ్యి, మర్చిపోకుండా ఉంటామని తెలిపారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ సంతోష్, ఎంపీవో ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాల్లో నిర్లక్ష్యం సహించం

**- అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. రవిబాబు**



కడప,ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర)జిల్లా హెచ్ఐవీ/ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి, మొబిలైజేషన్ ఆఫ్ ఎయిడ్స్ సురక్ష (ఎంఏఎస్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. రవిబాబు హెచ్చరించారు.మంగళవారం "దిశ" ఆధ్వర్యంలో స్థానిక జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఐసీటీసీ కౌన్సిలర్లు, ఏఆర్టీ కేంద్రాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులతో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రతి ఆరోగ్య కేంద్రంలో హెచ్ఐవీ పరీక్షలు, కౌన్సెలింగ్, మందుల సరఫరా వంటి సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలనిఅధికారులను ఆదేశించారు.ఉమ్మడి జిల్లాల ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రామ్ అధికారి వేంపల్లి భాస్కర్ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు కూడా ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీలకు అవసరమైన హెచ్ఐవీ పరీక్షలు, చికిత్స, వైద్య సేవలను సకాలంలో అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. జిల్లాలోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తే ఎయిడ్స్ వ్యాప్తిని సమర్థవంతంగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. సబ్‌సెంటర్లలో హెచ్ఐవీ స్క్రీనింగ్‌ను 95 శాతం లక్ష్యానికి చేరవేయడంతో పాటు, హెచ్ఐవీ బాధితుల్లో 95 శాతం మందికి చికిత్స అందించేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే వైరల్ లోడ్ నియంత్రణలో 99 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు అధికారులు కృషి చేయాలనిపిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దిశా సూపర్వైజర్ ప్రసాద్, సీపీఓ ఆనంద్, ఐసీటీసీ కౌన్సిలర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రోగ్రామ్ మేనేజర్లు, ఎంఈఏలు, డీఎస్ఆర్‌సీ,ఐసీటీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికార పార్టీలో ఉండి ఉద్యమాలు ఎందుకు సిర్పూర్ లో అధిత తీరు రాజకీయ రచ్చకు దారి



కాగజ్‌నగర్, ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర): సిర్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అదిత ఇటీవల కార్మికులు, పోడు రైతుల సమస్యలపై చేపడుతున్న కార్యక్రమాలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా, అదే పార్టీకి చెందిన జాతీయ నాయకురాలు ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడం వెనుక ఉద్దేశం ఏమిటనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. సిర్పూర్ పేపర్ మిల్లు కార్మికుల సమస్యలు, పోడు రైతుల ఇబ్బందులు వంటి అంశాలపై ఉద్యమాలు చేపట్టడం కంటే, పార్టీ జాతీయ నాయకత్వం, రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే త్వరితగతిన ఫలితాలు వచ్చే అవకాశముందని కొందరు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, ప్రజా సమస్యలను ప్రజల ముందుకు తీసుకురావడం, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఉద్యమాలు కూడా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమేనని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. అధికార పార్టీలో ఉన్న ప్రజాప్రతినిధులు లేదా నాయకులు కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరసనలు, వినతులు, ఉద్యమాలు చేపట్టడం అసాధారణం కాదని వారు పేర్కొంటున్నారు. ఇటీవల సిర్పూర్ నియోజకవర్గ రాజకీయాలపై ప్రత్యేక దృష్టి సారించిన అదిత, ప్రజా సమస్యలను ప్రధానంగా ప్రస్తావిస్తూ పర్యటనలు కొనసాగి స్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమె రాజకీయ కార్యాచరణపై భిన్నాభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ అంశాలపై అదిత లేదా కాంగ్రెస్ పార్టీ నుంచి అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది

# రోడ్డుపై వాహనం నిలిపితే కఠిన చర్యలు

**-కల్వకుర్తి సీఐ భీమ్ కుమార్..**

**-మైనర్ డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులపై కేసు**

**-హైదరాబాద్ చౌరస్తా నుంచి శివాజీ చౌక్ వరకు నో పార్కింగ్..**



ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,ఆగస్టు04, విజన్ ఆంధ్ర: రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలపై కల్వకుర్తి పోలీసులు ఉక్కుపాదం మోపనున్నారు. కల్వకుర్తి సీఐ భీమ కుమార్ ప్రజలకు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. "ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లు వాహనాలు నడపడానికి వీల్లేదు" అని సీఐ తేల్చిచెప్పారు. ఒకవేళ మైనర్ బైక్ లేదా కారు నడుపుతూ దొరికితే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు, వాహన యజమానిపై, ఆ మైనర్ తల్లిదండ్రులపై కూడా నేరుగా కేసు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. స్కూళ్లు, కాలేజీల వద్ద ప్రత్యేక పోలీసు బృందాలతో తనిఖీలు నిర్వహించి కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అదే సమయంలో ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న వారిపై కూడా కొరడా ఝుళిపించారు. కల్వకుర్తి పట్టణంలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుంచి హైదరాబాద్ చౌరస్తా వరకు, అలాగే హైదరాబాద్ చౌరస్తా నుండి బొక్కలకుంట మార్కెట్, శివాజీ చౌక్ వరకు ఎవరూ కూడా రోడ్లపై వాహనాలను నిలపడానికి వీల్లేదని ఆదేశించారు. ఈ మార్గాల్లో వాహనాలు నిలిపి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే అటువంటి వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కచ్చితంగా చర్యలు తీసుకుంటామని, ఫైన్ విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని, సీటు బెల్ట్ పెట్టుకోవాలని, వేగంగా వాహనాలు నడపవద్దని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని సీఐ భీమ కుమార్ సూచించారు. మీ ప్రాణం మీ చేతిలో ఉంది. ఒక నిమిషం ఆలస్యం అయినా పర్లేదు కానీ నిబంధనలు పాటించి సురక్షితంగా ఇంటికి చేరండి అని ప్రజలకు పిలుపునిచ్చారు. కల్వకుర్తి పట్టణంలో అవగాహన ర్యాలీలు, కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తామని ఆయన తెలిపారు.

# సీ.ఎం.ఆర్ రైస్ మిల్లులలో నమోదైన కేసులపై సమీక్ష

**- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించిన సీపీ సాయి చైతన్య.**



నిజామాబాద్ ఆగస్టు04( విజన్ ఆంధ్ర) : సీ.ఎం.ఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) రైస్ మిల్లులలో చోటుచేసుకున్న అవకతవకల నేపథ్యంలో ఇప్పటివరకు నమోదైన కేసుల పురోగతిపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి , స్వాధీనం చేసుకున్న ధాన్యం , బియ్యం , సంబంధిత రికార్డుల పరిశీలన , నిందితులపై తీసుకుంటున్న చట్టపరమైన చర్యలు , మిగిలిన కేసుల విచారణ వేగవంతం చేయడం తదితర అంశాలపై పోలీస్ కమిషనర్ సమగ్రంగా సమీక్షించారు.సీ.ఎం.ఆర్ ధాన్యం , బియ్యం నిర్వహణలో పారదర్శకతను పాటించాలని , ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. సివిల్ సప్లై శాఖ అధికారులు , పోలీసు అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి అవకతవకలు పునరావృతం కాకుండా నిరంతర తనిఖీలు నిర్వహించి, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) శుభం ప్రకాష్ , జిల్లా సివిల్ సప్లై అధికారి ఎం శ్రీకాంత్ రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ శ్రీధర్ రెడ్డి , మల్లేష్ , సిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఆర్. అంజయ్య , జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ ప్రవీణ్ , జిల్లా అసిస్టెంట్ సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ అరవింద్ రెడ్డి , రైస్ మిల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దయానంద్ గుప్తా , రాష్ట్ర రైస్ మిల్ అసోసియేషన్ సెక్రటరీ వడ్డీ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 1,300 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**




కామారెడ్డి బ్యూరో ఆగస్ట్ 4(విజన్ఆంధ్ర) : జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు నిర్దేశించిన 1,300 ఎకరాల లక్ష్యాన్ని సంబంధిత శాఖల సమన్వయంతో పూర్తిస్థాయిలో సాధించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఆయిల్ పామ్ సాగుపై సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్) పరస్పర సమన్వయంతో కార్యాచరణ రూపొందించి పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి మండలంలో లక్ష్యాల వారీగా ప్రణాళిక రూపొందించి, అర్హులైన రైతులను గుర్తించి సాగుకు ప్రోత్సహించాలని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ రైతులకు సాంకేతిక సూచనలు అందించాలని, లక్ష్య సాధనలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, వ్యవసాయ శాఖ అధికారి, సహకార అధికారి, వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు, పీఏసీఎస్ కార్యదర్శులు, హిందుస్థాన్ యూనిలీవర్ ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికా విద్యాలయంలో అకౌంటెంట్, ఏఎన్ఎం పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం బ్యూరో, ఆగస్టు 05(విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలంలో నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో అకౌంటెంట్, ఏఎన్ఎం పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖ ప్రకటించింది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి ఆగస్టు 7 నుంచి 12 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. నోటిఫికేషన్ ప్రకారం అకౌంటెంట్ 1 పోస్టు, ఏఎన్ఎం 1 పోస్టు ఖాళీగా ఉన్నాయి. అకౌంటెంట్ పోస్టుకు బీకాం (కామర్స్) ఉత్తీర్ణతతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం లేదా బీకాం (కంప్యూటర్స్) అర్హత ఉండాలి. ఎం.కాం చేసిన వారికి అదనపు వెయిటేజ్ ఉంటుంది. ఏఎన్ఎం పోస్టుకు ఇంటర్మీడియట్‌తో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుంచి ఏఎన్ఎం ట్రైనింగ్ సర్టిఫికెట్ తప్పనిసరి. రెండు పోస్టులకు కూడా నెలకు రూ.14,300 కన్సాలిడేటెడ్ వేతనం చెల్లిస్తారు. నియామకాలు పూర్తిగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన జరుగుతాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువీకరణ పత్రాలతో కలిసి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, భద్రాద్రి కొత్తగూడెంలో కార్యాలయ పనివేళల్లో (ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు) నేరుగా దరఖాస్తులు సమర్పించాలి. దరఖాస్తు ఫారాలను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో పొందవచ్చని, పోస్టు ద్వారా పంపిన దరఖాస్తులను స్వీకరించబోమని అధికారులు స్పష్టం చేశారు.

## పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం....

దుబ్బాక విజన్ ఆంధ్ర : దుబ్బాక పురపాలికలో పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా కృషి చేస్తున్నట్టు పురపాలిక చైర్పర్సన్ శ్రీరామ్ సంగీత అన్నారు. మంగళవారం దుబ్బాక పురపాలిక కార్యాలయంలో పారిశుద్ధ కార్మికులకు రైన్ కోట్స్ ను పురపాలిక కమీషనర్ మహేష్ కుమార్ తో కలిసి ఆమె పంపించేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ దుబ్బాక సాధనే లక్ష్యంగా పారిశుద్ధ కార్మికులకు ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు తునికి సురేష్, ఎండి చాందుమియా, దేవుని రాజు, పుర మేనేజర్ శ్రీనివాస్, పుర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## చెద్మల్ తండా గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు



కామారెడ్డి బ్యూరో ఆగస్ట్ 4(విజన్ఆంధ్ర) : జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం చర్మల్ తండా గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా తల్లిపాల ఔన్నత్యం గొప్పదనం మరియు ముర్రుపాలు వాటి విలువను గురించి పోషక విలువలను గురించి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా ఆడపిల్లల జనన అభివృద్ధి కోసం ఇన్ఫాంట్ బేబీ కిట్టును గ్రామంలో ఆడపిల్లలను ప్రసవించిన వారికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం జిల్లాలో ఈ గ్రామంలోని గ్రామీణ స్థాయిలో ప్రారంభించడం ప్రధమమని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఈ కార్యక్రమాన్ని మా గ్రామంలో నిర్వహించడం నాకు చాలా ఆనందంగా ఉందని ఆడపిల్లల పుట్టుక వారి గౌరవం వారి అభివృద్ధి కోసం గ్రామీణులందరం కృషి చేస్తామని తెలియ జేశారు.ఈ గ్రామం ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది సూపర్వైజర్ వినోదిని గ్రామ ప్రజలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో బోనాల ఉత్సవాలకు రండీ

**- కేటీఆర్ ను ఆహ్వానించిన మాజీ కార్పోరేటర్ జగదీష్ గౌడ్**



మల్కాజిగిరి, ఆగస్ట్ 4, (విజన్ ఆంధ్ర): బోనాల ఉత్సవాలు పురస్కరించు కుని మల్కాజిగిరిలో ఈ నెల 10 వ తేదీన నిర్వహించనున్న మహంకాళి అమ్మవారి ఫలారం బండి ఊరేగింపు కు ముఖ్య అతిథిగా హజరు కావాలని బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ ని మంగళవారం మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పోరేటర్ ఎన్.జగదీష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తన మిత్రుడు నల్లవెల్లి కార్తీక్ కు , కెటిఆర్ గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అరుణ్ తేజ, నవీన్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడిల్లో చిన్నారులందరికీ పోషకాహారం అందాలి

- గిరిజనాభివృద్ధి శాఖ విద్యాసంస్థల్లో మెరుగైన వసతులు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.




నిర్మల్ జిల్లా,ఆగస్ట్ 04,(విజన్ ఆంధ్ర); జిల్లాలోని అన్ని అంగన్వాడిల్లో చిన్నారులకు తప్పనిసరిగా పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అంగన్వాడీలు, గిరిజనాభివృద్ధి సంస్థ విద్యాసంస్థలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అంగన్వాడి కేంద్రంలో పిల్లలందరికీ ప్రతిరోజు నాణ్యమైన పోషక ఆహారం అందించాలన్నారు. చిన్నారుల వికాస వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసుకుంటూ ఉండాలన్నారు. పోషక లోపం కలిగిన పిల్లలను గుర్తించి, వారికి ప్రత్యేక పోషకాహారం అందించాలన్నారు. అంగన్వాడి సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు సంబంధిత అంగన్వాడీ కేంద్రాలను తనిఖీలు చేస్తూ ఉండాలన్నారు. తప్పనిసరిగా పిల్లల హాజరు, అందిస్తున్న ఆహారం, కల్పిస్తున్న వసతులు పరిశీలించి వివరాలన్నీ నమోదు చేసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారులను నియమించి అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షిస్తామని చెప్పారు. ‘ అభా ‘ గుర్తింపు కార్డుల నమోదు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వలస కూలీల పిల్లలను గుర్తించి వారికి తప్పనిసరిగా పోషకాహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులు లభించిన అంగన్వాడీ భవన నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అర్హత వయసు ఉన్న ప్రతి చిన్నారిని అంగన్వాడిలో చేర్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.గిరిజనాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని విద్యాసంస్థల్లో విద్యార్థులందరికీ నాణ్యమైన వసతులతో కూడిన విద్యను అందించాలన్నారు. ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల అంశాలను చర్చించారు. ఈ సమావేశాల్లో డిటిడివో నిహారిక, సంక్షేమ అధికారి వినూత్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# “శ్రీశైలానికి భారీ వరద ముంపు

- 2.48 లక్షల క్యూసెక్కులతో ఉప్పొంగుతున్న జలాశయం“
- 860.80 అడుగులకు చేరిన నీటిమట్టం
- గేట్లు మూత, విద్యుత్ ఉత్పత్తి నిలిపివేత...



ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,ఆగస్టు 04, విజన్ ఆంధ్ర: శ్రీశైలం ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయం ఉప్పొంగుతోంది. ప్రస్తుతం జలాశయానికి సెకనుకు 2 లక్షల 48 వేల 148 క్యూసెక్కుల వరద నీరు భారీగా చేరుతోంది. గేట్లను మూసి ఉంచడంతో ప్రస్తుతం ఔట్‌ఫ్లో పూర్తిగా నిలిచిపోయింది.దీంతో జలాశయంలో నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ఇప్పటికే 860.80 అడుగులకు చేరుకుంది. పూర్తిస్థాయికి ఇంకా 24 అడుగుల దూరంలోనే జలాశయం ఉంది. వరద పరిస్థితిని అధికారులు క్షణం క్షణం పర్యవేక్షిస్తున్నారు. నీటిమట్టం మరింత పెరిగితే గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదిలే అవకాశం ఉందని సమాచారం. ఇన్‌ఫ్లో భారీగా ఉన్నప్పటికీ కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి ఇంకా ప్రారంభం కాలేదు. నీటిమట్టం పూర్తిస్థాయికి చేరుకున్న తర్వాతే విద్యుత్ ఉత్పత్తిని మొదలుపెట్టనున్నారు. ఎగువన వర్షాలు కొనసాగుతుండటంతో ఇన్‌ఫ్లో మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో కృష్ణా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# తెలంగాణ రక్షణ సేన తోనే సామాజిక న్యాయం

## బి టిఆర్ఎస్ దేవరకద్ర నియోజకవర్గం ఇన్చార్జి దామోదర్ గౌడ్



కొత్తకోట ఆగస్టు 04 (విజన్ ఆంధ్ర): కొత్తకోట: తెలంగాణ రక్షణ సేన (తీం) తోనే రైతులకు విద్యార్థులకు ఉద్యోగస్తులకు ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని దేవరకద్ర నియోజకవర్గం అసెంబ్లీ ఇన్చార్జి దామోదర్ గౌడ్ అన్నారు. మంగళవారం కొత్తకోట పట్టణ కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో రాష్ట్రాన్ని అభివృద్ధిని గాలికి వదిలేశారని ఉద్యమకారులైన వారిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అందుకు ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారన్నారు. అబద్దాల హామీలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు పూర్తి అవుతుంది వారు ఏమి అభివృద్ధి చేశారు చెప్పాలన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. ఇప్పుడి వరకు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను చూశారని రాష్ట్రంలో అన్ని వర్గాలకు ప్రజలకు సామాజిక న్యాయం కోసం కల్వకుంట్ల కవిత తెలంగాణ రక్షణ సేన పార్టీని ఏర్పాటు చేశారని అందుకు ఈనెల ఆరో తేదీన హైదరాబాద్ లో సరూర్నగర్ ఇండోర్ స్టేడియం లో నిర్వహించబోయే (తీూ) తెలంగాణ రక్షణ సేన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ నిర్వహిస్తున్నారని అందుకు విద్యార్థులు ఉద్యోగస్తులు రైతులు కర్షకులు , కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కొత్తకోట (తీం) మండల పార్టీ యువజన అధ్యక్షునిగా గండోల్ల శ్రీనివాస్ గౌడ్ ను నియమిస్తూ నియోజకవర్గ ఇన్చార్జి దామోదర్ గౌడ్ చేతులమీదుగా నియామక పత్రం అందజేశారు. అంతకుముందు వివిధ పార్టీలకు చెందిన యువకులు దాదాపు 10 మంది (తీం) తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. పార్టీలో చేరుతున్న వారికి దామోదర్ గౌడ్ కండువలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. కరాటే శ్రీను,దాసరి విజయ్, కొత్త శీను, రాము, రమేష్, పవన్, ఖాదర్ పాష , సతీష్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# “అమ్మ మాట నిలబెట్టలేదు... 6 నెలల గడువు సికింద్రాబాద్ రంగంలో దద్దరిల్లిన భవిష్యవాణి“

- పచ్చి కుండపై నిలబడి జోగిని చేసిన సంచలన ప్రకటన
- భక్తులు, ప్రభుత్వంలో కలకలం..








ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,ఆగస్టు 04, విజన్ ఆంధ్ర: తెలంగాణకు ప్రతీక అయిన బోనాల జాతర ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా ముగిసింది. గోల్కొండ భాగ్యలక్ష్మి నుంచి మొదలైన బోనాల సంబరాలు సికింద్రాబాద్ మహంకాళి మీదుగా, చివరగా లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాలతో పూర్తయ్యాయి. బోనాల మరునాడు సికింద్రాబాద్ మహంకాళి ఆలయంలో జరిగే రంగం కార్యక్రమంకే అందరి కళు ఉంటాయి. ఎందుకంటే అది అమ్మవారు స్వయంగా భక్తులతో మాట్లాడే సమయం. ఈ ఏడాది రంగం మాత్రం భక్తులనే కాదు, ప్రభుత్వ పెద్దలను కూడా కుదిపేసింది. ఒకే కుటుంబానికి చెందిన స్త్రీ జోగినిగా మారి పచ్చి కుండపై నిలబడింది. మనిషి బరువుకు పగిలిపోయే ఆ కుండ, అమ్మవారు ఆవహించగానే చెక్కుచెదరలేదు. అదే అమ్మ మహిమకు గుర్తు అంటారు భక్తులు. ఆ క్షణం నుంచే ఆలయ ప్రాంగణం నిశ్శబ్దంగా మారిపోయింది. జోగిని స్వర్ణలత ద్వారా అమ్మవారు మాట్లాడుతూ గత సంవత్సరం ఇచ్చిన హామీని గుర్తు చేశారు. “నా అసలు రూపాన్ని మార్చారు. నాకు సంతృప్తి లేదు. పాత రూపాన్ని తిరిగి తీసుకురండి. నాకు ఇష్టమైన నైవేద్యాన్ని మళ్లీ ఇవ్వండి“ అని 2025 రంగంలో స్పష్టంగా చెప్పానని గుర్తు చేశారు. అప్పుడు పండితులు, పెద్దలు ఈ ఏడాది బోనాల లోపు అన్ని చేస్తామని మాట ఇచ్చారు. కానీ ఏడాది గడిచినా ఒక్కటి కూడా జరగలేదని అమ్మవారు ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. “నాకు ఇచ్చిన మాట నిలబెట్టలేదు. నేను సంతోషంగా లేను“ అన్న మాటలతో ఆలయం అంతా ఒక్కసారిగా నిశ్శబ్దమైంది. అక్కడే ఉన్న పండితులు వెంటనే సర్దిచెప్పే ప్రయత్నం చేసి “ఈ సంవత్సరం తప్పకుండా విగ్రహ ప్రతిష్ఠ చేస్తాము“ అని మళ్లీ హామీ ఇచ్చారు. కానీ అమ్మవారి కోపం తగ్గలేదు. దానికి బదులుగా కఠినమైన గడువు విధించారు. వచ్చే ఆరు నెలల్లోపు విగ్రహ ప్రతిష్ఠ జరగకపోతే తీవ్రంగా ఆగ్రహిస్తానని హెచ్చరించారు. అంతటితో ఆగకుండా రాబోయే రోజుల గురించి కూడా సూచనలు చేశారు. ఈ సంవత్సరం కుంభవృష్టిలా వర్షాలు కురుస్తాయని, దాని వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉందని చెప్పారు. అలాగే అగ్ని ప్రమాదాలు కూడా ఎక్కువగా జరుగుతాయని, వాటి వల్ల కూడా ప్రాణనష్టం ఉంటుందని హెచ్చరించారు. సమాజం గురించి కూడా ఆవేదన వ్యక్తం చేస్తూ తల్లిదండ్రులు పిల్లలను నిర్లక్ష్యం చేస్తున్నారని, దానివల్ల పెద్ద ఇబ్బందులు వస్తాయని తెలిపారు. ఈ రంగం కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, దేవాదాయ శాఖ అధికారులు, పండితులు అందరూ హాజరయ్యారు. అమ్మవారు ఇంత స్పష్టంగా హెచ్చరించిన తర్వాత ప్రభుత్వం, ఆలయ కమిటీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందా అని ఇప్పుడు రాష్ట్రమంతా చర్చ జరుగుతోంది.

### హైలైట్ - రంగం సారాంశం

సికింద్రాబాద్ మహంకాళి రంగంలో అమ్మవారు 2025లో ఇచ్చిన విగ్రహ ప్రతిష్ఠ హామీని అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే 6 నెలల్లోపు పాత రూపాన్ని ప్రతిష్ఠించకపోతే ఆగ్రహిస్తానని, ఈ సంవత్సరం భారీ వర్షాలు, అగ్ని ప్రమాదాలతో ప్రాణనష్టం జరిగే సూచనలు ఉన్నాయని భవిష్యవాణి చెప్పారు.

# రామవరంలో గోశాలే శాశ్వత పరిష్కారం..!

- రోడ్లపై విచ్చలవిడిగా పశువుల సంచారం
- ప్రమాదాల బారిన ప్రజలు,
- కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు




కొత్తగూడెం బ్యూరో ఆగస్టు 04(విజన్ ఆంధ్ర) : రామవరం ప్రాంతంలో రహదారులపై ఆవులు, ఇతర పశువులు విచ్చలవిడిగా సంచరిస్తుండటం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. ప్రధాన రహదారులు, కూడళ్లు, మార్కెట్ ప్రాంతాలు, కాలనీలు, రద్దీ వీధుల్లో పశువులు గుంపులుగా నిలబడటం, రహదారుల మధ్యలో పడుకోవడం, అకస్మాత్తుగా వాహనాల ముందు రావడం వల్ల నిత్యం ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారి వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఈ సమస్యపై పోలీసులు ఇప్పటికే రాత్రి వేళల్లో పశువులను గుర్తించేందుకు వాటి కొమ్ములకు రేడియం స్టిక్కర్లు అమర్చే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. అయినప్పటికీ కొందరు యజమానులు తమ పశువులను యథేచ్ఛగా రోడ్లపై వదిలేయడంతో పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ కూడా రహదారులపై సంచరిస్తున్న పశువులను వెంటనే తొలగించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో వాటి అమలు కనిపించకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. కొద్ది రోజుల పాటు మాత్రమే తనిఖీలు నిర్వహించి, అనంతరం అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవల వాహనాలు సైతం పశువుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. రహదారుల మధ్యలో గుంపులుగా తిరుగుతున్న పశువుల వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుండగా, ఇప్పటికే పలు చోట్ల చిన్నచిన్న ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయి. పెద్ద ప్రమాదాలు జరిగేలోపు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ అధికారులు రహదారులపై సంచరించే పశువులను స్వాధీనం చేసుకోవడం, యజమానులపై జరిమానాలు విధించడం, పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. “ఎవరికి ఏమైతే మాకేంటి“ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో రామవరం ప్రాంతంలో శాశ్వత గోశాల ఏర్పాటు చేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. రహదారులపై పట్టుబడిన పశువులను గోశాలకు తరలించి సంరక్షిస్తేనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. గోశాల ఏర్పాటు చేయడంతో పాటు పశువులను రోడ్లపై వదిలే యజమానులపై భారీ జరిమానాలు, చట్టపరమైన చర్యలు నిరంతరం అమలు చేస్తేనే పరిస్థితి అదుపులోకి వస్తుందని సూచిస్తున్నారు. ప్రజల ప్రాణాల భద్రత దృష్ట్యా మున్సిపల్ అధికారులు, పశుసంవర్ధక శాఖ, పోలీసు శాఖ సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, కలెక్టర్ ఆదేశాలను క్షేత్రస్థాయిలో కఠినంగా అమలు చేయాలని వాహనదారులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రామవరంలో గోశాల నిర్మాణమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారమని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# వాజ్పాయ్ నగర్‌ను ముంచెత్తిన వరద... అధికారుల నిర్లక్ష్యానికి బస్తీవాసుల బలి!

- అర్ధాంతరంగా ఆగిపోయిన రోడ్ల పనులతో జలమయం అయిన కాలనీలు
- వర్షపు నీరు నిలిచిపోవడంతో నరకయాతన అనుభవిస్తున్న ప్రజలు
- పూర్తిగా దెబ్బతిన్న డ్రైనేజీ వ్యవస్థతో మరింత తీవ్రంగా సమస్య
- నెలలుగా పూర్తి కాని అభివృద్ధి పనులపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం
- మధ్యతరగతి కుటుంబాల దైనందిన జీవనానికి తీవ్ర అంతరాయం
- రెండు, మూడు గల్లీలకే పరిమితమైన రోడ్లు... మిగతా వీధులు బురదమయమే
- దోమలు, దుర్వాసన, వ్యాధుల భయంతో వణికిపోతున్న బస్తీవాసులు
- వెంటనే స్పందించి పనులు పూర్తి చేయాలని అధికారులను కోరుతున్న స్థానికులు




కుత్బుల్లాపూర్, ఆగస్టు 4: (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వాజ్పాయ్ నగర్‌లో అర్ధాంతరంగా నిలిచిపోయిన రోడ్ల నిర్మాణ పనులు బస్తీవాసులకు శాపంగా మారాయి. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లపై భారీగా వరదనీరు నిలిచిపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో నివసిస్తున్న మధ్యతరగతి కుటుంబాలు నిత్యజీవితాన్ని కొనసాగించడమే కష్టసాధ్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. సీఎంసీ అధికారులు నెలల క్రితం రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ కేవలం కొన్ని గల్లీల్లో మాత్రమే పనులు పూర్తి చేసి, మిగిలిన వీధులను అర్ధాంతరంగా వదిలేయడంతో వర్షపు నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో పలు గల్లీలు చెరువులను తలపించేలా మారాయి. ఇక ఇప్పటికే దెబ్బతిన్న డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమవడంతో వర్షపు నీరు, మురుగునీరు కలిసి రోడ్లపైనే నిలిచిపోతోంది. దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమల విజృంభణ పెరిగి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పిల్లలు, వృద్ధులు, ఉద్యోగులు ప్రతి రోజూ నీటిలోనే నడుచుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, ఇతర వాహనాలు కూడా కాలనీలోకి రావడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని బస్తీవాసులు వాపోతున్నారు. అధికారులు ప్రారంభించిన అభివృద్ధి పనులను పూర్తిచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించి, నిల్వ ఉన్న వరదనీటిని తొలగించాలని బస్తీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యాల కంటే నిర్లక్ష్యమే ముఖ్యమా? అనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చిందని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నూతన కలెక్టరేట్ ఆర్చిఆకర్షణీయంగా నిర్మించాలి

- ప్రధాన గేటు పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దాలి..
- అభివృద్ధి పనులు వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలి..
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, ఆగస్టు 4 (విజన్ ఆంధ్ర) : నూతన కలెక్టరేట్‌లో నిర్మిస్తున్న ఆర్చి ఆకర్షణీయంగా, నాణ్యతతో, జిల్లాకు గుర్తింపుగా ఉండేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం నూతన కలెక్టరేట్ వద్ద నిర్మాణంలో ఉన్న ఆర్చి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్చి నుంచి ప్రధాన రహదారి వరకు ఉన్న పరిసరాలను సుందరంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రధాన గేటు నిర్మాణంతో పాటు రహదారి, ల్యాండ్‌స్కేపింగ్, పచ్చదనం, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి నిర్మాణ పనిలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కలెక్టరేట్‌కు వచ్చే ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే విధంగా ఆర్చి నిర్మాణం ఉండాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను సమన్వయంతో నిర్వహిస్తూ కలెక్టరేట్ పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి, ఆర్ అండ్ బి ఈఈ కుమారస్వామి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.